RENUKA
BOOK BINDING WORKS
SRT 22 Street No 5
Jawaharnagar PTC X Roads
Hyd -20 Ph 7600697

సంపుటము IV
నెం. I

20 మార్చి, 1990
మంగళవారము
(శక సం. 1991
ఫాల్గుణం-22)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | .. 1 |
| 2. | ప్రకటన – ఉపసభాపతి ఎన్నిక. | .. 39 |
| 3. | రూలింగ్ – శాసనసభ కార్యదర్శిగా శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి నియామకము గురించి. | .. 58 |
| 4. | ప్రకటన – శాసనసభా భవనములోనికి ప్రేక్షకుల ప్రవేశము గురించి. | .. 62 |
| 5. | సభా కార్యక్రమము. | .. 64 |
| 6. | సభా సమక్షములో ఉంచిన పత్రములు. | .. 65 |
| 7. | సభా కార్యక్రమము. | .. 66 |
| 8. | 1990-91 సంవత్సర బడ్జెటుపై సాధారణ చర్చ. | .. 68 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| అధ్యక్షుల పేర్లపట్టిక | : | శ్రీ క్రె. ప్రభాకరరావు |
| | : | శ్రీమతి యస్. ఉమావెంకట్రామరెడ్డి |
| | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| | : | శ్రీ కె. కళా వెంకటరావు |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవ శర |
| | : | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | : | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ బి.వి. రామారావు |
| | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(రెండవ సమావేశము : [illegible])

మంగళవారము, 20 [illegible] 199[illegible]

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశ[illegible]

(సభాపతి అధ్యక్షస్థానములో [illegible]

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జంటనగరాలలో వాయు కాలుష్యం

49–

*481–శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ (కామారెడ్డి) – [illegible] చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాంలో [illegible] ప్రభావం గూర్చి ప్రభుత్వానికి తెలియునా;

(ఆ) అయినచో, దానిని అరికట్టుటకు తీసికొన్న చర్[illegible] ఏవి[illegible]

Chief Minister (Dr. M. Channa Reddy):-

(a) Yes, Sir.

(b) (i) Government are taking action to preve[illegible] air pollution by automobile through Transport Department by enforcing the standards of emission [illegible] smoke and other gases by automobiles both pet[illegible] and diesel, as per the provisions of the new Mo[illegible] Vehicles Act and rules made thereunder.

(ii) Government are taking action to prevent air pollution by industries through A.P. Pollution Control Board by enforcing the Air (Prevention and Control of Pollution) Act, 1981, Water (Prevention and Control of Pollution) Act, 1974 and Environment Protection Act, 1986. Most of the industries causing pollution have been made to install suitable pollution control equipment. For those who have not installed, Government have issued suitable

* An asterisk before the name indicates confirmation by the Member.

directions under section 5 of E(P) Act. The cases filed by the industries against the directions of the Government are in the High Court for a decision.

iii) As far as the pollution due to sewage entering into open drains is concerned, the Government have prepared a comprehensive plan of remodelling the existing sewerage system and sewage treatment plant at a cost of Rs. 200 crores in a phased manner over a period of 10 years with the World Bank Aid.

شری محمد علی شبیر:- انسانی جانوں کی حفاظت کرنا حکومت کی ذمہ داری ہے - ایرپولیس کو روکنے کیلئے جس طریقے سے بمبئی اور دہلی میں بلجیم کے آلہ استعمال کر رہے ہیں اسی طریقہ سے آندھرا پردیش میں بھی اسی قسم کے آلات استعمال کرنے کا کوئی ارادہ ہے نہیں -

شری ایم چنا ریڈی:- اس پر غور کیا جا رہا ہے -

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):- అధ్యక్షా, హైదరాబాదు, సికిందరాబాదులతోపాటుగా దగ్గరగా గల మెదక్‌జిల్లా - పటాన్‌చెరువద్ద కూడా ఈ పొల్యూషన్ సమస్య తీవ్రంగా ఉంది. పరిసర గ్రామాలలో నీరు కలుషిత మయి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. చర్యలు తీసుకుంటారా?

డా. ఎం. చెన్నారెడ్డి:- ఈ సమస్య కేవలం నగరానికి సంబం ధించినదిగా మాత్రమేకాక వీలయినంత వరకు అన్ని చోట్లా చర్య తీసు కుంటాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- పొల్యూషన్ సమస్య హైదరా బాదు నగరానికి ఎక్కువగా ఉంది. ఇండస్ట్రీస్‌వల్ల మంచినీరు కలుషితమయి పోతోంది. ముఖ్యంగా మలక్‌పేటలో పరిశ్రమలవల్ల, ఈ ప్రాంతంలో మొత్తం నీరు అంతా కలుషితమయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఇదివరకే తేవడం జరిగింది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకునే చర్య లేమిటి? మునిసిపల్‌శాఖ చెత్తను మలక్‌పేట దగ్గర ప్రాంతంలో వేయడంవల్ల కూడా ఈ ప్రాంతంలో ఎక్కువగా కాలుష్యం ఉంది. ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి?

డా. ఎం. చెన్నారెడ్డి:- మునిసిపల్‌శాఖ విషయంలో చెత్తను ఒకే చోట చేర్చి, వెంటనే షిఫ్ట్‌చేయడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతోంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– బొలారంలో – కలుషిత వాతావరణంవల్ల చాలా గ్రామాలపై ప్రభావంపడుతోంది పారిశ్రామికవేత్తలు కాలుష్య నివారణ యంత్రాలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. రూ. 1 కోటి శాంక్షన్ అయింది. కానీ అక్కడున్న ప్రభుత్వ భూమిని ఎలాట్ చేయడంలో చాలా జాప్యం జరుగుతోంది. దానివల్ల కాలుష్యం పెరిగిపోతోంది కనుక వెంటనే భూమిని ఎలాట్‌చేయాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఆదేశాలిస్తారా?

డా. ఎం. చెన్నారెడ్డి:– ఆ వివరాలు ప్రస్తుతం నా వద్దలేవు అలా జరుగుతుంటే, వెంటనే చేయవలసిన ప్రయత్నాలు చేస్తాము

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం) – ఈ వాయు కాలుష్య ప్రభావం రాష్ట్ర ప్రజల మీద పడుతున్న సంగతి తెలిసినదే దీనిని అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు, చట్టాలు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే వాటిని ఎంతవరకూ అమలుచేస్తున్నారు? అర్బన్ ఏరియాలో కూడా ఈ సమస్య ఎక్కువగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్టాలు చేశాయి. ఆ చట్టాల ద్వారా ఇంత వరకూ ఎవరెవరి మీద కేసులు పెట్టారు? పెడితే, ఆ వివరాలు ఇస్తారా? లేదా ఉత్తరోత్రా అమలు చేయడానికి ఏ చర్యలు తీసుకుంటారు?

డా. ఎం. చెన్నారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నిజంగా కఠినమైన చర్యలు తీసుకుని పూర్తిగా అరికడుతున్నామని చెప్పలేము కానీ చర్యలుతీసుకోవడం మాత్రం జరుగుతోంది. సరైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నాము. చట్టాల ద్వారా పెట్టిన కేసుల వివరాలు ప్రస్తుతం నావద్ద లేవు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్):– పారిశ్రామిక ప్రాంతాలలో, ఇంకా అనేక ప్రాంతాలలో గల కాలుష్య నష్టాలను గురించి అనేక సార్లు ఇక్కడ చర్చించడం జరిగింది. దీనిని అరికట్టడానికి ప్రతిసారీ ప్రభుత్వం ఇదేరకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అంటున్నారే కానీ చేయలేకపోతున్నారు. కారణాలు తెలియవు. పాల్వంచ ప్రాంతంలో థర్మల్ పవర్ స్టేషన్‌వల్ల అక్కడి ప్రజలు ప్రమాద పరిస్థితులలో పడ్డారు. ఈ కాలుష్యంవల్ల పంటలు పాడవుతున్నాయి. దీనిని అరికట్టడంలో వైఫల్యం చెందుతున్నాము. క్రాష్ ప్రోగ్రాం రూపంలో ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి, ఆ ప్రాంత ప్రజలకు హానిలేకుండా చర్యతీసుకుంటారా?

డా. ఎం. చెన్నారెడ్డి:- పొల్యూషన్ బోర్డు అనేది ఒకటి ఏర్పాటయింది. దాని పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతుంది. కట్టుదిట్టంగా చర్యలు తీసుకోకపోవడంవల్ల, తగిన కాలుష్య నివారణ యంత్రాలు అన్ని పరిశ్రమలలో వెంటనే పెట్టకపోవడంవల్ల, కొన్ని చోట్ల అమలుకావడం లేదు. అయినా కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. రూ. 20 కోట్లు పెట్టి ఎయిర్ పొల్యూషన్ యంత్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ జి. పురషోత్తమరావు (వరంగల్):- అధ్యక్షా, వేగంగా మారుతున్న కాలాన్ని అనుసరించి, భూమిలో, గాలిలో, నీటిలో కూడా కాలుష్య ప్రభావం ఎక్కువగా ఉంటోంది. దీనివల్ల ప్రజానీకం చాలా రోగాలకు, ఇతర పరిస్థితులకు గురికావలసివస్తున్నది. నివారణకుగాను ఒక సమగ్ర పధకాన్ని ఏర్పాటు చేయడానికి ఎక్స్‌పర్ట్సు కమిటీవేసి, రిపోర్టును తెప్పిస్తారా?

8.40 ఉ. డా. ఎం. చెన్నారెడ్డి:- పధకం ఉంది. దీనికి పొల్యూషన్ బోర్డు ఉంది. పధకం అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

Sri P. Ashok Gajapathi Raju ( Vizianagaram):- Is it a fact that the pollution legislations, at the moment do not have any required teeth and is the Government thinking of bringing a comprehensive legislation in this regard.

డా. ఎం. చెన్నారెడ్డి:- ప్రస్తుతం లోటుపాట్లు ఏమీ లేవని మాత్రం చెప్పలేను కానీ, అలాంటి లోటుపాట్లు ఉన్నాయని మా ముందుకు వచ్చి చెబితే దానికి అవసరమయిన చర్యలు తీసుకొని, లెజిస్లేషన్‌కు మారుస్తాము.

## నాగార్జునసాగర్ ఎడమ కాలువపై ఎత్తిపోతల పధకాలు

50-

*135-సర్వశ్రీ వి. చందర్‌రావు, (కోదాడ), ఎం. రఘుమారెడ్డి, ఎ. మాధవరెడ్డి (భువనగిరి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నాగార్జునసాగర్ ఎడమకాలువపై ఎన్ని ఎత్తిపోతల పధకాలకు హైడ్రాలిక్ క్లియరెన్సు లభించినది, వాటిలో ఎన్నింటి పని చేపట్టబడినవి;

(ఆ) మిగిలిన పథకాల పనిని చేపట్టుటకు ఎంతకాలం పట్టును?

ముఖ్యమంత్రిగారి తరఫున పంచాయతీరాజ్‌శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగా రెడ్డి):-

(అ) నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద 39 ఎత్తిపోతల నీటి పథకాలకు హైడ్రోలాజికల్ ఆమోదం ఇవ్వడం జరిగింది. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1) 18 సహకార ఎత్తిపోతల నీటి పథకాలు.
2) 21 ఇతర ఎత్తిపోతల నీటి పథకాలు.

పై పథకాలలో 18 సహకార ఎత్తిపోతల నీటి పథకాలను 18 సహకార సంఘాలు అమలు చేశాయి.

రెండవ వర్గంలో 21 పథకాలలో 7 పథకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ పూర్తిచేసింది. ఇదే సంస్థ మరో 8 పథకాల పనులను నిర్వహిస్తున్నది. మిగిలిన 6 పథకాలను 1990-91లో ప్రారంభించాలని కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

(ఆ) సుమారు రెండు సంవత్సరాలలో.

శ్రీ వి. చందర్‌రావు:- మిగతా 6 పథకాలు ఎప్పుడు చేపడతారు? మొత్తం పథకాల క్రింద ఎంత సాగవుతుంది? ఏ డేట్‌కి ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు హైడ్రోలాజికల్ ఆమోదం ఇవ్వడం జరిగింది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇప్పుడు చెప్పిన వాటికిన్నటికీ హైడ్రోలాజికల్ క్లియరెన్సు వచ్చింది. మిగిలిన 6 పథకాలను 1990-91 నాటికి ప్రారంభించాలని కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. 1991 అంతానికి పూర్తి అవుతుంది.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ క్రింద లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎన్నివేల ఎకరాలను సాగుచేయాలనే, ఎంత నీరు ఇవ్వాలని గతంలో నిర్ణయించడం జరిగింది? 39 పథకాల ద్వారా ఎన్నివేల ఎకరాలకు నీళ్ళు ఇవ్వగలుగుతారు? గ్యాప్ ఉంటే అదనంగా కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు క్లియరెన్సు ఇచ్చే ప్రతిపాదన ఉందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇప్పుడు 9.60 టి.ఎం.సి.ల వాటర్ ఇరిగేషన్ ఫెసిలిటీ కోసం కేటాయించడం జరిగింది. 50 వేల ఎకరాలకు ఈక్వలెంట్ వెట్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో ఇప్పుడు చెప్పిన దాని ప్రకారం మొదట 18 సహకార ఎత్తిపోతల నీటి పథకాలను పూర్తి చేయడం జరిగింది. దానికి ఐ.డి.సి. వారు తీసుకొని లిఫ్ట్ ఆపరేషన్ గానీ, రిపేర్స్‌కానీ, ప్రిజర్వేషన్స్‌కానీ చేస్తున్నారు. మిగిలిన స్కీమ్స్ గురించి చెప్పాను అవి కూడా తీసుకోవడం జరుగుతుంది. కార్పొరేషన్ దానిని చేపట్టడం జరుగుతుంది. 1991 డిసెంబరు నాటికి పూర్తి అవుతుంది. మిగతా 9 స్కీమ్స్ నాగార్జున షేర్ క్యాపిటల్ కంట్రిబ్యూషన్‌తో ఇప్పుడు అవి కూడా మొదలు పెట్టడం జరిగింది. అవి కూడా పూర్తి అవుతాయి. ఖమ్మం జిల్లాలో మూడు స్కీమ్స్ ఉన్నాయి. అవి కూడా త్వరగా ప్రారంభించడం జరుగుతుంది. అది కూడా ఎక్జిక్యూషన్‌లో ఉంది.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– లిఫ్ట్ ఇరిగేషన్స్ ద్వారా ఎంత భూమికి నీరు అందించవలసిన అవసరం ఉంది? 39 స్కీమ్స్ చేపట్టినప్పటికీ అంత భూమికి నీళ్ళు ఇవ్వగలుగుతున్నామా, లేదా? ఏమయినా గ్యాప్ ఉన్నట్లయితే ఇంకా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చేపట్టే ప్రతిపాదన ఉన్నదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ముందే మనవిచేసాను. 50 వేల ఎకరాలకు 39 స్కీమ్స్ ద్వారా నీరు అందివ్వాలనుకొన్నాము. అంత నీరూ ఇవ్వడం జరిగింది. 9.60 టి.ఎం.సి.ల నీరు ఎలొకేట్ చేసాము కాబట్టి ఇంకా ఏదయినా మిగిలి ఉంటే స్కీమ్స్ తీసుకోవడానికి పరిశీలన జరుగుతుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– 39 పథకాలకు హైడ్రోలాజికల్ క్లియరెన్సు వచ్చిందే అన్నారు. దానిలో 6 స్కీములు మాత్రం తీసుకోలేదు అన్నారు. దానిలో ఇంకా ఎన్ని స్కీమ్స్ హైడ్రోలిక్ క్లియరెన్సు రాకుండా పెండింగు ఉన్నాయి? టోటల్ నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద ఖమ్మంకానీ, జగ్గయ్యపేటకానీ వీటికి ఎన్ని స్కీమ్‌లు ఇవ్వడానికి అవకాశం ఉంది? ఎంత వాటర్ అవసరం ఉంది? ఆ వాటర్ ద్వారా ఎంత సాగవుతుంది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇంకా 39 స్కీములకు క్లియరెన్సు రావలసి ఉంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఈ 39 కాక ఇంకా 39 స్కీములకా? అడిగిన దానికి సరయిన సమాధానం రాలేదు అధ్యక్షా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇప్పుడు 9.60 టి.ఎం.సి.ల వాటర్ ఇరిగేషన్ కెపిసిటీ కోసం కేటాయించడం జరిగింది. 50 వేల ఎకరాలకు ఈక్వలెంట్ వెట్‌కు లిఫ్టు ఇరిగేషన్ స్కీము ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో ఇప్పుడు చెప్పిన దాని ప్రకారం మొదట 18 సహకార ఎత్తిపోతల నీటి పథకాలను పూర్తి చేయడం జరిగింది. దానికి ఐ.డి.సి. వారు తీసుకొని లిఫ్టు ఆపరేషన్ గానీ, రిపేర్సుకానీ, ప్రిజర్వేషన్సుకానీ చేస్తున్నారు. మిగిలిన స్కీమ్సు గురించి చెప్పాను అవి కూడా తీసుకోవడం జరుగుతుంది. కార్పొరేషన్ దానిని చేపట్టడం జరుగుతుంది. 1991 డిసెంబరు నాటికి పూర్తి అవుతుంది. మిగతా 9 స్కీమ్సు నాగార్జున షేర్ క్యాపిటల్ కంట్రిబ్యూషన్‌తో ఇప్పుడు అవి కూడా మొదలు పెట్టడం జరిగింది. అవి కూడా పూర్తి అవుతాయి. ఖమ్మం జిల్లాలో మూడు స్కీమ్సు ఉన్నాయి. అవి కూడా త్వరగా ప్రారంభించడం జరుగుతుంది. అది కూడా ఎక్జిక్యూషన్‌లో ఉంది.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– లిఫ్టు ఇరిగేషన్సు ద్వారా ఎంత భూమికి నీరు అందించవలసిన అవసరం ఉంది? 39 స్కీమ్సు చేపట్టినప్పటికీ అంత భూమికి నీళ్ళు ఇవ్వగలుగుతున్నామా, లేదా? ఏమయినా గ్యాప్ ఉన్నట్లయితే ఇంకా లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు చేపట్టే ప్రతిపాదన ఉన్నదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ముందే మనవిచేసాను. 50 వేల ఎకరాలకు 39 స్కీమ్సు ద్వారా నీరు అందివ్వాలనుకొన్నాము. అంత నీరూ ఇవ్వడం జరిగింది. 9.60 టి.ఎం.సి.ల నీరు ఎలొకేట్ చేసాము కాబట్టి ఇంకా ఏదయినా మిగిలి ఉంటే స్కీమ్సు తీసుకోవడానికి పరిశీలన జరుగుతుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– 39 పథకాలకు హైడ్రోలాజికల్ క్లియరెన్సు వచ్చిందీ అన్నారు. దానిలో 6 స్కీములు మాత్రం తీసుకోలేదు అన్నారు. దానిలో ఇంకా ఎన్ని స్కీమ్సు హైడ్రోలిక్ క్లియరెన్సు రాకుండా పెండింగు ఉన్నాయి? టోటల్ నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద ఖమ్మంకానీ, జగ్గయ్యపేటకానీ వీటికి ఎన్ని స్కీమ్‌లు ఇవ్వడానికి అవకాశం ఉంది? ఎంత వాటర్ అవసరం ఉంది? ఆ వాటర్ ద్వారా ఎంత సాగవుతుంది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇంకా 39 స్కీములకు క్లియరెన్సు రావలసి ఉంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఈ 39 కాక ఇంకా 39 స్కీములకా? అడిగిన దానికి సరయిన సమాధానం రాలేదు అధ్యక్షా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఈ 39 స్కీములకు క్లియరెన్సు వచ్చింది

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఒక్క దానికి కూడా ఆన్సర్ రాలేదు. ఇది వరకు 39 స్కీములకు హైడ్రోలాజికల్ క్లియరెన్సు వచ్చిందీ అన్నారు. క్లియరెన్సు రాక పెండింగులో ఉన్న స్కీమ్సు ఏమయినా ఉన్నాయా? ఇంకా తీసుకోదలచుకొంటే ఎన్ని స్కీములు తీసుకొంటారు? ఎంత వాటర్ ద్వారా, ఎన్నివేల ఎకరాలు భూమిని సాగుచేసుకోవచ్చు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 39 స్కీములకు హైడ్రోలాజికల్ క్లియరెన్సు వచ్చింది. ఇప్పుడు ప్రభుత్వంలో ఏమీ లేవు. ఏదయినా ఉంటే, మిగతా ఇన్ఫర్మేషన్ నా దగ్గరలేదు. కానీ కావాలంటే మళ్లీ ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని తెలియజేయడం జరుగుతుంది..

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న సార్. దీనిలో ఖమ్మం జిల్లాకు కూడా సంబంధం ఉంది. మంత్రిగారు పూర్తి వివరాలతో వచ్చి ఉంటే బాగుండేది. పోస్ట్‌పోన్‌చేస్తే బాగుంటుంది. ఒక కాలువ వచ్చిందీ అంటే దాని మీద ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నం అవుతాయి. ఎంత సేద్యం అవుతుందీ ఏమిటీ అన్న వివరాలు కావలసి ఉంటుంది. పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:– ఇరిగేషన్ డిమాండ్సు వస్తాయి కదా, అప్పుడు వివరంగా మాట్లాడండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– మాది మెట్ట ప్రాంతం. ఎన్నో వివరాలు కావలసి ఉంది.

మిస్టర్ స్పీకర్:– ఇన్ఫర్మేషన్ లేదని అన్నారు కదా.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– అధ్యక్షా, అది ఎకరాలు అయి ఉండదు. హెక్టార్లు అయి ఉంటుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఎకరాలే, అధ్యక్షా.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– స్పీకర్ సర్. నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద 39 ఎత్తిపోతల నీటి పథకం క్రింద 50 వేల ఎకరాలు సాగుదల అవుతుందీ అన్నారు. ఒరిజినల్లీ ఎన్విసేజ్డ్ ఆయకట్ క్రింద ఉన్న భూమి ఎంత? ప్రజలకు కావలసిన నీరు నాగార్జున సాగర్ నుంచే అందించలేకపోతే కృష్ణా నుంచే నీరు అందించాలి. కావలసిన

నీరు ఎక్కడి నుంచి తీసుకువస్తారు? నాగార్జునసాగర్‌కు 190 టి.ఎం.సి.లు వాటర్ ఉంది. ఆయకట్ ఎక్కువ అయితే అది అనాథర్వైజ్డ్ ఇరిగేషన్ క్రింద వస్తుంది. మరి కావలసిన నీరు ఎక్కడి నుంచి తెస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 9.60 టి.ఎం.సి.ల వాటర్ నాగార్జునసాగర్ ఆయకట్ మీద ఏదయితే ఉన్నదో దీనికి ఎలొకేట్ చేయడం జరిగింది. 50 వేల ఎకరాలు నాగార్జునసాగర్ ఆయకట్ క్రింద వచ్చింది ఉంది. ఈక్వలెంట్ వెట్ 40 ఎకరాలు ప్లస్ 30 ఐ.డి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అడిషనల్ ఆయకట్‌కు నీరు ఎక్కడి నుంచి తీసుకువస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అడిషనల్ ఆయకట్టు ప్రశ్నే ఉత్పన్నం కాదు.
8.50 నాగార్జునసాగర్ క్రింద ఉన్న ఆయకట్టే ఇది. ఆయకట్టు పూర్తి అవు
ఉ. తున్నది. కానీ అంత సంబంధం కుదరదు. ఇది ప్రాజెక్ట్‌కు సంబంధించినది. కాబట్టి ఐ.డి.సి. ఎత్తిపోతల పథకం క్రింద ఈ 50 వేల ఎకరాలకు సంబంధించిన ఆయకట్టు కాబట్టి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద సర్వేచేయబడిన లేకపోతే అదివరకు ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు గురించి వివరాలు ఇచ్చారు. నాకు అందులో డిస్‌ప్యూట్‌లేదు. నాగార్జునసాగర్ కాలువ త్రవ్విన సందర్భంలో కొన్ని గ్రామాలలోని భూములు పోయాయి. అప్పుడు గవర్నమెంట్ వాగ్దానం చేసింది. ఇక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామని, నాగార్జునసాగర్ అధికారులయొక్క కమిట్‌మెంట్ ఉన్న ప్రాంతము ఇది. నల్గొండ, కృష్ణా, ఖమ్మం జిల్లాలకు సంబంధించినది నాగార్జున సాగర్ ఎడమ కాలువ. ఖమ్మంజిల్లాలో కానీ, కృష్ణాజిల్లాలో కానీ ఎన్ని ప్రాజెక్ట్‌లు సర్వేచేయబడ్డాయి? మల్లేపల్లి, ఆలేరు నియోజకవర్గాలలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు శాంక్షన్ కూడా అయ్యాయి. దానికి సంబంధించినంత వరకు ఏరకమైన చర్యలు తీసుకొన్నారు? ఎప్పుడు ప్రారంభించబోతున్నారు? అదే విధంగా ఏటుకూరు మండల కేంద్రంలో హరిజనులు, గిరిజనులకు సంబంధించిన బంగారమైనటువంటి ఆయకట్టు కాలువ త్రవ్వకంలో పోయింది. ఆ రకంగా చెరువులకు కూడా తీసివేయవలసి వచ్చింది. అప్పుడున్న ప్రభుత్వంవారు వారికి వాగ్దానం చేశారు. గత శాసనసభలో ఈ విషయం అడిగితే దానిని సర్వేచేశాము, చేర్చాము అన్నారు. దాని మీద అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ వచ్చింది. ఖమ్మం, కృష్ణా జిల్లాలో వీటి క్రింద ఎన్ని ఆమోదించారు? ఇందులో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయినవి ఎన్ని?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఖమ్మం డిస్ట్రిక్ట్‌లో మూడు స్కీములు 39 స్కీముల క్రిందనే వచ్చాయి. ముత్యాకారు ఎల్.ఐ. స్కీము, వెమ్సూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, వెంకటాయపాలెం లిఫ్ట్ ఇరగేషన్ స్కీము మిగతావి కొన్ని స్కీములు సర్వే క్రింద ఉన్నాయి. వాటి వివరాలు తెప్పించుకొని సమాధానం చెబుతాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఏటుకూరు విషయం నేను అడిగాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఆ ఇన్‌ఫర్మేషన్ ఇప్పుడు లేదు.

మిష్టర్ స్పీకర్:– గౌరవనీయ మంత్రిగారు అంగీకరిస్తే ఈ ప్రశ్న రేపటికి పోస్ట్‌పోన్ చేస్తాను. క్వశ్చన్ వస్తున్నప్పుడు వివరమైన సమాధానంతో రడీగా ఉండాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 39 స్కీమ్స్ గురించి అడిగారు. 50 వేల ఎకరాలు ఆయకట్టు దీని క్రిందకు వస్తుంది.

Mr. Speaker:- I will postpone this question for tomorrow. Yo may come with full information.

Sri R. Changa Reddy:- This may be postponed for tomorrow.

Mr. Speaker:- I will allow questions from all the members. They will go on record and you may watch them.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, నాకు తెలిసిన మేరకు నల్గొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలకు సంబంధించిన స్కీమ్స్ ఒరిజనల్ ఎలైన్‌మెంట్ మార్చారు. ఆనాడే ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాలకు అదనంగా నీరు పారవలసిన స్కీమ్ ఎలైన్‌మెంట్ మార్చడం వలన నష్టం జరిగింది. అప్పుడు కొంత అల్లరి జరిగిన తరువాత లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దానిని పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలోనే మేము 5,6 స్కీముల గురించి ప్రతిపాదనలు పంపించాము. ఇప్పుడు మూడు స్కీములే చెప్పారు. క్రైకొండ, కల్లూరు ఉన్నవి. అందుకని దయచేసి ఏ, ఏ జిల్లాల్లో ఎన్ని స్కీములు హైడ్రాలిక్ శాంక్షన్ అయినవి? ఇంకా శాంక్షన్‌గాకుండా ఎన్ని ఉన్నవి? పొరుదల క్రింద ఎన్ని ఎకరాలు తీసుకువస్తారు? డీటెయిల్డ్‌గా చెబితే సాటిస్‌ఫై అవుతాము. ఇది ఇంకో ప్రాంతానికి, ఇంకో ప్రాంతానికి అని ఉండవలసిన అవసరంలేదు. డెఫ్‌నెట్‌గా అన్ని ప్రాంతాలను సమదృష్టితో తీసుకొన్న తరువాతనే ఎలకేట్ వాటర్‌ను ఎలాట్ చేయడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్):- ఇక్కడ సమస్య ఏమి వస్తుంది అంటే ఈ ప్రాజెక్టు ఏర్పడేటప్పుడు మద్రాసు గవర్నమెంట్, హైదరాబాద్ గవర్నమెంట్ రెండు కలసి ఒక జాయింట్ ఒప్పందం తీసుకొన్నాయి. ఆ అగ్రిమెంట్ ప్రకారం 72వ మైలు లోపల లక్ష ఎకరాలు ఎత్తిపోతల పథకం క్రింద ఈ ఎడమ కాలువకు యివ్వవలసి ఉన్నది. దయచేసి మంత్రిగారు అది కూడా చూడాలని చెబుతున్నాను. దాని క్రింద 36 వేల ఎకరాలకు గాను 18 లిఫ్టు ఇరిగేషన్ పథకాలు సహకార సంఘాల ద్వారా స్థాపించబడినవి స్వాధీనం చేసుకొన్నారు. 36 వేల ఎకరాలకుగాను 18 వేల ఎకరాలకు నీరు పారుతున్నది. రెండవ స్టేజ్‌కి డబ్బు యివ్వవలసి ఉంటుంది. ఇవ్వలేదు. మొన్ననే అది ఇచ్చారు. వాటిని రెనవేషన్ చేయడం లేదు. మరమ్మత్తులు చేయడం లేదు. ఐ.డి.సి.కి అప్పగించారు. వాళ్ళేమో "మేము వూరికే కిరాయికి చేస్తున్నాము. మంది బిడ్డను తెచ్చి మమ్ములను చక్కపెట్టమంటే ఎక్కడ పెడతాము. ఇది మా బిడ్డ కాదు. ఇరిగేషన్ వాళ్ళ బిడ్డ" అని వాళ్ళు చెబుతున్నారు. దయచేసి మంత్రిగారు ఆ వివరాలు తెలుసుకొని ఈ లక్ష ఎకరాలకు 72వ మైలులోపల యివ్వవలసిఉన్నదనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని అది తీసుకురావాలి. ఇది నల్గొండ జిల్లాకు వస్తుందనేది ప్రధానంగా గుర్తించాలని మంత్రిగారిని కోరుతున్నాను. వివరంగా సమాధానం రావాలి.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):- మంత్రిగారు చదివి 39 లిఫ్టు ఇరిగేషన్ పథకాల క్రింద 50 వేల ఎకరాలు వచ్చాయి అన్నారు. ఈ టెలెండ్ ఏరియాలో కాలువ చివరి భూములకు చాలావరకు ఆయకట్టు నీరు అందక సఫర్ అవుతున్నారు కాబట్టి ఏదో 33 స్కీములు పూర్తిచేయబడ్డవని అధికారులు పంపిన రిపోర్టు మంత్రిగారు సభముందు ఉంచారు. దయతో రేపటికి పోస్టుపోన్‌చేసి వివరమైన సమాధానం యిప్పించండి. టెలెండ్ ఏరియాలో సఫర్ అవుతున్న రైతాంగానికి ఈ లిఫ్టు ఇరిగేషన్ అయినా ప్రభుత్వమే చేపట్టి ఆ టెలెండ్ ఏరియాలోని భూములకు గ్యారంటీ ఆయకట్టుగా చేయిస్తే మంచిది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- ఇది చాలా అవసరమైన ప్రశ్న. ఇప్పుడు మన నాగేశ్వరరావుగారు చెప్పినట్టుగా తెలంగాణాకు ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం దుర్భిక్ష ప్రాంతాలకు ఏదో కొంచెము ఆధారం కలుగజేయాలి. దీని ఎలైన్‌మెంట్ మారిపోయింది. దీనిని డైవర్టు చేయడానికి ట్రెజరీ బెంచీనుంచి మైసూరారెడ్డిగారు ఒక మాట అన్నారు. ఇది అనాధరైజ్డ్ కట్టివేషనా? దీనికి లెక్క ప్రకారంగానే నీరు ఇస్తున్నారా, లేదా అనేది చూడాలి. ఒక విషయం

గుర్తు చేయదలచుకొన్నాను· కాంగ్రెస్‌వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడే లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌ను బ్యాన్ చేశారు· ఆ తరువాత దానిని సడలించారు· సడలించి హైడ్రాలిక్ పర్మిషన్ లభించిన తరువాత ఎత్తిపోతల పథకం అమలుచేశారు· మైసూరారెడ్డిగారూ, మాకు వచ్చే నీటినే తీసుకొన్నాము కానీ మీ నీటిని తీసుకోలేదు· మాకు రాగలిగిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలనే మేము తీసు కొంటున్నాము· దయచేసి దానిని ఏ రకమైన వాటికి డైవర్ట్ చేయకూడదని మనవిచేస్తున్నాను· నా నియోజకవర్గంలోని స్కీములకు హైడ్రాలిక్ పర్మిషన్ వచ్చింది· తరువాత టెక్నికల్ విషయాలకు క్లియరెన్స్ వచ్చింది· అది వెంకటాయపాలెం, ఏటుకూరు, కైకొండాయగూడెం· వీటన్నిటికి హైడ్రాలిక్ పర్మిషన్ వచ్చిందేమో అని మొట్టమొదట అడిగితే రాని వాటన్నిటికి మొదలు పెట్టారు· సమగ్రమైన సమాచారం మంత్రిగారు తెప్పించాలి· ఇది అంత తేలికగా డిస్‌ప్యూట్ చేయవలసిన అవసరం లేదు· ఖమ్మం దుర్భిక్ష ప్రాంతాల విషయంలో కాస్త లిబరల్‌గా ఉండాలి· ఎలాంటి అంక్షలుపెట్టి ఈ కార్య క్రమాలను కుంటుపరచవద్దని మనవిచేస్తున్నాను·

శ్రీ వి· చందర్‌రావు:– మొత్తం 39 పథకాలను చేపట్టామని మంత్రిగారు చెప్పారు· అయితే దానిలో ఆరు పథకాలు చేపట్టలేదు· రాఘవ రెడ్డిగారు చెప్పినట్లు తెలంగాణా ఏరియాలో లిఫ్ట్ ఇరగేషన్ స్కీము క్రింద ఉండే వాటిలో ఇప్పుడు ఎంత సేద్యం అయింది? ఇంక కావలసినది ఎంత? వివరాలు కావాలి· రెండవది, ఎల్·34, ఎల్·36 అని లిఫ్ట్ ఇరిగేషనుకు 9·0( క్లియరెన్సు యిచ్చారా లేదా? సర్వే చేసేప్పుడు ఒక్కొక్క ఎల్·ఐ· రెండు వేల ఉ· ఎకరాలు ఉంటే యివాళ 500 ఎకరాలకు 600 ఎకరాలకు క్లియరెన్సు యిస్తున్నారు· దానివల్ల కొంత మందికి నష్టం జరుగుతున్నది· కొంత మందికి లాభము జరుగుతున్నది· అవి అన్ని డీటెల్స్ మొత్తం చేపట్టిన పథకాల గురించి చెప్పాలి· మొత్తం పథకాలు చేపట్టేట్లు చూడాలి·

## జవహర్ రోజ్గార్ యోజన

51–

*323–(వి)–శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కేంద్ర ప్రభుత్వం జవహర్ రోజ్గార్ యోజనను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, భారత ప్రభుత్వం నుండి ఏ మేరకు నిధులు వచ్చినవి; యింత వరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మాచింగ్ గ్రాంట్లు ఎంత;

(ఇ) వాటి నుండి యింతవరకు ఎంత సొమ్ము ఖర్చుచేశారు; ఎన్ని ప్రజాపనులు చేపట్టబడ్డాయి?

పంచాయతీరాజ్‌శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):-

(అ) అవునండీ. 1–4–89 నుండి ప్రారంభించారు.

(ఆ) జవహర్ రోజ్గార్ యోజన కార్యక్రమం క్రింద కేంద్రప్రభుత్వం రూ. 15455.61 లక్షల మొత్తాన్ని విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మ్యాంచింగు వాటా రూ. 3863.90 లక్షలు.

(ఇ) 1990, ఫిబ్రవరి చివరి నాటికి రూ. 12875.886 లక్షల మొత్తం ఖర్చుచేసినట్లుగా తెలియజేయడమయింది. జవహర్ రోజ్‌గార్ యోజన క్రింద గ్రామ పంచాయతీలు 93,310 పథకాలను ఆమోదించి, చేపట్టాయి. వీటికి అయిన వ్యయం రూ. 149.97 కోట్లు. అంతే కాకుండా దాదాపు రూ. 70.00 కోట్లతో మిగిలిపోయిన పనులను చేపట్టడం జరిగింది.

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, జవహర్ రోజ్ గార్ యోజన పథకము క్రింద చేపట్టిన పనులు కుంటినడక నడుస్తున్నవనే విషయము మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వాటిని స్పీడప్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? రెండవది, ఇప్పుడు జరుగుతున్న పనులు చాలా అసంపూర్ణంగా ఉన్నవి. టైము మార్చివరకే యిచ్చి నిధులను ఖర్చుపెట్టా లన్నారు. అది సాధ్యముకాదు. అందుకని టైము ఎక్స్‌టెండుచేసే ఆలోచన ఉందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇప్పుడు చేపట్టిన పనులు కుంటినడకతో నడుస్తున్నవని గౌరవ సభ్యురాలు చెప్పారు. కాని ఆ విధంగా జరగడం లేదు. బాగానే జరుగుతున్నాయి. బాగా స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతున్నది. దాని కొరకు అధికారులనుపెట్టి, మార్చి 31 లోగా వాటిని పూర్తిచేయాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. కేంద్ర బడ్జెటు యిప్పుడు వచ్చింది. దానిని బట్టి ఏ విధంగా ఫలితాలు ఉంటాయో తెలుసుకొని 1990–91లో ఏ కార్యక్రమాలు రూపొందించాలో అవి చేపట్టడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రామచందర్‌రావు (తాళ్ళరేవు):– అధ్యక్షా, ఈ రోజ్‌గార్ పథకము క్రింద మెటీరియల్ కలక్షనుకు 50 పర్సెంటు, లేబరుకు 50 పర్సెంటు యివ్వాలని ఆంక్షలు విధించడంవల్ల గ్రామాల్లో పనులు నత్త నడకతో జరుగుతున్నాయి. దాని గురించి ఏ రకమైనటువంటి చర్యలు తీసుకుంటారు? 50:50 అని పెట్టడంవల్ల పనులు జరగడంలేదు కాబట్టి ప్రభుత్వం దాని మీద ఏమి చర్యతీసుకుంటుంది? రెండవది, గ్రామాలలో స్త్రీలకు మరుగుదొడ్ల అవసరమైన సందర్భములో యీ రోజ్‌గార్ పథకము వల్ల మరుగుదొడ్లు వస్తాయని ఆశించారు. ఈ పథకము క్రింద సెప్టిక్ మరుగుదొడ్లు కావాలని ప్రజలు అంటున్నారు. ఏవో నాలుగు గోడల మధ్యన ఓపెన్ ల్యాట్రిన్స్ పెడుతున్నారు. సెప్టిక్ ల్యాట్రిన్స్ కట్టడానికి ప్రతిపాదనలు ఉన్నవా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఈ రోజ్‌గార్ పథకము క్రింద కొన్ని కార్యక్రమాలకు సంబంధించి గ్రామాలలో పంచాయతీ అధికారులు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్న మాట వాస్తవం. దాని గురించి ముఖ్యమంత్రిగారు సుమారు 15 రోజుల ముందు కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాయడం జరిగింది – దానిని సవరించాలని – 50 పర్సెంటు ఆఫ్ ది వర్క్స్ జిల్లా పరిషత్తు అధీనములో పెడితే కనస్ట్రక్షను చేయడానికి బాగుంటుందేమో – కొన్ని మార్పులు తీసుకురావాలని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. సిమెంటు వర్క్స్, ఎర్త్ వర్క్స్ ఎట్లా చేయాలనేది పంచాయతీలే నిర్ణయం చేసుకోవడం జరుగుతుంది, కాబట్టి దానివల్ల కొన్ని యిబ్బందులు వచ్చిన మాట వాస్తవం. ఆ యిబ్బందులను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు తీసుకొని చేయడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):– ముఖ్యంగా సర్పంచుకు వ్యతిరేకంగా మెంబర్స్ ఎక్కువగా గెలిచిన చోట పనులు ఆలస్యంగా జరగడానికి కారణం అవుతున్నది. రెండవది, హరిజనులు, వీకర్ సెక్షన్స్ సర్పంచులు ఉన్నచోట భయంచేత వారు ఆలస్యంగా పనులు జరిపిస్తున్నారు. వేరే తరగతులవారు, వారిని ఆ విధంగా చేస్తున్నారు. అలాంటి చోట అఫిషియల్స్ యినీషియేటివ్ తీసుకొని పనులు చేయాలని ఆబ్లిగేటరీగా పెడుతూ, డైరక్షన్స్ యిచ్చి చేయించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– మండలాలలో ఉన్న అధికారులు, అటువంటి సర్పంచులకు సహకరించి, గ్రామాలలో ఏ విధంగా యీ కార్యక్రమాలు

రూపొందించే అమలు చేయాలనేది అడ్వయిస్ యిస్తున్నారు. వారిని తగిన మార్గంలో నడిపించడానికి ఇ.ఓ.లు, యం.డి.ఓ.లు గాని అక్కడ ఉన్నటు వంటి యింజనీర్సుగాని సహకరించడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- ఈ రోజ్‌గార్ నిధులు మిస్సపోప్రియేషను జరిగిందని, యింతవరకు రాష్ట్రములో ఎంత మంది సర్పంచులమీద యాక్షను తీసుకున్నారు? పత్రికలలో చూస్తున్నాము. చాలా చోట్ల తెలుగుదేశము వారిని సస్పెండు చేస్తున్నారు, దీనిని నెపముగా తీసుకొని సర్పంచుల చెక్ డ్రాయింగ్ పవర్సును తీసివేయడం జరుగుతున్నది. ఆ విషయాల గురించి చెబుతారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ప్రభుత్వానికి వచ్చిన రిపోర్టు ప్రకారం రాష్ట్రం మొత్తం మీద 70 కేసుల వరకు వచ్చాయి. వాటిమీద యాక్షను తీసుకోవడం జరిగింది. ఎక్కడ మిస్‌ఎప్రోప్రియేషను జరిగిందో అక్కడ ఎంక్వయిరీచేసి యాక్షను తీసుకోమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):- జవహార్ రోజ్‌గార్ పథకం ఈ సంవత్సరం ఉంటుందా లేదా? ఎక్కడైతే ఈ నిధులను సర్పంచులు దుర్విని యోగం చేస్తున్నారో అక్కడ పంచాయతీ ఇనస్పెక్టర్సు, ఇంజనీరింగు స్టాఫ్ అంతా కలిసి డబ్బు కాజేస్తున్నారు. ఇటువంటి సందర్భాలలో వెంటనే చర్య తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఎక్కడైతే కంప్లయింట్సు వస్తున్నాయో వాటి మీద ఎంక్వయిరీచేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కలెక్టర్లకు, ఎమ్.డి.ఓలకు ఆదేశాలు యివ్వడం జరుగుతున్నది. వారిమీద కఠినమైన చర్యలు తీసుకోమని కలెక్టర్లకు చెప్పడం కూడా జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- ఈ జవహార్ రోజ్‌గార్ పథకం క్రింద పంచాయతీలు చేబట్టవలసిన పనులు చేబట్టలేకపోతున్నాయి. అక్కడ ఇంజ నీరింగు సూపర్‌వైజర్సు, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు ఎవరైతే ఉన్నారో వారు చాలా తక్కువ మంది ఉన్నారు. చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి; భర్తీచేయడం లేదు. దానివల్ల ఎస్టిమేట్సు ప్రిపేర్ కావడంలేదు. చేసిన పనులకు ఎమ్.బి. రికార్డు చేయడం లేదు. దానివల్ల డబ్బు ఖర్చు

కాకుండా మిగిలిపోతున్నది. దీనికి ప్రభుత్వం బాధ్యతవహించాలి ఎవరు ప్రభుత్వం ఏమి చెబుతుంది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పినట్లు ఖాళీలు ఉన్న మాట నిజం. వాటిని భర్తీచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. వేల్మైనంత త్వరలో సూపర్‌వైజర్స్ రిక్రూట్‌మెంటు చేయడం జరుగుతుంది.

శ్రీ టి. పెంచలయ్య (కోడూరు):– మంత్రిగారు చెప్పినట్లు కొన్ని చోట్ల స్టాఫ్‌లేరు. అస్మదీయులు, తస్మదీయులు అని చూసి నిధులు ఇస్తున్నారు. తస్మదీయులకు ఫిబ్రవరిలో నిధులు శాంక్షనుచేసారు. అస్మదీయులకు తొందరగా శాంక్షను చేసారు. తస్మదీయులను దూరంగా పెట్టి ఎస్టిమేట్సు ప్రిపేర్ చేయకుండా వారి డబ్బు మురిగిపోయేట్లు చేస్తున్నారు. దీనికి గవర్నమెంటు నిర్దిష్టంగా ఎటువంటి ఆదేశాలు ఇస్తుంది? కొన్నిచోట్ల ఈ పనులలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఏవో కారణాలవల్ల సర్పంచులు చేసినప్పటికీ వారిలో కొంతమంది ఏమీ ఇబ్బంది లేకుండా వారి పదవులు నిలుపుకొంటున్నారు. మిగిలిన వారిని వేధించి కష్టాలపాలు చేస్తున్నారు. మా ఏరియాలో ఓబులవారిపల్లి మండలంలో వై.కోట గ్రామ పంచాయతీలో ఒక స్కూలు బిల్డింగు కడుతూ ఉంటే ఏవో కారణాలు చెప్పి ఇంతవరకు పనిచేయనీయడంలేదు. ఆయనకు చెక్ పవర్ కూడా తీసివేసారు; అక్కడ మిసెప్రోప్రియేషను ఏమీ జరుగలేదు. ఈ రకంగా జరుగుతున్నది. మంత్రిగారు దీనికి ఏమి సమాధానం చెబుతారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఈ ప్రభుత్వానికి అస్మదీయులు, తస్మదీయులు అని ఏమీలేదు. అస్మదీయులు, తస్మదీయులు అనే దానికి అర్థం కూడా తెలియదు. ఎక్కడైతే మిసెప్రోప్రియేషను జరిగిందో, ఎక్కడైతే సక్రమంగా జరుగలేదో అక్కడ వాటిని న్యాయబద్ధంగా విచారించడం జరుగుతుంది. వారు వేరే పార్టీలవారు అనేది లేకుండా ఎంక్వయిరీ చేయడం జరుగుతున్నది. సభ్యులు చెప్పిన విషయం స్పెసిఫిక్‌గా వ్రాసి ఇస్తే దాని మీద విచారణ చేయించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్పల్లి):– శ్రీ రాజీవ్‌గాంధీగారు ప్రతిపాదించిన జవహర్ రోజ్‌గార్ పథకాన్ని చాలామంది సర్పంచులు అమలు చేస్తున్నారు. మార్చి నెలాఖరుకు ఈ డబ్బునంతా సర్పంచులు ఖర్చుచేయాలనే నిబంధన ఉంది. కాని అధికారులు ఎస్టిమేట్సు ప్రిపేర్ చేయకపోవడంవల్ల ఆలస్యమగుచున్నది. కనుక దానిని ఎక్స్టెండుచేసే అవకాశం ఉందా? చాలా

మంది సర్పంచులు బాగా పనిచేస్తున్నారు. కొంత మంది సర్పంచులు డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు. కొంత మంది సర్పంచులు స్కూటర్లు, గుర్రాలు కొనుక్కున్నారు. వీరందరినీ భయపెట్టడానికి మీరు సువోమోటోగా విజిలెన్సు కమిటీని ఏమైనా ప్రతిపాదిస్తున్నారా? సర్పంచులు అదనంగా పని చేస్తున్నారు కనుక వారికి గౌరవవేతనం ఇవ్వడానికి ప్రతిపాదన ఏమైనా ఉందా? సర్పంచులందరికీ గౌరవవేతనం కలుగజేసి మంత్రిగారు కీర్తి తెచ్చు కోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మార్చి 31వ తేదీకి జవహార్ రోజ్‌గార్ నిధులు కార్యక్రమం పూర్తిచేయవలసి ఉంది. కాని అక్కడ కేంద్ర ప్రభుత్వంలో ఇంకా నిర్ణయాలు తీసుకోలేదు. వారి నిర్ణయాలకోసం వేచి ఉన్నాము. ఒకటి, రెండు రోజులలో తెలియవచ్చు. ఖర్చు కాని డబ్బు ఖర్చుచేయడానికి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్ఫర్మేషను వచ్చిన తరువాత దానిమీద ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. కొంతమంది సర్పంచులు స్కూటర్లు, గుర్రాలు కొనుక్కున్నారు అని గౌరవ సభ్యులు చెప్పారు. అటువంటి రిపోర్టులు ప్రభుత్వానికి రాలేదు. ఎక్కడైతే మిసెప్రాప్రియేషను జరిగిందో అక్కడ వాటిని విచారించి చర్యతీసుకోమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 70 కేసులలో విచారించి యాక్షను తీసుకొనడం జరిగింది. విజిలెన్సు కమిటీని ఏర్పాటు చేయమని గౌరవసభ్యులు చెప్పారు. ఇప్పుడు విజిలెన్సు సెల్ ఉంది, దానిని స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- గౌరవవేతనం ఇచ్చే విషయం గురించి చెప్పండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- దీనిని గురించి ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

శ్రీ వి. పురుషోత్తమరావు (సిర్పూరు):- జవహార్ రోజ్‌గార్ పథకం మనం పంచాయతీలలో ప్రవేశపెట్టాము. పంచాయతీలు, పంచాయతి సమితులు వచ్చిన తరువాత పరిపాలనలో ఒక విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. ఆ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ నిధులు కూడా పంచాయతీ లకు ఇచ్చే పరిస్థితిని ఆలోచిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- గౌరవసభ్యులు పత్రికలలో చూసి ఉంటారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి పంచాయతీ ఫండ్సు డైరక్టుగా

పంచాయతీలకు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పడం కూడా జరిగింది. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మంత్రిగారు సమాధానం చెబుతూ 70 మందిని సస్పెండు చేసామని అన్నారు. ఒక్క చిత్తూరు జిల్లాలో 70 మందికి పైన సస్పెండు చేసారు. ఇది తప్పుడియులు, తప్పుడియులనే పార్టీ పరంగా జరుగుతున్నది. తప్పుడియులమీద చర్యతీసుకోవాలని చెబుతున్నారు. అడ్వాన్సులు తీసుకొని ఖర్చుపెట్టమని చెప్పడంలో డిస్క్రిషను ఉపయోగిస్తున్నారు. తప్పుడియుడైతే నీవు ఎక్కడ డ్రాచేసావు అని సస్పెండు చేస్తున్నారు. దీనికి ఒక పద్ధతి ఏమైనా అవలంభిస్తారా? లేకపోతే పార్టీ పరంగా చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- గౌరవసభ్యులు చేసిన ఆరోపణ వాస్తవం కాదు. చిత్తూరు జిల్లాకు సంబంధించి 7 కేసులు విచారణచేసి యాక్షను తీసుకోవడం జరిగింది. గౌరవసభ్యులు 70 అని చెబుతున్నారు, అవి వాస్తవం కాదు. వేరే పార్టీలవారి మీద ఏమాత్రం కక్ష సాధింపు చర్యతీసుకోవడం లేదు.

## వ్యవసాయ ధరల నిర్ణయ సంఘం

51-

*248-సర్వశ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు), జి. ముద్దుకృష్ణమనాయుడు:- వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ ధరల నిర్ణయ సంఘాన్ని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికేదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) అయినచో, ఎప్పుడు?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):-

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- 1985లో ఈ ప్రశ్న వచ్చినప్పుడు అప్పటి ... ప్రభుత్వం పరిశీలనలో ఉంది అని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర ఉ. ఇప్పించేందుకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:- తమరు పేపర్లలో చూసే ఉంటారు - రైతులు వారు పండించిన పంటలకు ధరలు వారె నిర్ణయిస్తే కొనేవాడు ఉండడు. ఈ ధరలు నిర్ణయించేంది కేంద్ర ప్రభుత్వం. వారి బడ్జెటులో వ్యవసాయదారులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించడానికి కొత్త పరిణామాలు తీసుకుని నిర్ణయించే పద్ధతి మారుస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు గిట్టుబాటు ధరలు నిర్ణయించవలసిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెస్తున్నది. రాష్ట్రంలో కమిటీ వేసినందువల్ల ప్రయోజనం ఏమీ ఉండదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:- వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు నిర్ణయించే బాధ్యత, హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఉందని చెప్పారు. వారితో ఏకీభవించడానికి అభ్యంతరం లేదు. నిర్ణయించిన రేట్లకు కూడా మార్కెటు లేనప్పుడు అది కూడా మా చేతిలో ఏమీ లేదనడం సరైనది కాదు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఉంది - అది మార్కెటులో ప్రవేశించి కొనుగోలు చేయడంలో మీకు అభ్యంతరం ఏమిటి? దీనిపై చర్యతీసుకుంటారా? ఉన్న రేటుకు కూడా కొనేవారులేని సందర్భంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కొన్ని జిల్లా కేంద్రాలలో మార్కెటులో ప్రవేశించి కొనుగోలు చేయడంలో ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:- ఇది వ్యవసాయ ధరల కమిటీకి సంబంధించిన ప్రశ్న - వారు చెప్పింది డిస్ట్రెస్ సేల్ విషయం. ప్రొక్యూర్ చేయడానికి ఎఫ్.సి.ఐ. ఒక్కదానికే అధికారం ఉంది. వారు ధాన్యం కొంటున్నారు. కొన్ని చోట్ల ప్రొక్యూర్‌మెంట్ ధర తక్కువ ఉంది. ఎఫ్.సి.ఐ. మార్కెటులోకి వస్తున్నది. రైస్‌ఫెడ్ కూడా ధాన్యం కొంటోంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మన రాష్ట్రంలో కర్షక పరిషత్తు ఏర్పాటు చేశారు. దాని ఉద్దేశం రైతులు వారే ధర నిర్ణయించాలని. కర్షక పరిషత్తుచేసే పని ఎంత ధర ఉండాలనేది నిర్ణయించటం. మంత్రి దీనికి ఏమి చెప్తారు?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:- కర్షక పరిషత్తు ధరలు నిర్ణయించింది నేను ఎక్కడ చూడలేదు. బహుశా చంద్రబాబునాయుడుగారికి తెలిసి ఉండవచ్చు. కర్షక పరిషత్తులో భాగమే రైస్‌ఫెడ్ - రైస్‌ఫెడ్ కొంటున్నది.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):- వ్యవసాయదారుల ఉత్పత్తుల ధరలు నిర్ణయించే విషయం కేంద్ర ప్రభుత్వానిది, రాష్ట్ర ప్రభుత్వానిది కాదని

చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం [illegible] కేంద్ర ప్రభుత్వానికి [illegible] ప్రతిపాదనలు చేశారా? రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ప్రతి పంటకు ఇక్కడి పరిస్థితు[illegible] ధర నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాము.

పౌర సరఫరాల శాఖ స్వాధీనం చేసుకున్న నిల్వల విలువ

53-

*1016-సర్వశ్రీ సి. నరసింహారెడ్డి, పి. అశోక్ గజపతిరాజు, యస్. వెంకట బాబునాయుడు:-పౌర సరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో మార్చి 1989 నుండి మార్చి 1990 వరకు పౌర సరఫరాల శాఖయొక్క నిఘా విభాగం స్వాధీనం చేసుకున్న నిల్వల పరిమాణం మరియు విలువ ఎంత;

(ఆ) నిల్వల రిజిష్టరు నిర్వహణలోని వ్యత్యాసాల వలన స్వాధీనం చేసుకున్న నిల్వల పరిమాణం మరియు విలువ ఎంత;

(ఇ) దొంగ రవాణా చేస్తుండగా సరిహద్దు చెక్-పోస్టుల వద్ద స్వాధీనం చేసుకున్న నిల్వల పరిమాణం మరియు విలువ ఎంత;

(ఈ) వశపరచుకొన్న నిల్వల పరిమాణం మరియు విలువ ఎంత.

పౌర సరఫరాల శాఖమంత్రి (శ్రీ ఎం. పద్మనాభం):-

(అ) 1989 మార్చి నుండి 1990 మార్చి 3వ తేదీవరకు 1,[illegible] క్వింటాళ్ళ ఆహార ధాన్యాలను, 6,22,232 లీటర్ల పెట్రోలియం ఉత్పత్తులు (పెట్రోలు, డీసెలు, కిరసనాయిలు)ను 16,228 క్వింటాళ్ళ వంటనూనెలను 33,182 క్వింటాళ్ళ వంటనూనె గింజలను, 3536 క్వింటాళ్ళ [illegible] 45,030 బస్తాల ఎరువులను, 1,497 సంచుల సిమెంటును, 1,[illegible] (పూర్తి) గ్యాస్ సిలెండర్లను, 2,7[illegible]4 (ఖాళీ) గ్యాస్ సిలెండర్లను, [illegible] రెగ్యులేటర్లను, 163 నట్టిల్నెలం డ్రమ్ములను స్వాధీనం చేసుకోవడమైనది ఈ స్టాకుల విలువ రూ. 11,48,07,00/-లు.

(ఆ) స్టాకు రిజిస్టర్ల నిర్వహణలో అవకతవకల కారణంగా 1989 మార్చి నుండి 1990 మార్చి 13వ తేదీవరకు 1,14,663 క్వింటాళ్ళ

ఆహారం ధాన్యాలను, 16,789 క్వింటాళ్ల వంటనూనెలను, 14,449 క్వింటాళ్ల వంటనూనె గింజలను 18,614 క్వింటాళ్ల తదితర ఆహార ధాన్యాలను, 1,951 క్వింటాళ్ల చెక్కెరను, 2,52,882 లీటర్ల పెట్రోలియం ఉత్పత్తుల (కిరోసిను, పెట్రోలు, డీసెలు)ను 34,923 బస్తాల ఎరువులను, 389 బస్తాల సిమెంటును, 1,381 (పూర్తి) గ్యాసు సిలెండర్లను, 740 (ఖాళీ) సిలెండర్లను, 272 రెగ్యులేటర్లను, 5 వాహనాలను స్వాధీనం చేసుకోవడమైంది. ఈ స్టాకుల విలువ రూ. 8,13,59,507/-లు.

(ఇ) అవసర సరుకులను దొంగరవాణా చేస్తుండగా సరిహద్దు చెక్ పోస్టులలో 1989 మార్చి నుండి 1990 మార్చి 13వ, తేదీవరకు 9,835 క్వింటాళ్ల ఆహార ధాన్యాలను, 1078 క్వింటాళ్ల వంటనూనెలను, 197 క్వింటాళ్ల వంటనూనె గింజలను, 31 క్వింటాళ్ల చెక్కెరను, 268 క్వింటాళ్ల తదితర ఆహార ధాన్యాలను, 320 లీటర్ల పెట్రోలియం ఉత్పత్తుల (కిరోసిను, పెట్రోలు, డీసెలు)ను, 44 (పూర్తి) గ్యాస్ సిలెండర్లను, 70 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ స్టాకుల విలువ రూ. 2,14,97,259/-.

(ఈ) 1989 మార్చినుండి 1990 మార్చి 13వ తేదీవరకు 5,808 క్వింటాళ్ల ఆహారధాన్యాలను, 177 క్వింటాళ్ల వంటనూనెలను, 238 క్వింటాళ్ల వంటనూనె గింజలను, 19 క్వింటాళ్ల చెక్కెరను, 1202 క్వింటాళ్ల తదితర ఆహారధాన్యాలను, 26,735 లీటర్ల పెట్రోలియం ఉత్పత్తుల (పెట్రోలు, డీసెలు, కిరసనాయిలు)ను, 182 బస్తాల ఎరువులను స్వాధీనం చేసుకోవడమయింది. ఈ స్టాకుల విలువ రూ. 61,58,179/లు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇదంతా సెంట్రల్ యాక్టు క్రింద చేస్తారు. ఏ యాక్టు అయినా ప్రజలకు ప్రయోజనం కలిగించాలి - పీడించకూడదు. ఇది కేవలం పీడించడానికి చేస్తున్నారు. రాష్ట్రంలో చాలా ఇబ్బంది కలిగిన విషయం కాబట్టి ముఖ్యమంత్రిగారు వినాలని కోరుతున్నాము. మాకు అందించిన రిపోర్టులో చూస్తే - స్టాకు రిజిస్టర్లు సరిగ్గా లేనందున రూ. 8,13,50,507ల విలువగల సరుకు పట్టుకున్నారు. వారిని జైలు పాలుచేశారు. బెయిల్‌కు కూడా అవకాశం లేకుండా చేశారు - చాలా గొప్ప వారిని, పెద్ద మనుషులను. దొంగతనంచేసి రాష్ట్రం నుంచి దాటవేసిన సరుకు విలువ కేవలం రూ. 2,14,97,259 మాత్రమే ఉంది.

9.30 ఉ. రూ. 8 కోట్లు ఏమీ చేయకుండా దానిని ఉన్న చోటనే పట్టుకుంటే దొంగతనంగా తీసుకొనిపోయే సరుకులో 4వ భాగం కూడాలేదు. వీటి అన్నిటికి

తోడు జొన్నలు, కందులు కొర్రలు, ఉలవలు, రాగులు యివన్నీ కూడా సీజ్ చేశారు· కేవలం యీ విజిలెన్స్ సెల్‌వారు డబ్బు సంపాదించడానికే యిదంతా చేస్తున్నారు· కాని ఏవరికో లాభం చేయాలనే ఉద్దేశ్యం లేదు· ఎవరయితే మామూలు యిస్తారో డబ్బులు యిస్తారో వారి దుకాణాని చెక్ చేయడానికి పోరు, స్టాక్ వెరిఫై చేయరు, రిజిష్టరు చూడరు, యెవరినీ పట్టుకోరు· ఎవరయినా దుకాణాలు సక్రమంగా నడుపుకుంటూ మామూలు యెందుకు యివ్వాలని అంటారో ఆ దుకాణాన్ని చెక్ చేయడానికి పోయి స్టాక్ యెక్కువ తక్కువలు ఉన్నాయని ఆ సరుకు మొత్తాన్ని సీజ్ చేస్తున్నారు· ఇది చాలా అన్యాయం· మన రాష్ట్ర ప్రభుత్వం యీ యాక్ట్‌ను అమలు చేయడంలో సక్రమంగా వ్యవహరిస్తుందా అని అడుగుతున్నాను· అదేవిధంగా మన చుట్టు ప్రక్కల యితర రాష్ట్రాలు కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, తమిళనాడు యివన్నీ ఉన్నాయి· అక్కడ యీ విధానం లేదు· అక్కడ యీ విధానం యెందుకు లేదు? మన రాష్ట్రంలో యెందుకు అవలంభిస్తున్నారు?

–

శ్రీ ఎం· పద్మనాభం:– ఇది సెంట్రల్ యాక్ట్ అని గౌరవసభ్యులు చెప్పారు· ఈ యాక్టును అమలు చేయడంలో మన రాష్ట్రం మొట్టమొదటిది· ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం యెక్కువ దాడులు చేయడం జరిగింది· నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 1988 లో 1382 కేసులు, రెయిడ్ చేస్తే రూ· 16 కోట్ల 80 లక్షలు విలువ గల సరుకు సీజ్ చేయడం జరిగింది· అట్లాగే తమిళనాడులో 8,698 కేసులు, రేయిడ్ చేస్తే, రూ· 1 కోటి 71 లక్షలు విలువ గల సరుకులు సీజ్ చేయడం జరిగింది· ఒరిస్సాలో 8021 కేసులు అయితే రూ· 7 లక్షల 16 వేలు విలువ గల సరుకులు సీజ్ చేయడం జరిగింది· కేరళలో అయితే 4,859 కేసులకు రూ· 2 లక్షల 43 వేలు విలువ గల సరుకులను సీజ్ చేయడం జరిగింది· అట్లాగే కర్నాటకలో 2,645 కేసులు అయితే రూ· 27 లక్షలు విలువ గల సరుకులు సీజ్ చేయడం జరిగింది· మహారాష్ట్రలో 515 కేసులకు రూ· 55 లక్షల విలువగల సరుకు సీజ్‌చేయడం జరిగింది· 1989లో ఆంధ్రప్రదేశ్‌లో 1545 కేసులు అయితే రూ· 19 కోట్లు 20 లక్షలు విలువ గల సరుకు సీజ్ చేయడం జరిగింది· తమిళనాడులో 6,773 కేసులు రిజిష్టరు చేస్తే రూ· 2 కోట్ల 25 లక్షలు విలవ గల సరుకు సీజ్ చేయడం జరిగింది· ఒరిస్సాలో 408 కేసులకు రూ· 10 లక్షల 42 వేలు ఆస్తులు సీజ్ చేయడం జరిగింది· కేరళలో 1125 కేసులకు రూ· 87 వేలు విలువ గల సరుకులు సీజ్ చేయడం జరిగింది· కర్నాటకలో 4,578 కేసులు అయితే రూ· 86 లక్షలు విలువగల

సరుకులు సీజ్ చేయడం జరిగింది. మహారాష్ట్రలో 439 కేసులకు రూ. 1 కోటి 86 లక్షలు విలువగల సరుకులు సీజ్ చేయడం జరిగింది. యీ విషయంలో గౌరవ సభ్యులు చెప్పిన దానికి రాష్ట్రంలో యీ చట్టాన్ని అమలు చేయడంలో ముందంజ వేస్తుంది. ఈ విజిలెన్స్ డిపార్టుమెంటు వారు దాడులు చేస్తే దాడులు చేసినారంటారు. దాడులు చేయకపోతే చేయలేదు అంటారు. డబ్బు ఉన్నవారికి యీ పార్టీ లోబడి ఉందనే విమర్శ రాక తప్పదు. ఈ విషయం ముఖ్యమంత్రిగారి సమక్షంలో ప్రతిపక్ష నాయకులతో సమావేశం యేర్పాటు చేసి అందులో వారు సూచనలు యిస్తే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం యీ విజిలెన్స్ డిపార్టుమెంటు యీ యాక్టును అమలు చేయాలా? వద్దా? అనేది వారు కూడా సలహా యిస్తే ఆ సలహా ప్రకారం చేయడం బాగుంటుందేమోనని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మంత్రిగారు ముఖ్యమంత్రిగారి అధ్వర్యంలో ఫ్లోర్ లీడర్స్‌తో ఒక సమావేశాన్ని యేర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారా అడుగుతున్నాను. మంత్రిగారే చెప్పారు యీ సమావేశం యేర్పాటు చేస్తామని. ఇది చేస్తే అక్కడనే మాట్లాడ వచ్చును.

శ్రీ ఎం. పద్మనాభం:- అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చి తొందరలోనే దానికి తేదీ ఫిక్స్ చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ఒక క్లారిఫికేషను కావాలి. చాలా రోజులు నుంచి ఒక కన్‌ఫ్యూజన్ ఉంది. ఒక రైతు ఒక జిల్లాలో పండించిన ధాన్యం ఉదాహరణకు కర్నూలు జిల్లాలో రైస్ పండిస్తే అది కరువు జిల్లా అయిన మెదక్ జిల్లాలో అమ్ముకునే అధికారం ఉంది చట్టం ప్రకారం, కాని రైతులు ఒక జిల్లా నుంచి తాము పండించిన ధాన్యాన్ని యింకొక జిల్లాకు రవాణా చేస్తున్నప్పుడు ధర కావాలనే ఉద్దేశ్యంతో ఆ విధంగా రవాణా చేసుకోవడం సహజం, ఆ విధంగా చేసుకున్నప్పుడు కృత్రిమంగా చెక్‌పోస్టులు పెట్టి వారి మీద కేసులు ఫైల్ చేస్తున్నారు. చాలామంది జాయింట్ కలక్టర్ల ముందు యీ విధంగా ఉన్న కేసులు పెండింగులో ఉన్నాయి. ఇటువంటి ఆంక్షలు ఉన్నాయా? లేనిచో రైతులకు సహాయం చేయడానికి కలక్టర్లకు యినస్ట్రక్షన్స్ జారీ చేస్తారా?

శ్రీ ఎం. పద్మనాభం:- ముఖ్యమంత్రిగారి సమావేశంలో యీ విషయాలు డిస్కస్ చేస్తారని వారికి తెలియజేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there is a general feeling that those who are actually doing these frauds, outside and in the State are going scot-free; while whose who are not connected, they are being arrested. That is one aspect. Sir, another aspect is, the Government cases are least defended in the Courts. The Hon'ble Minister has mentioned about the registered cases, but how many have been convicted among those cases? By this, we will know as to how the Government is functioning. How many cases have been registered and how many convicted in the courts? That is what the Hon'ble Minister should tell us Sir.

మిస్టర్ స్పీకర్:-రిజిష్టరయిన కేసులు అంటే శిక్షపడిన కేసులు ఎన్ని?

శ్రీ ఎం. పద్మనాభం:- 1989 మార్చి నుంచి 1990 మార్చి వరకు రిజిష్టరయిన కేసులు 1623. అరెస్టులు 1359. శిక్షలు పడినవి 1988లో 2 కేసులు. 1989లో 5 కేసులు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is clear case of harassment.

శ్రీ ఎం. పద్మనాభం:- జుడీషియల్ కోర్టులో 1988లో 69 కేసులు పెండింగు ఉన్నాయి. 1989లో 48 కేసులు పెండింగు ఉన్నాయి. శిక్ష పడినవి 1988లో 2 కేసులు. 1989లో 5 కేసులు.

డా. వి. శివరామకృష్ణారావు (బద్వేల్):- ఈ రిజిష్టరయిన కేసులు దాదాపు 4,5 సంవత్సరముల నుంచి వీటికి ఒక పర్యవసానం లేకుండా ఎక్కువ నిల్వలు గవర్నమెంటు స్వాధీనం చేసుకుని వీటిమీద యే రకమైన శిక్షలుకాని ఎంక్వయిరీకాని జరిపే పరిస్థితులు లేవు. దాదాపు నా కడప జిల్లాలో ఒక బ్రిక్ పామోలిన్ అయిల్‌ను పట్టుకున్న సందర్భంలో కేసులు మాత్రం రిజిష్టరు చేయబడినాయి కాని దాని మీద చర్యతీసుకోలేదు. ఇటువంటి వాటి మీద యే చర్యతీసుకుంటారు?

శ్రీ ఎం. పద్మనాభం:- పెండింగులో ఉన్న కేసులు త్వరితంగా డిస్పోజ్ చేయమని ఆదేశాలు యివ్వడం జరుగుతుంది.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- 2 సంవత్సరముల క్రిందట కరీం నగర్‌లో యీ పామెలిన్ అయిల్‌ను పట్టుకున్న సందర్భంలో కొన్ని కేసులు

విధించడం జరిగింది. కేసులు విధించబడిన వారిపైన శిక్షవిధించడం జరిగిందా? లేక వారిని శిక్షవిధించకుండా వదిలివేయడం జరిగిందా? నిన్ననే పెట్రోలు ధరలు పెరిగినట్లు కేంద్రం బడ్జెటులో సూచించగానే యిక్కడ పెట్రోలు ధర పెంచి దానిని పెట్టుబడిదారులు వసూలు చేస్తున్నారు. దానిపైన యే చర్యతీసుకుంటారు.

శ్రీ ఎం. పద్మనాభం:– కరీంనగర్‌కు సంబంధించి కేసులు వివరాలు నా దగ్గరలేవు. రెండవది పెట్రోలుధర విషయం చెప్పడం జరిగింది. రాత్రి పత్రికా విలేఖరులు నాకు ఫోనుచేసి పెట్రోలు బంకుల వారు పెట్రోలు సప్లయి చేయడంలేదని వెంటనే చర్యతీసుకోవాలని అన్నారు. అప్పుడు మా విజిలెన్స్ అధికారులతో మాట్లాడి 4 బ్యాచ్‌లుగా వెళ్ళి టౌన్‌లో రాత్రి 12 గంటలలోపల పెట్రోలు సప్లయి చేయించే ఏర్పాటు చేయడం జరిగింది. ఎటువంటి ఫిర్యాదులు లేవు అని మనవిచేస్తున్నాను.

**టి.టి.డి.కి. కూరగాయలు సరఫరా చేయుటకు కాంట్రాక్టర్లు**

54–

*202– సర్వశ్రీ ఎం. రామిరెడ్డి (తిరుపతి), పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్), శ్రీమతి జీ. కుతూహలమ్మ:– దేవాదాయ శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రస్తుతం టి.టి.డి.కి కూరగాయలు మరియు యితర అవసర మైన వాటిని సరఫరా చేయుచున్న కాంట్రాక్టర్ల పేర్లేవి;

(ఆ) సంవత్సరానికి కూరగాయల నిమిత్తం టి.టి.డి. ఎంత ఖర్చు చేస్తున్నది;

(ఇ) ఇప్పుడున్న కొనుగోళ్ల పద్ధతిని సవరించుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

దేవాదాయ శాఖమాత్యులు (శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి):–

(అ)

| కాంట్రాక్టరు పేరు | సరుకులు |
| --- | --- |
| 1. ఆదర్శ వ్యవసాయ క్షేత్రం, నారవారపల్లి. | కూరగాయలు. |
| 2. పి. నారాయణమ్మ. | తమలపాకులు. |
| 3. యన్. చంద్రయ్య. | పూలకుండీలు. |

4 యం వెంకటరమణయ్య మెండు/లంగు నాయుడు
5 పి జయరమణయ్య గూడూ
6 డి చిన్నప్పరెడ్డి. ఎప్పాలు

(అ) 1988-1989వ సంవత్సరములో సుమారు ... లక్ష... రూపాయలు

(ఇ) లేదండి.

శ్రీ యం రామిరెడ్డి.- అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం కూరగాయల కొనుగోలు విషయంలో ఈ ...లో లేదు ... ... పార్టీలో - *** Mr. Chandra Babu Naidu.

Sri N. Chandra Babu Naidu (Kuppam):- Sir, I take strong objection.

Mr. Speaker:- Mr. Rami Reddy, you put the question.

(Interruptions)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- రెండు వైపుల ఉంటారు. ఈ విషయం యిక్కడ అప్రస్తుతం Why those comments

Mr. Speaker:- You please confine to your question please.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు.- దయచేసి ఈ ... ... క్స్పంజ్ చేయండి.

మిష్టర్ స్పీకర్:- యస్.

శ్రీ యం. రామిరెడ్డి.- నారవారిపల్లి ఆదర్శ వ్యవసాయి క్షేత్రం కర్షక పరిషత్తు సొసైటీ ద్వారా పెట్టి తిరుమల-తిరుపతి దేవస్థానానికి కూరగాయలు టెండర్సు లేకుండా సప్లయి చేస్తున్న మాట నిజమేనా? మూడు లక్షల రూపాయలు కర్షక పరిషత్తు మిస్‌ఎప్రోప్రియేషను చేయడం జరిగింది

*** Expunged by order of the Chair.

ఆ డబ్బులు ఎక్కడకు పోయాయో తెలియదు. దాని గురించి మంత్రిగారు ఈ సభలో ఆన్సరు చేయాలి.

శ్రీ యం. రవీంద్రనాథ్‌చౌదరి:– ఫ్రాడ్ జరిగితే ఎంక్వైరీ జరుగుతంది. లోయస్ట్ టెండరు ద్వారా కన్‌ఫర్మ్ చేసి అక్కడ సప్లయి చేయడం జరుగు తున్నది. కావాలంటే ఎంక్వైరీ చేస్తారు.

శ్రీ యం. రామిరెడ్డి:– టెండర్లు పిలవకుండా కూరగాయలు కొంటు న్నారు.

శ్రీ యం. రవీంద్రనాథ్‌చౌదరి:– నేను చూశాను. టెండర్ల విషయంలో లోయస్ట్ టెండర్లు రూ. 44–71 లు రూ. 44–59 లు టెండర్ల ద్వారా కన్‌ఫర్మ్ చెయడం జరిగింది.

(Interruptions by Sri N. Chandrababu Naidu.)

Mr. Speaker:- Mr. Naidu, I conceded your request. The Minister denied. Please co-operate and please obey the Chair.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– ఈ ప్రశ్నకు సంబంధించి ఒక చిన్న సప్లిమెంటరీ వేస్తాను.

మిస్టర్ స్పీకర్:– మీ పేరు తీసేస్తారు. కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– ప్రశ్నకు సంబంధించిన సప్లిమెంటరీ వేస్తున్నాను. దయచేసి అనుమతించండి. నారవారిపల్లిలో రైతులు ఆదర్శ కోఆపరేటివ్ సొసైటీ పెట్టుకుని టెండర్ల ద్వారా టి.టి.డి.కి కూరగాయలు సప్లయి చేయడం జరిగింది. అక్కడ అధికారులు హెరాస్‌మెంట్ చేస్తున్నారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– ఆ సొసైటీకి నష్టములు వస్తున్నవి. కో అప్‌రేటివ్ ఆర్గనైజేషనుకు 10 పర్సంటు గాని, 15 పర్సంటు గాని ఎక్స్‌ట్రా పేమెంటు చేయమని కోరినారు. ఆ కోరిక కన్సిడరు చేస్తారా?

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి:– 11066 రూపాయలు లాస్ వచ్చినది. 15 పర్సంటు ఎన్‌హాన్స్ చేయమని కోఆపరేటివ్ సొసైటీ కోరితే బోర్డువారు 10 పర్సంటు ఎన్‌హాన్స్ చేశారు.

## కర్నూలుజిల్లా, అహోబిల క్షేత్రంయొక్క ఆస్తులు

55–

*912–సర్వశ్రీ కర్రా సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల), కె. నాగిరెడ్డి (ధర్మవరం):– దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) కర్నూలు జిల్లాలోని అహోబిల క్షేత్రం వ్యవహారాలను, ఆర్థిక వనరులను కుంభకోణంలోని మఠాధిపతులు అదుపుచేస్తున్న మాట వాస్తవ మేనా;

(ఆ) సదరు మఠం అహోబిలంలోని అపారమైన బంగారు నిధులను తమిళనాడుకు తరలించుచున్న విషయం కూడా వాస్తవమేనా; అయినచో, బంగారాన్ని తిరిగి వెనకకు తెచ్చుటకు తీసికొనదలచిన చర్య ఏమి?

దేవాదాయశాఖా మాత్యులు (శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి):–

(అ) లేదండీ.

(ఆ) లేదండీ.

శ్రీ కర్రా సుబ్బారెడ్డి:– కర్నూలు జిల్లాలోని అహోబిల క్షేత్రం వ్యవహారాలకు, ఆర్థిక వనరులకు సంబంధించినటువంటి ముఖ్యమైన ప్రశ్న యిది. మంత్రిగారు సమాధానం చెబుతూ మొదటి ప్రశ్నకు – కర్నూలు జిల్లాలోని అహోబిల క్షేత్రం వ్యవహారాలను, ఆర్థిక వనరులను కుంభకోణంలోని మఠాధిపతులు అదుపుచేస్తున్న మాట వాస్తవమేనా అని అడిగితే – లేదు అని చెప్పారు. రెండవ ప్రశ్న – సదరు మఠం అహోబిలంలోని అపారమైన బంగారు నిధులను తమిళనాడుకు తరలించుచున్న విషయం కూడా వాస్తవమేనా, అయినచో, బంగారాన్ని తిరిగి వెనుకకు తెచ్చుటకు తీసికొన దలచిన చర్య ఏమి; అని ప్రశ్నించితే మంత్రిగారు సమాధానంలో లేదు అని చెప్పారు. అహోబిల క్షేత్రం పరిపాలనా వ్యవహారాలు గవర్నమెంటుకు సంబంధించిన ఎండోమెంటు డిపార్టుమెంటు నడుపుతున్నదా? అట్లాగు నడుపు చున్నట్లయితే కమిటీ ఉందా? లేకపోతే కమిటీని వేస్తారా? ఆ మధ్యన

బెంగుళూరు నుంచి వచ్చి అహోబిలంలో అనేకమైన ధనరాసులు ఉన్నట్లు కనుగొని వాటిని తొలగించడానికి మఠాధిపతులు ప్రయత్నం చేస్తున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చినవి. ఇవి వాస్తవమేనా? ఆళ్ళగడ్డ ఏ.యస్.పి అక్కడ పటిష్టమైన బందోబస్తు చేయడం వలన అక్కడ ధనరాసులున్నట్లు నిర్ధారణ అయింది. ఆ విధముగా ధనరాసులున్నట్లయితే ఈ ప్రభుత్వము రాయలసీమ సర్వతోముఖాభివృద్ధికై ఎలాగు ఆర్థిక సహాయం చేయలేక పోతున్నది కాబట్టి దయచేసి ఈ ప్రభుత్వం అక్కడున్నటువంటి ధనరాసులను వెలికితీసి రాయలసీమ సర్వతోముఖాభివృద్ధికి ఖర్చుపెడతారా?

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి:– దేవస్థానానికి మేనేజర్లు ఉన్నారు. ఆస్తులు ఉన్నాయి. త్రవ్వకాలు విషయంలో కమిటీని వేసాము. ఆ కమిటీతో 6–3–1990వ తేదీనాడు కూర్చుని మాట్లాడినాము. మరల నిన్న కూర్చుని మాట్లాడినాము. వివరాలు రాలేదు. దాని గురించి ఆలోచిస్తాము.

## వ్యవసాయ రంగంలో అంగీకరించిన కెపాసిటీకి మైబడిన ఒక్కొక్క హెచ్.పి.కి విద్యుచ్ఛక్తి రేటు పెంపు

53–

*840–శ్రీ వి. శివరామ కృష్ణారావు:– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వ్యవసాయ రంగంలో అంగీకరించిన కెపాసిటీకి మైబడిన అదనపు విద్యుచ్ఛక్తి హెచ్.పి. ఒక్కంటికి 1,500 రూ.లు వసూలు చేయుటకు ఆదేశాలు జారీ చేయబడినవా;

(ఆ) ఈ పెంపుదల వ్యవసాయదారులకు అధిక భారం కాదా;

(ఇ) అయినచో, సదరు ఉత్తర్వును సమీక్షించి, దానిని రద్దు చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

ఆర్థిక విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు (శ్రీ కె. రోశయ్య):–

(అ) అవుననండీ. అనధికృతంగా పంపుసెట్టు హార్సు పవరును హెచ్చించిన వారికి, దానిని క్రమబద్ధీకరించటానికి అదనపు హార్సుపవరు ఒక్కింటికి రూ 1,500/–ల మొత్తాన్ని విధించడమయింది.

(అ) వ్యవసాయదారుల్లు వినియోగించుకున్న విద్యుచ్ఛక్తిని యూనిట్ల ప్రకారం లెక్కించి దాని ఆధారంగా విద్యుత్ మండలి చార్జీలు వసూలు చేయటం లేదు. అయితే సంవత్సరానికి హార్సుపవరు ఒక్కింటికి రూ. 50/-లు ఫ్లాటు రేటు చొప్పున చార్జీలు విధించటం జరుగుతున్నది. పంపుసెట్ల కెపాసిటీని హెచ్చించే ఎవరేని వ్యక్తి అనధికృతంగా విద్యుత్‌ను తీసుకోవటమే కాకుండా, నిర్దిష్టపరచిన టారిఫ్ రేట్ల ప్రకారం విద్యుత్ చార్జీలను చెల్లించనందుకు ఆయనను దోషిగా కూడ పరిగణించటం జరుగుతుంది. మండలికి తెలియపరచకుండా దీనిని చేసినందువల్ల పంపుసెట్లను బిగించిన ట్రాన్సుఫార్మర్లపై అదనపు భారంపడి అవి తరచుగా పనిచేయకపోవటం జరుగుతున్నది. ఇందువల్ల రాష్ట్ర విద్యుత్ మండలికి ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది.

(ఇ) ఈ విషయం మండలి పరిశీలనలో ఉంది.

డా. వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, మంత్రిగారు ఈ విషయం మండలి పరిశీలనలో ఉందని చెప్పారు. అందుకు సంతోషం. అయితే సంవత్సరానికి హార్సుపవరు ఒక్కింటికి 50 రూపాయలు ఫ్లాటు రేటు వసూలు చేస్తున్నాము, యూనిట్ రేటు ప్రకారం వసూలు చేయడం లేదని మంత్రిగారు చెప్పారు. అన్‌ఆథరైజ్డ్‌గా లోడు పెంచడంవలన ట్రాన్సుఫార్మర్సు తరచుగా పనిచేయకపోవడం జరుగుతున్నది అని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. వారికి తెలిసి – 5 హెచ్.పి. నుంచి ఏడున్నర హెచ్.పి., 10 హెచ్.పి.కో
15 హెచ్.పి.కో పెంచుకుంటామంటే డబ్బు వసూలు చేస్తున్నారు.... హార్సు 9.5
పవరుకు రూ. 1,500/-ల ప్రకారం వసూలు చేస్తున్నారు. కాని దొంగ ఇ.
తనంగా తీసుకునేవారి జోలికి పోలేకపోతున్నారు. దానివల్ల ఎక్కువగా ట్రాన్స్‌ఫార్మర్స్ మీద భారము పడుతున్నది. కావాలని అడిగినప్పుడు వారి మీద ఎక్కువ చార్జీచేసి, అనధికృతంగా పెట్టుకొన్న వారిపైన మనము ఎక్కువ చార్జీ వసూలు చేయలేకపోతున్నాము. అదే విధంగా హౌస్ సర్వీసు కన్‌స్ట్రక్షన్‌కు రూ. 350/-ల నుండి 750 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నాము. ఇవన్నీ పోయిన ప్రభుత్వములో రైతుల మీద పడిన అదనపు భారాలు. వీటిని తీసివేయాలంటే ఏవిధంగాగా రైతులకు హామీ ఇస్తూ, వారి ప్రయోజనాలను కాపాడుతామని ఒకవైపు చెబుతూనే మరల ఈ ప్రభుత్వము హార్స్‌పవరుకు రూ. 1500/-ల ప్రకారం మన ప్రభుత్వమే వసూలుచేస్తే, అది చాలా విడ్డూరంగా ఉంటుంది కాబట్టి, ఏవిధంగానైనా ఈ సమస్యను.....

(బెల్)

ఇది ఏరకంగానైనా తీసివేయవలసిన అవసరం ఉంది. ఏ రకంగా తీసి వేయడానికి ప్రభుత్వము ముందు ప్రపోజల్స్ ఉన్నాయా? ఎప్పటిలోగా తీసి వేస్తారు? ఏరకంగా తీసివేస్తారు?

శ్రీ కె. రోశయ్య:– వారు చెప్పినట్లుగా, వాటిల్లో చాలావరకు యదార్థమే ఉంది. వర్గీకరణ చేయడంలో మొదటి రకం వర్గీయులు అసలు పర్మిషన్ లేకుండానే, బోర్డుకు తెలియకుండానే, వారంతటవారే మోటార్సును పెట్టుకుని విద్యుత్‌ను చౌర్యము చేసుకొంటున్నారు. రెండవ రకంవారు ఏ ఐదు హార్స్‌పవర్‌కో పర్మిషన్ తీసుకొని నీటిని బయటకు లాగేదానికి శక్తి చాలనందువల్ల కావచ్చు, దాన్ని 10 హార్స్‌పవరక్కో 15 హార్స్‌పవర్‌కో సక్రమమైన పర్మిషన్ లేకుండా వారంతట వారే హెచ్చించుకుంటూ పోయే కాటాగరీ రెండవది. ఇక మూడవది ఏమంటే, నాకు ఇంత అదనంగా కావలెనని బోర్డుకు దరఖాస్తు పంపి, పర్మిషన్ పొంది. హెచ్చించుకుంటూ పోయే కాటగరీ. అందువల్ల ఈ వర్గీకరణలో బోర్డువారు చెబుతున్న మాట పర్మిషన్ లేకుండా వారంతటవారే విద్యుత్‌ను చౌర్యము చేసేవారు కానివ్వండి, పెంచుకుంటూ పోయేవారు కానివ్వండి, మన అంచనాలకు మించిన భారం ట్రాన్స్ ఫార్మర్స్‌మీద పడి, కాలిపోవడం, బోర్డుకు నష్టము రావడమే కాకుండా, రైతాంగానికి, ప్రజలకు అసౌకర్యము కలుగుతున్నది. దీన్ని ఆలోచించిన తరువాత, దీన్ని క్రమబద్ధీకరణ చేయడానికి, ఎవరయితే అనాథరైజ్డుగా ఎక్స్ట్రా పవర్ తీసుకొన్నారో, వారి విషయంలో హార్స్‌పవర్‌కు రూ. 1500లు కడితేనే క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పారు. మొదట 1989 డిసెంబరు ఆఖరు వరకు అని అన్నాము. తరువాత, 1990 మార్చి చివరకు అని గడువు ఇవ్వడం జరిగింది. ఇదీ ఉన్నటువంటి పరిస్థితి. బోర్డు దీనిని గురించి రైతుల పట్ల సానుభూతితోనే ఆలోచన చేస్తున్నది కానీ ఇంకా ఒక నిర్ణయానికి అంటూ రాలేదు.

## సికిందరాబాదు, గాంధీ ఆస్పత్రి శవాల గది అధ్వాన్న పరిస్థితిలో ఉండుట

57–

*645–సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), సిహెచ్. విద్యాసాగరరావు, టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), వి. జయపాల్ (పరకాల):– రోడ్లు, భవనముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సికింద్రాబాదు గాంధీ ఆస్పత్రిలోని శవాల గది నుండి వచ్చు భరించలేని దుర్వాసన వలన పరిసర ప్రాంతాలలోని ప్రజలు యిబ్బందిపడు తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ శవాల గదిలోని ఎయిర్‌కూలింగ్ యూనిట్, జనరేటర్లు చాలా కాలం నుండి పనిచేయకున్నను యింతవరకు వాటిని మరమ్మత్తు చేయని విషయం వాస్తవమేనా;

(ఇ) శవాల గదిలో డ్రైనేజి విధానం పూర్తిగా పాడైపోయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) దుర్వాసనను నివారించుటకు రసాయనములనుపయోగించని విషయం వాస్తవమేనా;

(ఉ) అయినచో, ఈ విషయంలో తీసికొన్న చర్యలేవి?

ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):–

(అ) కాదండీ.

(ఆ) కాదండీ, శవాలగదికి జనరేటరులేదు. అయితే ఎయిర్‌కూలింగ్ యూనిట్లు సంతృప్తికరంగానే పనిచేస్తుంది.

(ఇ) లేదండి, డ్రైనేజి బాగానే పనిచేస్తున్నది.

(ఈ) కుళ్ళిపోయిన శవాలను కోల్డ్‌స్టోరేజ్‌లో ఉంచడంవల్ల దుర్వాసన రావడం సహజమే. ఈ శవాలపై తదుపరి దర్యాప్తు కోసం వాటిని భద్రపరచి ఉంచినందున, కుళ్ళిపోయిన శవాలపైన రసాయనాలను వినియోగించకూడదు. అయితే ఫినాయిల్, డెటాల్, అయోడిన్ సోడావంటి అంటురోగ క్రిమినాశకాలను వాడి శవాలగదిని ఎల్లప్పుడు కడిగి శుభ్రపరుస్తూ ఉంటారు. ఈ అంటురోగ క్రిమినాశకాలతో ఈ గదిని రోజుకు మూడుసార్లు కడిగి శుభ్రపరుస్తు ఉంటారు.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఆర్. రవీంద్రనాథ్:– ఆరు నెలల క్రితము మేము హౌస్ కమిటీతో వెళ్ళినప్పుడుగాని, ఈ ప్రశ్న మేము వేసినప్పుడు గాని, మార్చురీ పరిస్థితి

ఛ్యాన్నంగా ఉంది మంత్రిగారు జవాబు ఇచ్చినప్పుడు అక్కడ ఎటువంటి పరిస్థితి ఉండో, ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంది. మార్చురీలో సరియైన కెపాసిటీ లేదనేది తెలుస్తున్నది. చాలావరకు శవాలను మార్చురీ బయట వేయడం జరుగుచున్నది. శవాలు కుళ్లిపోవడం, దారినపోయే వారికి ఫౌల్ స్మెల్ రావడం వానివల్ల ఎందరో బాధపడడం జరుగుచున్నది. మేము హౌస్ కమిటీ ద్వారా వెళ్లినప్పుడు ఈ దుస్థితిని మేము గ్రహించడం జరిగింది. కోల్డు స్టోరేజ్ సరిగ్గా పనిచేయడం లేదు. విద్యుత్ కట్ రావడంవల్ల గత సంవత్సరం ఎన్నో శవాలు కుళ్లి, అవి గుర్తుపట్టలేని స్థితిలో వాటిని బయట వేయడం, మునిసిపాలిటీవారు కూడా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నాయి. అప్పుడు మేము కోల్డు స్టోరేజికి, ప్రత్యేకంగా మార్చురీకి జనరేటర్ ఇవ్వాలని హౌస్ కమిటీ ద్వారా రెకమెండ్ చేయడం జరిగింది. కనుక ఈ మార్చురీ విషయంలో కెపాసిటీ పెంచి, జనరేటర్ ఏర్పాటు చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– 12 టన్నుల కోల్డు స్టోరేజి ప్లాంట్ గాంధీ ఆసుపత్రిలో ఉంది. ఇది 12 డెడ్ బాడీస్‌కు ఉపయోగ పడుతుంది. కానీ, 4 రాక్స్ మాత్రమే ఉన్నాయి, మిగిలిన 8 రాక్స్‌ను కొని అక్కడ ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేస్తాము. జనరేటర్ ఆసుపత్రి అంతటికి ఒకటే ఉంది. ఎమర్జెన్సీ వార్డునకు, థియేటరుకు మాత్రమే ఉంది. కోల్డు స్టోరేజి ప్లాంటుకు సంబంధించి జనరేటర్ లేదు. గౌరవ సభ్యుల సలహాను పరిశీలన చేయిస్తాను.

## విజయవాడలోని 'భవానీ దీవి'ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధిచేయుట

58–

*35–సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు, జి.ఎస్.ఎస్. శివాజీ, కె. విద్యాధరరావు (చింతలపూడి):– కార్మిక, ఉపాధి కల్పన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయవాడలోని 'భవానీ దీవి'ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందు గూర్చిన వివరములేవి?

పర్యాటక శాఖమంత్రి (జి. చిత్తరంజన్‌దాస్):–
(అ) అవునండీ.

(ఆ) విజయవాడవద్ద భవానీ ద్వీపాన్ని రూ. 8 19 కోట్ల ఖర్చుతో అభివృద్ధిపరచాలని ఉద్దేశించడమయింది (I) లంకను అభివృద్ధిపరచడం. (II) బెరం పార్కు లేదా ఒడ్డును అభివృద్ధిపరచడం, (III) నదిలో విహరించే సౌకర్యాలను దశలవారీగా అభివృద్ధిపరచడం ఇందులో చేరిస్తున్నాయి. మొదటిదశ అభివృద్ధి పనులను రూ. 3·65 కోట్ల వ్యయంతో అమలు పరచడం జరిగింది. సివిలు పనులకు, లంకను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దే పనులకు కూడ టెండర్లను తిరిగి పిలవడం జరుగుతున్నది. బెరం పార్కు సివిలు పనులు 60 శాతం వరకు పూర్తయ్యాయి. నీటిలో తేలియాడే స్టోర్ట్స్ డెక్ ఫ్యాబ్రికేషనును దాదాపుగా 37·60 లక్షల వ్యయంతో పూర్తిచేయడం జరిగింది. కూర్పుచేసి, ప్రారంభించడానికిగాను ప్రాజెక్టు స్థలం వద్దకు దానిని రవాణాచేయడం జరుగుతున్నది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అసలు మొదటిదశ కార్యక్రమాలు ఎపుడు ప్రారంభించారు? స్పెసిఫిక్‌గా ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? రెండవ దశకు సంబంధించి ఏ కార్యక్రమాలను అందులో చేర్చారు? రెండవ దశ ఎపుడు ప్రారంభిస్తారు? ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ సహకారముందా? ఉంటే, దాని వివరాలు తెలియజేస్తారా?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– ఈ పథకము మొత్తం రూ. 819 లక్షలలో ఉంది. దీనికి 160 లక్షల రూపాయలు స్టేట్ గవర్నమెంటుది. తక్కినది కేంద్ర ప్రభుత్వము భరిస్తుంది. మొదటి దశగా దాదాపు 360 లక్షలతో ప్రారంభించాము. ఇప్పటివరకు 58 లక్షల రూపాయలు ఖర్చుచేశాము. తరువాత దీనిలో దాదాపు 34 వేల రూపాయలు సివిల్ వర్క్సు చేయడానికి బిల్డింగ్సు కట్టడానికి టెండర్లు కాల్‌ఫార్ చేశాము. టెండరుదార్లు ఎవరూ ముందుకు రాలేదు. మరల పిలుస్తున్నాము. ఒక సంవత్సరం లోపల పూర్తి చేయబడుతుంది. తరువాత రెండవ దశ, 3వ దశ తీసుకోబడుతుంది.

## రవీంద్రభారతిలో నిధుల దుర్వినియోగం

59–

*879–సర్వశ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి, ఎం. ఓంకార్ డి. చినమల్లయ్య:– సాంఘిక సంక్షేమ, సాంస్కృతిక వ్యవహారాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదులోని రవీంద్రభారతిలో అధికారులచే నిధుల దుర్వినియోగం, పెద్ద ఎత్తున అధికార దురుపయోగంలకు సంబంధించి తీవ్ర ఆరోపణలు ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ కేసులను ఎ.సి.బి.కి అప్పగించినారా;

(ఇ) ఎ.సి.బి. తమ నివేదికను సమర్పించినదా; అయినచో, అందులో తేలిన అంశాల వివరములులేవి; అందుపై తీసికొన్న చర్యలేవి?

Minister for Social Welfare and Cultural Affairs (Dr. J. Geetha Reddy):-

(a&b) On receipt of certain allegations on the Pavindra Bharathi Affairs, the matter was entrusted to A.C.B.

(c) A.C.B., fixed responsibility on Technical-cum-Administrative Supervisor, Ravindra Bharathi alleging that he has committed irregularities in the matter of purchases and in maintenance of Cash Book, Stock Registers etc. Immediately the Technical-cum-Administrative Supervisor was placed under suspension on 30.7.88 pending enquiry into the allegations but the officer was re-instated into service in 9/89 based on the High Court orders. The Enquiry Officer was appointed to go into these allegations and Special Audit party of Local Fund Audit Department was also appointed to go into the Accounts of Ravindra Bharathi. Their reports have been received and the matter is under consideration by Director of Cultural Affairs.

10.00 ఉ. శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- దీనిలో లక్షలకొద్ది కుంభకోణం ఉంది. దీనిని పోస్టుపోన్ చేయండి.

శ్రీ ఎం. ఓంకార్:- ఇందులో డైరెక్టర్ ఆఫ్ లోకల్ ఫండు ఆడిట్, ముఖ్యమంత్రిగారి పేసీలో ఉన్నటువంటి సెక్రటరీ హోదాలో ఉన్న ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్, పెద్ద పొజిషన్‌లో ఉన్నవారు ఇందులో ఉన్నారు. ఇప్పుడా రిపోర్టుని క్రిందా మీద వేయడానికి కూడ చూస్తున్నారు. కాబట్టి దీనికి ఒక హౌసు కమిటీ వేయండి.

Dr. J. Geetha Reddy:- Mr. Speaker, Sir.....

మిస్టర్ స్పీకర్:- మీరు డిమాండ్సు సమయంలో చెప్పండి.

(Interruptions)

రవీంద్రభారతి విషయంలో పెద్ద ఎత్తున అపకతవకలు జరిగాయి అంటున్నారు· ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను· దీనికి హౌసు కమిటీ వేయడానికి అంగీకరిస్తారా?

డా· ఎం· చెన్నారెడ్డి:- ఆ విషయాలను సీనియర్ ఆఫీసరుతో ఎంక్వయిరీ చేయిస్తాను· ప్రతి చిన్న చిన్న విషయాలకి హౌసు కమిటీవేస్తే బాగుండదు·

శ్రీ ఎం· ఓంకార్:- దీనిలో సీనియర్ ఆఫీసర్లు ఇన్వాల్వ్ అయి ఉన్నారు· దీంట్లో ముఖ్యమంత్రిగారి పేసీలో ఉన్నవారు ఇన్వాల్వ్ అయి ఉన్నారు· దయచేసి హౌసు కమిటీకి ఒప్పుకోవాలి·

శ్రీ పి· నాగేశ్వరరావు:- మంత్రిగారు సరే అని అన్నారు· ముఖ్య మంత్రిగారు లేదు అంటే ఎట్లాగ?

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు సరే అని అనలేదు·

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- The Minister is new. The Chief Minister is present. You have drawn the attention of the Chief Minister and the Chief Minister has gone on record that he will appoint a Senior Officer.

Sri K. Vidyadhara Rao:- I don't deny that the attention of the Leader of the House was drawn. Meanwhile, a demand was made for a House Committee. Understanding the gravity of the situation, the Hon'ble Minister is gracious enough to accept a House Committee. The Hon'ble Chief Minister, pointing out to the Minister.....

Mr. Speaker:- I will ask the Minister.

Sri K. Vidyadhara Rao:- The Hon'ble Minister is gracious enough to concede for a House Committee. If the Leader of the House wants to withdraw, it is unfortunate.

శ్రీ పి· నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు మోర్ జనరస్ ఎనఫ్‌గా ఉండాలి· ముఖ్యమంత్రిగారు సరే అని అన్నారు· రికార్డు వెరిఫై చేయండి· మాకు ఏమీ అభ్యంతరంలేదు·

మిస్టర్ స్పీకర్:-ఫ్లోరు లీడరుగారు చెబుతారు. దయచేసి కూర్చోండి.

డా. ఎం. చెన్నారెడ్డి:- ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారు సరే అన్నారో లేదో నాకు తెలియలేదు గాని హౌసు కమిటీ యొక్క గౌరవాన్ని కాపాడాలి అంటే ప్రతిదానికి హౌసు కమిటీ పెట్టుకుంటే బాగుండదు. సీనియర్ ఆఫీసర్సుచేత విచారణ చేయిస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారు అన్నారు. మీరు దయచేసి వెరిఫై చేయించండి. లెట్ ఇట్ కమ్ అవుట్. హౌసు కమిటీ వేయడంవల్ల ఈ సభయొక్క హుందాతనం పెరుగుతుంది గాని పోదు.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు మీరు హౌసు కమిటీ వేయడానికి అంగీకరించారా?

Dr. J. Geetha Reddy:- I stood up and about to answer, and it was taken in the affirmative. I stand by what the Hon. Chief Minister has said.

డా. ఎం. చెన్నారెడ్డి:- మంత్రిగారు చెప్పినట్టు ఉంటే, ముఖ్య మంత్రిగా నేను చెప్పినది అంగీకరిస్తే బాగుంటుంది. ఎన్నోసార్లు నన్ను చెప్పమంటారు. చెప్పినది వినాలి.

Sri K. Vidyadhara Rao:-She has gone on record...

Mr. Speaker:- The Minister is new.

Sri K. Vidyadhara Rao:- When an allegation has been made on an officer and his personal staff, the Chief Minister has to concede for a House Committee. I am appealing to his good sense.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- గౌరవనీయ ముఖ్యమంత్రిగారు సీనియర్ ఆఫీసర్సుచేత ఎంక్వయిరీ చేయిస్తాము అంటున్నారు. సీనియర్ ఆఫీసర్సు దీనిలో ఇన్‌వాల్వు అయి ఉన్నప్పుడు ఒక సీనియర్ ఆఫీసరుని గురించి ఇంకో సీనియర్ ఆఫీసర్ విచారణ చేస్తే ఏమి వస్తుంది. హౌసు కమిటీవేస్తే హౌసుకి డిగ్నిటీ తగ్గుతుంది అనేది వాస్తవం కాదు. దయచేసి హౌసు కమిటీకి అంగీకరించండి. మిస్‌ఎప్రోప్రియేషన్ జరిగింది. ఒక సీనియర్ ఆఫీసరు ఇన్ వాల్వు అయి ఉన్నారు. కాబట్టి ఇంకో సీనియర్ ఆఫీసరు విచారణ చేయడంలో ఉపయోగము ఉండదు.

డా. ఎం. చెన్నారెడ్డి:- ఎస్.ఆర్. శర్మగాని, స్పైదులుగాని వారు మా పేసీ ఆఫీసుకి సంబంధంలేదు. నేను ప్రత్యేకంగా ఆఫీసర్ను కాపాడడానికి కాదు. హౌసు యొక్క కమిటీలను మనం ప్రత్యేకమైన వాటికి వాడుకుంటే బాగుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్:- ముఖ్యమంత్రిగారి పేసీలో ఉన్నటువంటి ఐ.ఎ.ఎస్. ఆఫీసరు ఇన్‌వాల్వు అయి ఉన్నారు. చచ్చిపోయిన స్పైదులు సమస్యకాదు.

(Interruptions)

(Sri K. Vidyadhara Rao, Sri N. Raghava Reddy, Sri Raghuma Reddy and some other rose from their seats simultaneously and tried to speak)

Mr. Speaker:- Please resume your seats. It will not go on record.

శ్రీ కె. విద్యాధరరావు:-గౌరవనీయ ముఖ్యమంత్రిగారు స్పైదులుగారు 10.10 అన్నారు. వారి కార్యదర్శి పరమహంసగారు కూడా ఇన్‌వాల్వ్ అయి ఉ. ఉన్నారు. It is we, who are making the allegation.

శ్రీ ఎమ్. ఓంకార్:- జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని చెప్పండి.

మిష్టర్ స్పీకర్:- మీరు మూడుసార్లు హౌస్ కమిటీ గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారు సీనియర్ ఆఫీసర్‌చేత ఎంక్వయిరీ చేయిస్తాము అన్నారు. Don't mention the names of officers here.

డాక్టర్ జె. గీతారెడ్డి:- ముఖ్యమంత్రిగారి ఆఫీసు నుంచి ఇందులో ఇన్‌వాల్వ్ అయినవారు ఎవరూ లేరు. Sri M.V.S. Prasad, former Secretary, Sri Saidulu, who is no more and P.R.K. Varma on whom there are allegations. Enquiry is going on and the Director will take action very quickly.

శ్రీ ఎం. ఓంకార్:- ముఖ్యమంత్రిగారు సీనియర్ ఆఫీసర్‌చేత ఎంక్వయిరీ చేయించడానికి ఒప్పుకున్నారు. దాని బదులు జుడీషియల్ ఎంక్వయిరీకి అంగీకరించమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. Let us do business.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- మీరు డైరెక్టు చేయవచ్చు.

శ్రీ ఎమ్. ఓంకార్:- జుడీషియల్ ఎంక్వయిరీకి అంగీకరించమనండి. ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారు.....

మిస్టర్ స్పీకర్:-ఓంకార్‌గారు ఇన్‌సిస్టు చేయవద్దు. Three times you asked the same thing. The answer has come. Resume your seat.

శ్రీ ఎమ్. ఓంకార్:- లేకపోతే క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- డిమాండ్స్ టైములో చెప్పండి.

## వక్ఫు ఆస్తుల సర్వే

60-

*458-సర్వశ్రీ టి. పురుషోత్తమరావు, ఎం. నరసింహారెడ్డి (శ్యాంపేట), జె. జనార్ధనరెడ్డి (మహబూబాబాద్), జి. చిన్నారెడ్డి (వనపర్తి), ఎస్ చంద్రశేఖర్ (పాలేర్):- వక్ఫులు మరియు ఉర్దూ అకాడమీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని వక్ఫ ఆస్తుల గూర్చి సర్వే ఏదైనా నిర్వహించబడిందా;

(ఆ) అయినచో, సంబంధంలేని వ్యక్తుల (మూడవ పార్టీ) అక్రమ స్వాధీనంలోనున్న ఆస్తుల విలువ ఎంత;

(ఇ) సదరు ఆస్తులను వెనుకకు తీసికోడానికి తీసికొన్న చర్య లేవి?

వక్ఫ్‌శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ జానీ) :-

(అ) అవునండీ.

(ఆ) సుమారు 88 కోట్ల 50 లక్షల రూపాయలు.

(ఇ) 102 కేసులు కోర్టులలోను, 1045 కేసులు భూ దురాక్రమణ కోర్టులలోను 1614 కేసులు జిల్లాలో కలెక్టర్ల ముందు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డువారిచే ఆస్తులు రాబట్టుటకు దాఖలు చేయబడినవి.

శ్రీ టి. పురషోత్తమరావు:- ఈ వక్ఫ్ సంస్థలు మొత్తం ఎన్ని ఉన్నాయి. మొత్తం ఆస్థుల విలువ ఎంత? ఈ వక్ఫ్ ఆస్థులను అక్రమంగా స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్న వారి పేర్ల వివరాల లిస్ట్ టేబుల్ మీద పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:- ఈ కేసుల వివరాల (సి) సమాధానంలో చెప్పాను. లిస్టుపెడతాము. వారు అడిగిన సంస్థలు మొత్తం రాష్ట్రములో 44 వేల సంస్థలు, 34,860 సంస్థలు సర్వే చేయబడినవి సర్వే కాని వంటివి 9,140. వాటి మొత్తం విలువ రూ. 1385 కోట్లు అని బోర్డు వారు అంచనా వేశారు. అందులో 1,33,209 ఎకరాల భూమి ఉంది. 3,033 భవనాల ఆస్థులు వక్ఫ్ బోర్డుకి ఉన్నాయి రాష్ట్రములో.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب - وقف بورڈ پر بحث کیلئے آدھا گھنٹہ کا وقت مختص کریں - کیونکہ وقف منسٹر صاحب نے اپنے جواب میں کہا کہ 80 کروڑ روپیہ کی پراپرٹی ہے اور ہزاروں ایکڑ زمین ہے اور کئی مقدمات چل رہے ہیں - اسلئے ضروری ہے کہ ان مسائل پر بحث کے لئے آدھا گھنٹہ کا وقت مقرر کریں -

مسٹر اسپیکر :- آپ اسکے لئے ایک نوٹس دیجئے -

శ్రీ టి. పురుషోత్తమరావు:- హాఫెనవర్ డిస్కషన్‌కి ఎలౌచేయండి.

Mr. Speaker:- Questions and answers are over.

## ప్రకటన

## ఉపసభాపతి ఎన్నిక

Mr. Speaker:- I have to make an announcement to the House about the Deputy Speaker's election under Rule (8) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

I first read to the House the names of the Members who have been duly nominated together with the names of the Proposers.

First Nomination: Sri A. Dharma Rao is the candidate and Sri M. Channa Reddy is the Proposer.

Sri A. Dharma Rao is the candidate and Sri K. Rosaiah is the Proposer.

Sri A. Dharma Rao is the candidate and Sri D.K. Samarasimha Reddy is the Proposer.

Sri A. Dharma Rao is the candidate and Sri K. Jagdish is the Proposer.

Sri A. Dharma Rao is the candidate and Sri K. Veera Reddy is the Proposer.

As Sri A. Dharma Rao has been duly nominated I declare Sri A. Dharma Rao to have been duly elected ..e Office of the Deputy Speaker.

I request the Legislative Affairs Minister to lead the Deputy Speaker to his seat.

(At this juncture, Sri D.K. Samarasimsha Reddy was leading the Hon'ble Deputy Speaker to his seat. Before resuming his seat the Hon'ble Deputy Speaker shook hands with the Floor Leaders. The Hon'ble Deputy Speaker called on the Hon'ble Speaker and shook hands with him.)

Mr. Speaker:- Whether the Hon'ble Chief Minister wants to say anything on the election of Sri A. Dharma Rao as the Deputy Speaker.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:- అధ్యక్షా, డెప్యూటీ స్పీకర్‌గారి ఎన్నికకు ఒకే ఒక నామినేషన్ వచ్చి ఏకగ్రీవంగా ఎన్నికోబడిన శ్రీ ఎ. ధర్మారావుగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వారు మన హౌస్‌లో బాగా అనుభవం కలిగిన పెద్దలు, అనేక సంవత్సరాల నుంచి అనేక పరిస్థితులను ఎదుర్కొని అనుభవం సంపాదించిన వారు. శ్రీ ఎ. ధర్మారావుగారు శాసనసభ గౌరవానికి, మీకు బాగా బలము కలగజేస్తూ హౌస్‌ను ప్రశాంతముగా నడిపేటట్లు చూస్తారని నేను సంపూర్ణముగా ఆశిస్తూ కేవలం

కాంగ్రెస్ పార్టీవారే కాకుండా మిగతా పార్టీల వారందరూ కూడా వారికి సహకారం అందజేస్తారని ఆశిస్తూ వారికి లీడర్ ఆఫ్ ది హవుస్‌గా మరొకసారి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:–అధ్యక్షా, శాసనసభకు ఉపాధ్యక్షులుగా 10.20 ఏకగ్రీవంగా ఎన్నికైన మిత్రులు ధర్మారావుగారిని నేను హృదయపూర్వకంగా ఉ. అభినందిస్తున్నాను. అందుకు సహకరించిన అన్ని ప్రతిపక్షాలకు సంబంధించిన నాయకులకు, శాసనసభ్యులకు కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మిత్రులు ధర్మారావుగారు, నేను ఇంతకు మునుపు అటువైపు ప్రతిపక్షంలో కూర్చున్నాం. అప్పుడు వారు తనకు న్యాయ శాస్త్రంలో ఉన్న అనుభవంతో, ప్రావీణ్యంతో ఎన్నో సమస్యలను అవలీలగా పరిష్కరించడంలో అకుంఠిత దీక్షతో వ్యవహరించారు. అప్పుడు మీరు అక్కడే ఉన్నారు. వారు ఎన్నో సందర్భాలలో ఉద్రేకతలకు లోనుకాకుండా, ఎవరు ఉద్రేకతలకు లోను అయినా వారి ఉద్రేకాలను చల్లబరుస్తూ ఆ రోజులలో చక్కగా కార్యక్రమాలను నిర్వహించడంలో మనందరితో కలిసి పనిచేశారు. వారు ఈరోజు ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికకావడం మీకు బలమైన శక్తిగా అండగా ఉంటారు. ఈ సభను గౌరవంగా, హుందాగా నిర్వహిస్తారనడంలో నాకు ఎలాంటి సందేహంలేదు. వారికి భగవంతుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తూ వారి టెన్యూర్ విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి మరొకమారు అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మిత్రులు ధర్మారావుగారు ఈనాడు ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నికకావడం మిక్కిలి సంతోషకరమైన విషయం. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వారితోపాటు కలిసి చదువుకొనే అవకాశం కలిగినవాడిని. నాటినుంచి నేటివరకు వారు ఏ స్థాయిలో ఉన్నా, ఏ కార్యక్రమాలు చేపట్టినా కలిసి పనిచేస్తూ వచ్చాం. అలాంటి ఒక ఆప్తమిత్రులు ఉపసభాపతిగా ఎన్నికకావడం నాకు సంతోషకరం. ధర్మారావుగారు న్యాయవాదిగా పనిచేసి బార్‌లో మంచి ప్రతిష్ఠ తెచ్చుకొన్నారు. అలాగే శాసనసభ్యులుకాకముందు కూడా ఆ ప్రాంతంలో అనేకమైన నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టి విద్యారంగంలో చాలా ప్రధానమైన పాత్ర నిర్వహించారు. అట్లాగే నన్నపనేని వెంకట్రావుగారితో కలిసి సహకారరంగంలో చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు పనిచేశారు. వారి మరణానంతరం ఫ్యాక్టరీ నిర్వహణ బాధ్యత ధర్మారావుగారు చేపట్టి చెరకు రైతుల సమస్యల

పరిష్కారానికి కృషిచేశారు· ఈనాడు ఆంధ్రదేశంలో చెరకు రైతుల సమస్యల మీద ఏదైనా మాట్లాడవలసివస్తే పెద్దలు బాగారెడ్డి తరువాత, ధర్మారావుగారే కొంచెం అథారిటీగా మాట్లాడతారనే పేరుకూడా తెచ్చుకొన్నారు· అలాంటి మిత్రులు 1985లో శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత 5 సంవత్సరాల కాలం శాసనసభలో జరిగిన చర్చలలో తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొని, స్వపక్షం, ప్రతిపక్షం అని కాకుండా సభ మొత్తం మీద గౌరవాన్ని పొందారు· ఇలాంటి వారు ఉపసభాపతి కావడం అంటే సభా నాయకులు, పెద్దలు చెన్నారెడ్డిగారు చెప్పినట్లు తమకు చాలా అండగా ఉంటారు· మీకు ఇబ్బందులు లేకుండా తోడుగా ఉండి మీకు బలాన్ని అందించగలుగుతారు· శ్రీ ధర్మారావుగారు తమరి అడుగుజాడలలో నడుస్తూ వారి బాధ్యతను నిర్వహించడంలో ఒక మంచి స్థాయిని నెలకొల్పుతారని ఆశిస్తూ, వారి పదవీ కాలం జయప్రదం కావాలని కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను·

(ఈ సందర్భంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు మాట్లాడేందుకు సభాపతి అనుమతించారు)

శ్రీ కె· విద్యాధరరావు:- లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మినిష్టరు తరువాత ప్రతిపక్ష నాయకులు మాట్లాడాలి· తరువాత మిగతా మంత్రివర్యులు మాట్లాడాలి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అది కరెక్టే కాని వారు క్లాస్‌మేట్స్ కాబట్టి వారికి అవకాశం ఇచ్చారు·

Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram):- Sir, generally, after the Minister for Legislative Affairs, opportunity has to be given to the opposition.

Mr. Speaker:- Yes. You speak.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we congratulate Mr. A. Dharma Rao on his unanimous election as the Deputy Speaker of the House. We all know him as very sound and active Member of our House. But, we regret to say one thing that unlike the election of the Speaker either the Leader of the House or the Legislative Affairs Minister took the initiative and consulted the Leaders of the Opposition. For some odd reason, that was not done. In

fact, we all know that in Parliament it is the Opposition, to which Mr. Shivraj Patil belongs, which has been given the chance of Deputy Speakership. We do not want to demand such a thing or post. That is why, we have not contested. We hope and sincerely prey to God that Mr. A. Dharma Rao, will attend to his duties in a just and appreciative manner.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, పెద్దలు ధర్మారావుగారు ఏకగ్రీవంగా ఉప సభాపతిగా ఎన్నికైనందుకు వారిని అభినందిస్తున్నాను. వారి కార్యక్రమ నిర్వహణలో స్వపక్ష, ప్రతిపక్ష భేదంలేకుండా అన్ని ఒడుదుడులను ఆత్మ స్థైర్యంతో ఎదుర్కొని అన్ని పక్షాలకు న్యాయం చేయడంలో కృతకృత్యులు అవుతారని కూడా ఆశిస్తున్నాను. ఈ విషయంలో ప్రతిపక్షాలను కన్సల్ట్ చేసి వుంటే మేము కూడా నామినేషన్ మీద సంతకాలు పెట్టి వుండేవాళ్ళం. మాకు ఏమీ అభ్యంతరంలేదు. పోటీచేయాలని కూడా లేదు. కాని కనీసం అలాంటి సాంప్రదాయాన్ని పాటించనందుకు నావిచారాన్ని తెలియజేస్తూ ధర్మారావుగారు తమ విధి నిర్వహణలో కృతకృత్యులు కావాలని ఆకాంక్షిస్తున్నాను.

శ్రీ బి. ఎంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఉప సభాపతిగా ప్రముఖ న్యాయవాది, సీనియర్ సభ్యులు అయిన అలపాటి ధర్మారావుగారు ఎన్నికైనందుకు వారిని మా పార్టీ తరపున అభినందిస్తున్నాను. గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు సభయొక్క హుందాతనాన్ని కాపాడడంలో, అయన విధి నిర్వహణలో కృతకృత్యులు కావాలనీ, ఆ రకంగా వ్యవహరిస్తారని ఆశిస్తూ, ఈ సందర్భంలో బాధాకరమైనప్పటికి ఒక విషయం చెప్పాలి. గౌరవ సభ్యులు చెప్పినట్లు స్పీకర్ విషయంలో ఏ పద్ధతి అవలంభించారో డిప్యూటీ స్పీకర్ విషయంలో కూడా అదే పద్ధతిని అనుసరించినట్లయితే ఎంతో బాగుండేది, హుందాతనంగా ఉండేది. మా పార్టీ తరపున ఇంకో విషయం కూడా చెప్పకతప్పదు. ఉప సభాపతి పదవిని ప్రతిపక్షాలకు ఇచ్చే సాంప్రదాయం ఉత్తమంగా వుండేది. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఆ విధంగా చేసింది. ఇక్కడ కూడా అలా చేసి వుంటే బాగుండేదని మా పార్టీ అభిప్రాయం. వారు ఎన్నిక కాబడినందుకు వారిని అభినందిస్తున్నాను. కాని ఎన్నిక విషయంలో నేను చెప్పిన పద్ధతి అనుసరించకపోవడం విచారకరమని మా పార్టీ తరపున చెపుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ఆలపాటి ధర్మారావుగారు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారిని అభినందిస్తున్నాను. గత శాసన సభలో వారితో మాకు 5 సంవత్సరాల అనుభవం ఉంది. ఎప్పుడైనాసరే వారు అనుబంధ ప్రశ్నలు వేయడానికి అవకాశం కోసం దాదాపు పోరాటం సలిపి అవకాశాన్ని సాధించుకొనేవారు. ఆ సందర్భాలను ఉప సభాపతిగా మరచి పోకూడదని మనవిచేస్తున్నాను. స్పీకర్‌గారితో పాటు వారికి అన్ని హక్కులు వున్నాయి. శాసనసభలో ఏ అంశంమీద అయినా మాట్లాడే హక్కు శాసన సభ్యులుగా మాకు వుంది. ఆ హక్కులను పరిరక్షించవలసిందిగా వారిని కోరుతున్నాను. ఇక సమరసింహారెడ్డిగారు కోరినట్లు వారికి ఆయురా రోగ్యాలు వుండాలి కాని ఐశ్వర్యాన్ని మాత్రం నేను కోరడంలేదు-ఎందుకంటే మొన్ననే వారు ఆస్తులను డిక్లేర్ చేశారు. వారు ఉప సభాపతిగా చాలా హుందాగా వుండాలని, ఖచ్చితంగా వారికి మేము సహకారాన్ని అందిస్తామని మా పార్టీ తరపున చెపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యాక్షా, ఆలపాటి ధర్మారావుగారు ఉప సభాపతిగా ఎన్నికైన సందర్భంలో నా తరపున, మా పార్టీ తరపున వారికి అభినందనలు తెలుపుతున్నాను. దానితోపాటు ఈ సందర్భంలో నా అభ్యంతరాన్ని కూడా తెలియజేయదలచుకొన్నాను. అదేమిటంటే ఇదివరలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి ఇచ్చే సాంప్రదాయాన్ని నెలకొల్పారు. ఇప్పుడు వారు ఆ సాంప్రదాయాన్ని ఎందుకు మరచిపోయారో నాకు అర్థం కావడంలేదు.

(అధికార పక్ష గౌ. సభ్యులనుంచి అంతరాయము)

శ్రీ కె. ప్రభాకరరావు:- మీరు ఏం చేశారు?

శ్రీ సి. నర్సిరెడ్డి:- నేను తెలుగుదేశం పార్టీకి చెందిన వాణ్ణి కాదు. కేంద్రంలో కాంగ్రెస్ వారికి ఇచ్చాము. అందుకే చెపుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I may be pardoned for interruption గౌరవ సభ్యులు చెప్పినట్లు ఉప సభాపతి పదవిని ప్రతిపక్షానికి ఇచ్చే సాంప్రదాయాన్ని డాక్టర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మొట్టమొదటిసారిగా నెలకొల్పిన మాట వాస్తవం. కాని తదుపరి ఏడు సంవత్సరాల కాలంలో మిత్రులు వారిచేత ఆ కార్యక్రమం చేయించలేకపోయారు. మొత్తానికి they have put it to an end

(అధికారపక్ష గౌ. సభ్యులనుంచి చప్పట్లు)

శ్రీ సి. నర్సిరెడ్డి:- అందుకే, కాంట్రొవర్సీ కానే కాదు నాకు 10-30 తెలుసు తెలుగుదేశం వారికి అనుభవం లేదు. ఆ విధంగా ప్రవర్తించారు ఉ. ఎంతో అనుభవం ఉన్నది-40 ఏళ్ల అనుభవం ఉన్నది కదా? దానికి కూడా వారి ఉదాహరణ తీసుకుని వ్యవహరిస్తే ఎట్లా? అది సమంజసము కాదు కదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నెక్స్టు టైము వారి పార్టీ అపోజిషన్‌కి వస్తే తప్పకుండా ఇస్తాము అధ్యక్షా......

(ఇంటరప్షన్)

శ్రీ సి. నర్సిరెడ్డి:- నేను, నాపార్టీ కొరకు అడుగలేదు. నెక్స్టు టైము నా పార్టీ అక్కడ ఉంటుంది అప్పుడు నేను ఇస్తాను. వారు ఇచ్చేది ఏమి ఉంటుంది? ఏది ఏమి అయినప్పటికీ నేను కోరేది ఏమిటంటే, సత్‌సాంప్రదాయాన్ని మనం కాపాడే ప్రయత్నం చేయాలనే ఉద్దేశ్యంతో మాట్లాడాను కాని ఒకరిని బలవంతం చేయడంగాని, తప్పకుండా చేయాలనే ఉద్దేశ్యం కానేకాదు. ఎప్పుడైనా గాని అది మీ ఇష్టం, మీకు నచ్చలేదు, ఆ విధంగా చేశారు, దాన్ని కాదనడంలేదు. ఆలపాటి ధర్మారావుగారిపట్ల ఎంతో గౌరవం, విశ్వాసం, విధేయతలు ఉన్నాయి. వారు యీ ప్రక్కన ఉన్నప్పుడు కూడా ఏ విధంగా వ్యవహరించారో అందరికి బాగా తెలుసు. చాలా చాకచక్యంగా మంచి నిపుణతతో వారు యీ శాసనసభలో ప్రవర్తించారు. ఒక విషయం మాత్రము వారికి జ్ఞాపకం చేయాలనుకుంటున్నాను. వారు మంచి న్యాయవాది అని కూడా చెప్పారు. అన్యాయం పక్షంవాదించేది కూడా న్యాయవాదులే అంటారు – ఇప్పుడు కాంగ్రెస్ పక్షాన –ఎన్నికయ్యారు. కాంగ్రెసు పక్షపాతం వహించకుండా నిజమైన న్యాయవాదిగా అక్కడ కూర్చుని మాకందరికి న్యాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان:- جناب اسپیکر صاحب - لے دھرما راؤ صاحب گزشتہ 5 سال سے ہمارے ساتھ اپوزیشن بنچوں پر بیٹھے تھے - وہ ایک اچھے پارلیمنٹرین ہیں - ہمیں توقع ہے کہ گزشتہ 5 سال سے وہ ایک اچھا تجربہ رکھتے ہیں - کیونکہ وہ اپوزیشن میں بیٹھ کر حقوق اور انصاف کے لئے لڑتے رہے - اسے دھرما راؤ صاحب کو ڈپٹی اسپیکر بنایا گیا ہے ہم ان سے زیادہ سے زیادہ توقع رکھتے ہیں کہ وہ اپوزیشن پارٹیوں پر نظر رکھیں گے - آپ کے ساتھ ہمارا پورا پورا تعاون رہیگا - اس اگسٹ ہاوز کے وقار کو بڑھائینگے - میں اور میری پارٹی کی جانب سے انھیں مبارکباد دیتا ہوں -

శ్రీ కె. యర్రన్నాయుడు:- అధ్యక్షా, శ్రీ ఆలపాటి ధర్మారావుగారు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నేను మా ఇండిపెండెంటు గ్రూపు తరపున హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఆలపాటి

ధర్మారావుగారు గత ఆరు శాసనసభలో మనందరితో కలిసి సభ్యుడిగా ఉండి ఒక మంచి పార్లమెంటేరియన్‌గా అతని తాలూకు స్పీచెస్‌గాని, అతని తాలూకు హక్కులుగాని ఏవిధంగా పరిరక్షించుకుని, స్పీకర్‌ను ఎటాక్కు చేసి ఏ విధంగా తను మాట్లాడేవారో ప్రత్యక్షంగా చూశాము. ఆలపాటి ధర్మారావుగారు యీ సభలో హుందాతనాన్ని తెచ్చి, సభలో ఉండే సభ్యుల హక్కులను పూర్తిగా కాపాడతారని దృఢవిశ్వాసం నాలో ఉన్నది. తప్పకుండా వారు హుందాతనంతో పరిపాలన చేస్తారని ఆశిస్తున్నాను. మీకు మంచి సహాయకారిగా ఉంటారని నమ్మకం ఉంది. భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ వారికి మా డెమాక్రటిక్ పీపుల్స్ ఫ్రంటు తరపున హృదయపూర్వకంగా మరొకసారి అభినందిస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, మిత్రులు శ్రీ ఆలపాటి ధర్మారావుగారు ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నుకోబడిన యీ శుభసమయంలో వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అదే సమయంలో ఒకటి, రెండు విషయాలు వారికి నేను విన్నవించుకొంటున్నాను. మొదటిది ఏమిటంటే, పాలకపక్షానికి ఒక ఉద్దేశ్యం ఉంటుంది. తమ అధికారాన్ని నిలబెట్టు కోవాలని పాలకపక్షానికి ఉంటుంది. మా ప్రతిపక్షానికి మరొక ఉద్దేశ్యం ఉంటుంది. అటువంటప్పుడు మా రాజకీయ వ్యూహం మాకు, వారి రాజకీయ వ్యూహం వారికి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో సౌజన్యంగా డిబేట్స్ అనేవి, ప్రొసీడింగ్స్ అనేవి లోబడి ఉంటాయనే విషయం పూర్తిగా చెప్పవలసిన అవసరం లేదు. కాని యి సందర్భంలో పాలకపక్షం వారు యీ అధ్యక్షస్థానంలో ఉన్నవారు ఒక బడిపంతులుగా ఉండి, మెంబర్సు ఏమో బడిపిల్లలుగా ఇక్కడ నలగగొట్టాలనే ఒక పనిముట్టుగా ఉపయోగించుకుందామనే ఆలోచనతో వారు ఆ రకంగా వ్యవహరించడం మంచిది కాదు. వారి ఉద్దేశ్యములో, పద్ధతిలో ఉండకూడదు. ఆచరణలో లేదు అన్నట్టుగా రుజువుకావాలి. మాటలు ఎన్నో చెప్పవచ్చు. ఆచరణలో కూడా ఎలా ఉండాలి అంటే, వారు నిష్పక్షపాతంగా సభాపతి స్థానంలో ఉన్నవారు మెంబర్లకు సంపూర్ణమైన అవకాశాలు కల్పించారు అనేవిధంగా ఉండాలి. పాలకపక్షం గురించి మేము విశ్వశించే విధంగా వారి ప్రవర్తన ఆచరణలో ఉండాల్సి ఉంటుంది. మిత్రులు ధర్మారావుగారు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మైకులు విరగగొట్టడం, బల్లలు విరగగొట్టడం చూశారు. కాస్త ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మేము చేస్తే తప్పు అనే ఆలోచన లేకుండా నిష్పాక్షికంగా ధర్మాసనాన్ని అధిష్టించిన తరువాత ధర్మాసనం యొక్క గౌరవానికి తగినట్టుగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను. వారు తమ విధినిర్వహణలో కృతకృత్యులు కావాలని వారిని మరొకసారి అభినందిస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) – శ్రీ ధర్మారావుగారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక్కైనందుకు ప్రేమపూర్వకంగా అభినందిస్తున్నాను. గత 5 సంవత్సరాలుగా వారి సహచర్యం వల్ల గమనించింది ఏమిటంటే, వారు ఉన్నత భావాలు కలిగినటువంటి పెద్దమనిషి, ఎంతో హుందాగా తనకున్నటువంటి లీగల్ అనుభవంతో, మెచ్యూర్ విజ్‌డమ్‌తో ఏ సబ్జెక్టుమీద మాట్లాడినప్పటికీ కూడా ఆ సబ్జెక్టును ఎన్‌లైటెన్ చేసేవారు. చక్కని పార్లమెంటేరియన్‌గా, మంచి పేరు తెచ్చుకున్నారు. వారియొక్క అనుభవంతో యీనాడు వారు కూర్చోబోయే ఆసనానికి మంచి ప్రతిష్ఠ, గౌరవం తీసుకువస్తారని, ఆ పరమేశ్వరుడు వారికి తగిన ఆరోగ్యాన్ని, శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):– ఆలపాటి ధర్మారావుగారు నిష్పోటీగా, ఏకగ్రీవంగా ఉప సభాపతిగా ఎన్నిక్కైనందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు అందిస్తున్నాను. వారు, నేను ఇద్దరము ఆంధ్రాయూనివర్సిటీలో న్యాయశాస్త్రం చదువుకున్నాము. ఇద్దరము కలిసి ప్రక్కపక్కన కూర్చునే వారము. ఇద్దరము కూడా విద్యార్థి కాంగ్రెస్‌లో పనిచేశాము. ఎఐఎస్‌యుఐ అప్పుడు లేదు విద్యార్థి కాంగ్రెసు ఉండేది. అప్పుడు కర్నూలు క్యాపిటల్‌గా ఉండేది నేను నీలం సంజీవరెడ్డి శిష్యుని అయితే ఆయన రంగాగారి శిష్యుడుగా ఉండి కలిసి పనిచేశాము. మేము అక్కడ విద్యార్థి కాంగ్రెసును పునరుద్ధరించి ఎన్నో పదవులను కూడా గెల్చుకున్నాం. ఆరోజుల్లోవారు అప్పుడే పెద్ద పార్లమెంటేరియన్‌గా ఉండేవారు –సౌజన్య మూర్తి. నీతికి నిజాయితీకి మారుపేరు ఆలపాటి ధర్మారావుగారు. వారు సహకారరంగంలో కూడా ఎంతో అనుభవం కలిగినవారు. కష్టించి పనిచేసి పైకి వచ్చిన వ్యక్తి, కాని, ఎక్కడనుంచో విమానంలో నుంచి కిందికి దిగినటువంటి వ్యక్తికాదు మెట్టుమెట్టున ఎదిగి వచ్చినటువంటి వ్యక్తి ఈనాడు, మిత్రులు అన్నారు ఇప్పుడు ఉప సభాపతి స్థానం ప్రతిపక్షానికి ఇవ్వలేదని అన్నారు. పార్లమెంటులో.........

మిస్టర్ స్పీకర్:– యు డోంట్‌గో........

(ఇంటరప్షన్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:– మిగిలినవారు ఎవరు మాట్లాడినా ఖండించరు, నేను ఒక్క మాట అంటాను. ఎవరి హృదయానికి నొప్పి కలిగించను.

శ్రీ కె. విద్యాధరరావు:– చెప్పనీయండి...

10.40 శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అట్లా ఉండాలి స్పోర్టివ్‌గా....
ఉ. అధ్యక్షా, ఒక్క విషయం మనవి చేస్తున్నాను. లోక్‌సభలో కాంగ్రెస్ వారు మిత్రపక్షాలుగా వున్న డి.యం.కె., అన్నా డి.యం.కె. లకు ఉపసభాపతి పదవి ఒకసారి యిచ్చారు. గత ఏడు సంవత్సరాల తెలుగుదేశం పాలనలో మిత్రపక్షాలకు కూడా ఉపసభాపతి పదవి దక్కలేదు, మిత్రపక్షాల మీద కూడా వారికి నమ్మకం లేదా?

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, శ్రీ సి. నర్సిరెడ్డి లేచి నిలబడ్డారు)

(ఇంటరప్షన్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, మీరు నర్సిరెడ్డి గారికి చాలా సమయం యిచ్చారు. నన్ను కూడా మాట్లాడనివ్వండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:– అధ్యక్షా, మిత్రపక్షాలకు యివ్వవద్దని ఆనాడు చెప్పింది వీరే.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, నేను ఏకాకిని, నా మాట వినే నాధుడే లేడు. అందుకే బయటకు వచ్చాను. వింటే బయటకు రావలసిన పనే లేదు. గౌరవనీయులు ధర్మారావు గారు ఫ్రెండ్, ఫిలాసఫర్ అండ్ గైడ్‌గా వ్యవహరిస్తారని భావిస్తున్నాను. ఈ సభలో వున్న అత్యున్నత సాంప్రదాయాలను వారు కాపాడతారని, నూతన సాంప్రదాయాలను కూడా నెలకొల్పుతారని నేను ఆశిస్తూ, వారికి ఆయువు ఆరోగ్యం ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ జి కుతూహలమ్మ:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదనతోటి, తొమ్మిదవ శాసనసభకు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయిన పెద్దలు, గౌరవనీయులు శ్రీ అలపాటి ధర్మారావుగారికి నేను హృదయపూర్వక అభినందనలను తెలియ జేస్తున్నాను. గతంలో ఐదు సంవత్సరాలుగా మేమంతా ప్రతిపక్షంలో వున్నప్పుడు, వారు నా ముందు సీటులో వుండే వారు. అప్పుడు నేనూ, యింకా కొందరు సభ్యులము శాసనసభలో క్రొత్తగా ఎన్నిక కాబడిన వారము. అందులోను మొదటి దెబడు

సంవత్సరాలు కాంగ్రెస్‌లో నేను మాత్రమే మహిళా శాసనసభ్యురాలిని. అప్పట్లో శ్రీ ధర్మారావుగారు ఎంతో సౌమ్యంగా, స్నేహభావంతో మేము అడిగిన విషయాల్లో సహకరిస్తూ ఉండేవారు. నేను వారిని అడిగి నాకు కలిగే ఎన్నో సందేహాలను నివృత్తి చేసుకునేదాన్ని, ప్రశ్నలు ఎలా వేయాలో తెలుసు కుంటూ ఉండడమే కాకుండా ఎక్స్‌పీరియన్స్ కోసం వారు వేసే ప్రశ్నల్లో పాలుపంచుకొనేదాన్ని. వారు మాతో ఎంతో సహకరించి నేర్పించే వారు. వారికి ఈ సభాపూర్వకంగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. గతంలో మేము వెనుక బెంచెస్‌లో ఉండేవారం. అప్పటి స్పీకర్, డెప్యూటీ స్పీకర్, సప్లిమెంటరీ ప్రశ్నలు అడిగే సందర్భంలో ఛాన్స్ యివ్వకపోతే, వారు వెనుక బెంచెస్ వారి తరఫున పోట్లాడి మాకు ఛాన్స్‌దొరికే విధంగా చూసేవారు. ముఖ్యంగా మహిళా శాసనసభ్యులకు ఛాన్స్ ఇవ్వవలసిందిగా నొక్కిచెప్పి, ఛాన్స్ యిప్పించే వారు. వారికి ఈనాడు ఉపసభాపతి స్థానంలో ఉండి సభను నడిపే ఛాన్స్ వస్తుంది. అప్పుడు మాపట్ల, ఏ పార్టీవారమైనప్పటికీ మా మహిళలపట్ల సానుభూతితో వ్యవహరించి, ఎక్కువ అవకాశాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. గతంలో సభాపతి, ఉపసభాపతి వేరువేరు వృత్తులకు చెందినవారు ఉండేవారు. ఇప్పుడు యిద్దరూ న్యాయవాద వృత్తికి సంబంధించిన వారు ఉన్నారు. తొమ్మిదవ శాసనసభలో మహిళలకు అన్యాయం జరుగదనే సంపూర్ణ విశ్వాసంతో నేను ఉన్నాను. గౌరవసభ్యులు నర్సిరెడ్డిగారు మాట్లాడుతూ మేము ఆవైపు (అధికారపక్షం), మీరు ఈ వైపు (ప్రతిపక్షం) వస్తే, తప్పకుండా పిలిచి అవకాశం యిస్తామని అన్నారు. అప్పుడు తప్పకుండా మహిళలకు అవకాశం కల్పించవలసిందిగా ఈ సభాముఖంగా కోరుకుంటూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను ఆమెకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే ఆమె అందరి కన్నా ముందు వెళ్ళడానికి యాక్సెప్ట్ చేశారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈనాడు ఉపసభాపతిగా గౌరవ నీయులు ఆలపాటి ధర్మారావుగారు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు ఈనాడు ప్రభుత్వ వైఖరి ఏ విధంగా ఉన్నప్పటికీ-సభాపతి, ఉపసభాపతి ఎన్నిక ఏక గ్రీవంగా ఉండాలనే, భిన్నాభిప్రాయం ఉండకూడదని, సత్సంప్రదాయాలను ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతో ఈనాడు ప్రతిపక్షాలన్నీ కూడా ఏకగ్రీవంగా ధర్మారావుగారిని బలపరచడం జరిగింది. వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారు న్యాయవాది. గత ఐదు సంవత్సరాలుగా వారితో నాకు

పరిచయం ఉంది. శాసనసభలో వారు విషయాలను లేవనెత్తేటప్పుడు, బిజినెస్ రూల్సు కానివ్వండి, పార్లమెంటరీ ప్రొసీజర్ కానివ్వండి, కౌల్ అండ్ షక్ధర్‌ను కోట్‌చేస్తూ ఉండేవారు. వారు ఉపసభాపతిగా వ్యవహరించేటప్పుడు కూడా ఆ రూల్స్, ఆ పార్లమెంటరీ ప్రొసీజర్స్ ఫాలో అవుతారనే పూర్ణ విశ్వాసం నాకు ఉంది. ఈనాడు ప్రతిపక్షం యొక్క హక్కును, ప్రభుత్వం చేసే కార్యకలాపాలలో ఏమైనా లోటుపాట్లు జరిగితే వేలెత్తిచెప్పే అవకాశం కలుగజేస్తారని ఆశిస్తున్నాను. ఈనాడు పెద్దలు శ్రీనివాసులరెడ్డిగారు, శాసనసభ వ్యవహారాల మంత్రిగారుకూడా చెప్పారు. మిత్రులు నర్సిరెడ్డిగారు మేము చెప్పింది, మమ్మల్ని కూడా సంప్రదించి ఉంటే బాగుండేదని. దాని అర్థం డెప్యూటీ స్పీకర్ పదవిని ఆశించామని కాదు. గౌరవనీయులు, ముఖ్యమంత్రి, చెన్నారెడ్డిగారు గతంలో ఒక సాంప్రదాయం ప్రవేశపెట్టారు. ప్రభాకరరెడ్డిగారిని మొదట ఉపసభాపతినిచేసి, వారు మంత్రిపదవిని ఆశించగా, వారిని మంత్రిచేసి తిరిగి ఈశ్వరరెడ్డిగారిని, ఐర్నేని లింగయ్యగారు, ఉపసభాపతులుగా చేసిన సంగతి అందరికి తెలుసు. ఈశ్వరరెడ్డిగారు, లింగయ్యగారు ఏ పార్టీవారో వేరుగా చెప్పనక్కరలేదు. ప్రతిపక్షాలను ప్రోత్సహించామని అన్నారు. వారికి యిచ్చామని అన్నారు. ఈ విషయాలను అన్నింటిని పునరాలోచన చేసుకొని, కాంగ్రెస్‌వారు మరచిపోకూడదని మనవి చేస్తున్నాను. ధర్మారావుగారు ఉన్నత పదవికి, ఉన్నతమైన గౌరవంయిచ్చి, ప్రతిపక్షాల హక్కులను పరిరక్షిస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వెంకయ్య (తాడికొండ):- అధ్యక్షా, ఈరోజు, పెద్దలు ధర్మారావుగారిని ఉపసభాపతిగా మా ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిగారు ఎన్నికచేసినందుకు వారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను ధర్మారావుగారు నాకు తెలిసినంతమటుకు సోషలిస్టు భావాలతో, నన్నపనేని వెంకటరావుగారి నాయకత్వంలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, బీద ప్రజలకు, బడుగువర్గాలకు ఎంతో సేవచేసినటువంటి వ్యక్తి. వారు ఏపదవిని చేపట్టినా చాలా చిత్తశుద్ధితో నిర్వర్తించేవారు, మన ముఖ్యమంత్రిగారు యిచ్చినటువంటి ఈ అవకాశాన్ని వారు తప్పకుండా సద్వినియోగం చేసుకొని, సత్సంప్రదాయాలను, సభా మర్యాదలను కాపాడతారనే విశ్వాసం నాకు ఉన్నది. ముఖ్యంగా ప్రతిపక్షాల వారికి స్థానం కల్పించాలనే విషయాన్ని కొందరు రెయిజ్ చేశారు. మా అబ్జర్వేషన్ ఏమిటంటే, మొట్టమొదట ముఖ్యమంత్రిగారు స్పీకర్ ఎన్నిక జరిపేటప్పుడు, ప్రతిపక్షాల వారిని కూడా సంప్రదించారు. అయితే విత్ డ్యూ అపాలజీ విత్ ది తెలుగుదేశం పార్టీవారు ప్రవర్తన కొంత సరళంగా లేకపోవడంవల్ల .....

శ్రీ కె. విద్యాధరరావు:– మిగతా పార్టీలవారు ఏమైనారండీ? ఇంకా యితర ప్రతిపక్షాలు ఉన్నాయి కదా.

శ్రీ టి. వెంకయ్య:– ఈనాడు ధర్మారావుగారు ఎన్నిక కావడం చాలా సంతోషించదగిన విషయం. వారు మా జిల్లా నుండి రావడంవల్ల నేను గర్వపడుతున్నాను. వారికి భగవంతుడు, ఆయురారోగ్యాలను, ధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటనర్సిరెడ్డి (గురజాల):– అధ్యక్షా, మా గుంటూరు జిల్లాకుచెందిన శాసనసభ్యుడు, గతంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యునిగా తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించిన వ్యక్తి, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి సల్పినటువంటి పెద్దలు శ్రీ ఇ.చ.వె. ధర్మారావుగారు ఉపసభాపతి పదవికి ఎన్నిక అయినందుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను. పూజ్యులు, మా ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు వారిని ఎంపికచేసినందుకు నా కృతజ్ఞతలు. అంతేకాకుండా, వారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి తోడ్పడినటువంటి మిత్రపక్షాల వారికి, యితర పార్టీల వారికి మా జిల్లా తరఫున నా అభినందనలను తెలియజేస్తున్నాను. ధర్మారావుగారు ఉపసభాపతిగా తన గొప్పదనాన్ని ఇక ముందు కూడా నిలబెట్టుకోవాలి మా జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటూ ఈ అవకాశం యిచ్చిన సభాపతిగారికి అభినందలను తెలియజేస్తూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రాంబాబు (రేపల్లె):– అధ్యక్షా, నూతనంగా ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయిన గౌరవ శాసనసభ్యులు శ్రీ ధర్మారావుగారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. సభాపతిగా మీ ఎన్నిక అయిన స్థాయికి తగ్గట్లు, ఈ ఎన్నిక కూడా జరిగింది. గౌరవ శాసన సభ్యులు ధర్మారావుగారు గత శాసనసభలో ప్రతిపక్షంలో ఉండి చాలా హుందాగా నడుచుకుని, మంచి గౌరవాన్ని సంపాదించుకున్న వ్యక్తి అని అందరికి తెలుసు. న్యాయవాదిగా గుంటూరు జిల్లాలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న వ్యక్తి. సోషల్ సర్వీస్‌లో, రాజకీయంగా పెద్ద మనిషిగా, మంచి గౌరవ ప్రతిష్టలు తెచ్చుకున్న వ్యక్తి ఉపసభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయకం. అంతేకాకుండా ఈ ఎన్నిక జరగడంలో సహకరించిన ప్రతిపక్ష సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, పెద్దలు ధర్మారావుగారు 9వ శాసనసభలో ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు వారిని

అభినందిస్తున్నాను. వారు అసెంబ్లీ రూల్స్, రెగ్యులేషన్స్‌కానీ, పార్లమెంటరీ సాంప్రదాయాలుకానీ పూర్తిగా తెలిసిన వ్యక్తి. గత 5 సంవత్సరాలుగా శాసన సభలో ప్రజాసమస్యలతోపాటు శాసనసభలో సాంప్రదాయవ్యవహారాలలో కూడా నేర్పుగా నిర్వహించిన వ్యక్తి. నీతినిజాయితి ఆయన ఆస్తిగా పెట్టుకున్న వ్యక్తి. అటువంటి వ్యక్తికి ఈ గౌరవం కల్పించడం అసహజం కాదని భావిస్తూ, వారికి మరొకసారి అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):— అధ్యక్షా, ఉపసభాపతిగా మిత్రులు గౌరవనీయులు ధర్మారావుగారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం నిజంగా హర్షించదగిన విషయం. నేను వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీకు తెలుసు. మనమంతా గత శాసన సభలో అపోజిషన్‌లో ఉండగా, ధర్మారావు గారు అప్పుడప్పుడు కోపానికి వచ్చి మాట్లాడితే విప్‌గా నేను వారితో "మీరు అనుభవజ్ఞులు, ఇది పనికి రాదు" అన్నా, సీనియర్‌గా మీరు చెప్పినా కాదనకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించిన వారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉండి అంతా కలసి పని చేసినవారం. అపోజిషన్‌లో ఉన్నా, వాకచక్యంగా సీనియర్ శాసన సభ్యునిగా మెలిగిన దానికి వారిని నేను అభినందిస్తున్నాను. మిత్రులు విద్యాసాగరరావు గారు, అమానుల్లాఖాన్ గారు చెప్పిన దానికి, వారిని నేను అభినందిస్తున్నాను. ఆ స్థానం వారికి ఇచ్చి, డెప్యూటి స్పీకర్‌గా కూర్చున్నప్పుడు, రూల్స్, రెగ్యులేషన్స్‌తో వ్యవహరించాలన్నారు. ధర్మారావు గారిని వారు సామర్థ్యం గల వారిగా మెచ్చుకున్నందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు II):— అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఆలపాటి ధర్మారావుగారు గుంటూరు జిల్లాలో అత్యంత సారవంతమైన మాగాణి అయిన తెనాలి తాలుకాకు చెందిన వారు. యూత్ కాంగ్రెస్‌లో నేను పని చేసే రోజులలో కాంగ్రెస్ పార్టీ లీడర్‌గా వారు మొదటి నుంచి కూడా, బ బలహీనవర్గాలకు, అట్టడుగు వర్గాలకు నాయకత్వం వహించిన వ్యక్తి, న్యాయవాదవృత్తిలో 'ఉన్నప్పుడు కూడా పేదలకు అనుకూలంగా చెపట్టిన కేసులు చాలా ఉన్నాయి. ఉపసభాపతిగా ఎన్నికయినందుకు వారినీ, వారి సేవలను శాసన సభ వినియోగించుకోడానికి కృషి చేసిన ముఖ్యమంత్రిగారిన్నీ, ఎటువంటి పోటీ పెట్టకుండా, ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ప్రతిపక్ష సభ్యులకు, అందరికీ అభినందనలు తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదములు తెలుపుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, ఈ రోజు ధర్మారావుగారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు చాలా సంతోషం. సహచరుడుగానే కాకుండా వారిని మేము ఒక నాయకునిగా గుంటూరులో చూస్తూ వచ్చాము. ఈ జిల్లాలో చాలా ప్రాంతాలలో ఆనాడు అధికారంలో లేకపోయినా, ప్రతిపక్ష సభ్యుడిగా నియోజకవర్గాలలో ప్రజలకు అండగా నిలిచారు. మంచి వక్త. చివరకు అందరి మన్ననలు పొంది, ప్రతిపక్ష అధికారపక్ష సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికచేసినందుకు ఇంత ఉన్నత పదవిని వారు పొందినందుకు ధర్మారావుగారి శిష్యురాలిగా నేను సంతోషిస్తున్నాను. వారికి ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ, తోటి సహచరులు, ప్రతిపక్ష సభ్యులు వారితో సహకరించాలని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూరు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఆలపాటి ధర్మారావుగారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు వారిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గత శాసన సభలో వారితో పాటు నేను శాసన సభ్యుడిగా లేకపోయినా, శాసన సభలో వారు అనేక సమస్యల మీద మాట్లాడిన తీరు, ముఖ్యంగా చెరకు రైతుల సమస్యలను ప్రతిబింబింపచేసి, వారికి న్యాయం జేయడానికిపోరాడి, చెరకు రైతులకు న్యాయం చేసినందుకు మాకు ఎంతో ఆనందం కలిగింది. అటువంటి రైతుబాంధవుడు, న్యాయశాస్త్ర కోవిదుడు ఉపసభాపతి కావడం చాలా ఆనందించదగిన విషయం. వారు న్యాయంగా, ధర్మంగా వ్యవహరిస్తారని వారి పేరును సార్థకం చేసుకుంటారని విశ్వసిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. అరుణకుమారి (చంద్రగిరి):- అధ్యక్షా, ఆలపాటి ధర్మారావుగారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు వారినీ, ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారిని నేను అభినందిస్తున్నాను. ధర్మారావుగారు ఆచార్య రంగా గారి ఆధ్వర్యంలో రైతు ఉద్యమాలలో మా తండ్రిగారితో కలసి పాల్గొని, ఉద్యమాలు నడపడం నాకు తెలుసు. అప్పటి నుంచీ వారు నాకు తెలుసు. నేను కాంగ్రెస్ కార్యకర్తగా ఉండేటప్పుడు వారిని కలిసినప్పుడు ఆయన నన్ను దగ్గరకు పిలిచి, ఎంతగానో ప్రోత్సహించి మాట్లాడి, పార్టీలో చొరవగా పని చేయడం కోసం ఏమేమీ అవలంభించాలో చెబుతూ వాచ్చారు. వారి నిరాడంబరత్వాన్ని నేను అభినందిస్తున్నాను. రైతులకు వెన్నెముకగా నిలచి, రైతుల విషయంలో వారికి బాసటగా నిలవాలని కోరుతూ, వారికి భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుతున్నాను.

శ్రీ కె. పెద్దకొండారెడ్డి (మార్కాపుర్):- అధ్యక్షా, పూజ్యులు, పెద్దలూ ధర్మారావుగారిని ఏకగ్రీవంగా అన్నిపక్షాలవారు ఉపసభాపతిగా ఎన్నుకొన్నందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత 1985 నుంచి 1989 సంవత్సరం వరకూ నాకు వారితో పరిచయం ఉంది. వారు ఎన్నో కార్యక్రమాలలో మంచి న్యాయవాదిగా పేరు ప్రతిష్టలు సంపాదించారు. వారు భవిష్యత్తులో మంచి ఉపసభాపతిగా కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహించాలని ఆశిస్తున్నాను. వారికి ప్రత్యేకంగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. కె. బేగ్ (విజయవాడ పశ్చిమం):- అధ్యక్షా, ఈనాడు మన శాసన సభకు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పెద్దలు ధర్మారావు గారికి ముందుగా అభినందనలూ, ధన్యవాదాలు కూడా తెలియ జేస్తున్నాను. ధర్మారావు గారు న్యాయ శాస్త్ర కోవిదులు. అంతే కాకుండా వారు రాజకీయ అనుభవంతో, రాజకీయ చైతన్యంతో గత శాసన సభలో ఎన్నో కార్యక్రమాలు శాసన సభ సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించిన పెద్ద మనిషి. వారితో ముఖ్యంగా మేము కోరేది ఏమంటే మాలాంటి క్రొత్తగా వచ్చిన యువకులకు కూడా అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సి. దాస్ (సత్యవేడు):- అధ్యక్షా, ఆలపాటి ధర్మారావు గారు ఉప సభపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు నేను చాలా సంతోషిస్తు న్నాను. అభినందనలు తెలియజేస్తున్నాను. నాకు మొట్టమొదటగా వారితో పరిచయం కాళహస్తిలో ఉప ఎన్నికల సందర్భంలో జరిగింది. వారూ నేనూ సుమారు 15 రోజులు కలసి కాంగ్రెసుకు జయం కలగాలని ప్రచారానికి పూనుకొన్నాము. ఒకే రూమ్‌లో ఉన్నందున వారి అనుభవం నాకు అప్పుడే తెలిసింది. అప్పటి నుంచీ స్నేహితులుగా మెలుగుతున్నాము. అప్పడప్పుడు వారితో కలుస్తున్నాను. వారి హుందాతనమూ, అనుభవమూ అప్పుడప్పుడూ చెబుతూ ఉండే వారు. ఈ మధ్యలో ముఖ్యమంత్రి గారు వారి యొక్క చాకచక్యాన్నీ, న్యాయవాద అనుభవాన్ని గుర్తించి, నన్ను ఉప సభాపతిగా ఉండమని కోరుతున్నారూ, నాకు అక్కడ న్యాయవాద వృత్తి మానుకోవడమా లేక ఉప సభాపతిగా అంగీకరించడమా అన్నది సందేహంగా ఉందనీ, కానీ ముఖ్యమంత్రిగారు పట్టు బడుతున్నారు కనుక నేను ఒప్పుకోవలసిన అవసరం ఉందనీ వారు నాతో అన్నప్పుడు నేను వారితో చెప్పాను- అవకాశం వదల వద్దూ, జీవితంలో ఇది ఒక అనుభవం, మీరు ఉప సభాపతిగా

ఉండవలసిన అవసరం ఉంటుందీ, ఉపయోగకరంగా ఉంటుందీ, సభకు హుందాతనంగా ఉంటుందనీ, ఆ శక్తి సామర్థ్యం మీకు ఉందనీ వారితో అన్నాను. ఈనాడు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సభను ధర్మారావు గారు ధర్మంగానూ, న్యాయ బద్ధంగానూ నడుపుతారనీ, అధర్మంగా నడపరనీ ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి.వి. రంగారావు(హనుమకొండ):- అధ్యక్షా, ఆలపాటి ధర్మరావు గారి పేరు వినగానే అలనాటి ఆలపాటి వెంకట్రామయ్య గారి పేరు జ్ఞాపకానికి వచ్చింది. ఆయన ఎంత నిస్వార్థ ప్రజా సేవకులో ఈయన కూడా ఆయనతో సరితూగ దగిన అంత నిస్వార్థ ప్రజా నాయకుడు. అధికారంలో ఉన్నప్పటి కంటే, అధికారంలో లేనప్పుడే రాజకీయనాయకుడి ప్రతిభ, దీక్ష, పట్టుదల, దక్షతా ప్రస్ఫుటం అవుతుంది. చెన్నారెడ్డి గారు పోరాట పటిమ కలవారు. అంతేకాదు తెలంగాణా ఉద్యమంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డిగారు 7 సంవత్సరాలు పోరాట పటిమలో రాటు దేలిన వారు. ధర్మపరిపాలనా అధ్యక్షునిగా శ్రీ ఆలపాటి ధర్మారావు గారిని ఉప సభాపతిగా నిర్ణయం చేయడం అన్నది డాక్టర్ చెన్నారెడ్డి గారి పరిణితి చెందిన పరిపాలనా దక్షతకు నిదర్శనం. అదే విధంగా అధ్యక్షుల వారు కూడా సర్వ స్వతంత్ర స్వభావం కలిగిన వారు. చాలా సార్లు స్వతంత్ర అభ్యర్థిగా తమ యొక్క ప్రజా సేవను గుర్తు చేసి, అఖండమయిన అమోఘమైన విజయం సాధిరిచారు. పోరాట పటిమ కలిగిన సభా నాయకుడు, సర్వ స్వతంత్ర సభాధ్యక్షులూ, అధికారంలో లేక పోయినా పోరాటం యొక్క అనుభవం ఉన్న ఉప సభాపతి – ఈ ముగ్గురి కలియకా ఈ సభ యొక్క హుందాతనాన్ని పెంచుతుందని ఆశిస్తూ వారికి నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ వి. జగపతి రావు (కరీంనగర్):- అధ్యక్షా, ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ధర్మారావు గారు ఎన్నికయినందుకు సంపూర్ణ హర్షాన్ని ప్రకటిస్తున్నాను. ముఖ్యంగా ప్రతిపక్షాల వారినీ, ముఖ్యమంత్రిగారినీ అభినందిస్తున్నాను. సౌమ్యుడూ, విజ్ఞుడూ, న్యాయశాస్త్ర కోవిదుడూ, రాజకీయాల్లో ఎన్నో కాలాల బట్టి ఉంటూ, ప్రజా నాయకుడుగా పేరు పొందిన ధర్మారావుగారిని ఉప సభాపతిగా ఎన్నుకోవడం ఈ సభకే గౌరవం పెరిగిందని భావిస్తున్నాను. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఏ. వీరప్ప (నల్లమడ):- అధ్యక్షా, శ్రీ ఆలపాటి ధర్మారావు గారి పేరు డెప్యూటీ స్పీకరుగా సెలక్టు చేసినందుకు ముఖ్యమంత్రిగారిని నేను

అభినందిస్తున్నాను. అనుభవజ్ఞులైన ఆలపాటి ధర్మారావు గారు ఈ సభను సక్రమంగా నడపగలరనీ, సభా గౌరవాన్ని పెంచగలరనీ, సభ హుందాతనాన్ని కాపాడగలరనీ, ధర్మంగా వ్యవహరించగలరనీ నాకు పూర్తి విశ్వాసం ఉంది. సభా సాంప్రదాయాలను కాపాడగలరని ఆశిస్తూ, వారికి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri A. Subhash Chandra Bose (Bhimavaram):- Sir, this is an occasion, I do not want to congratulate Mr. Dharma Rao because it is a burden on his shoulders. But I have to congratulate the judgement of our Leader and the Leaders of the Opposition also in having selected him as the Deputy Speaker for this august House. I feel proud to have him in this post and I think he is one of the persons I have met in Parliamentary life who has got Dharma, a man with Dharma is Mr. Dharma Rao and a man with good judgement. I wish him all the success and I wish him godspeed and May God give him good health. On this occasion I wanted to congratulate all the leaders of the House. Thank you.

11.10 ఉ. డా. పి. శంకర్‌రావు (షాద్‌నగర్):- అధ్యక్షా, ఆలపాటి ధర్మారావు గారు ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నిక అయినందుకు నా అభినందనలు. ముఖ్యంగా ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారిని, ఇతర శాసన సభ్యులను అందరినీ అభినందిస్తున్నాను. వారు గత 5 సంవత్సరాలలో అపోజిషన్‌లో ఉండి, ఎన్నో ప్రజా సమస్యలను సభ దృష్టికి తెచ్చి, వాటిని పరిష్కరించడంలో చాలా కృషి చేశారు. అందుకు వారిని మరొకసారి అభినందిస్తూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదములు తెలుపుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్):- అధ్యక్షా, ఈ రోజు శ్రీ ఆలపాటి ధర్మారావుగారు ఉపసభాపతిగా ఎన్నిక కావడం సంతోషించదగిన విషయం. ఈ 9వ శాసనసభకు సభాపతిగా న్యాయశాస్త్ర కోవిదులైన మీరు ఉన్నారు. అదే విధంగా వారు కూడా న్యాయశాస్త్ర కోవిదులే. మీరు మంచి పేరు ప్రఖ్యాతులు గడించిన వారు. అదే విధంగా వారు కూడా మంచి పేరు ప్రతిష్ఠలు కలిగినవారుగా విన్నాము. గత 10 సంవత్సరాలవారి పరిచయంలో, చాలా సందర్భాలుగా వారి హుందా తనాన్ని చూశాము. ప్రతిపక్షంలో ఉన్నా, పాలకపక్షంలో ఉన్నా, ఎంతో సామర్థ్యంగా వ్యవహరించగలిగిన వారు. ఈ రోజు వారిని ఉపసభాపతిగా డా. చెన్నారెడ్డిగారు నియమించడం వల్ల ఎంతో

రుణపడి ఉన్నాము. ప్రతిపక్షాల వారు కూడా ఏకగ్రీవంగా వారిని ఎన్నిక చేసేందుకు వీలు కల్పించడం జరిగినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, ధర్మారావు గారిని మరొకసారి అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రెడ్యానాయక్ (వరంగల్):- అధ్యక్షా, ఈ రోజు గౌరవ సభ్యులు ఆలపాటి ధర్మారావు గారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషదాయకం. వారిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. పదవులు వ్యక్తి యొక్క సామర్థ్యాన్ని బట్టి, వారి అనుభవాన్ని బట్టి వస్తూ ఉంటాయి. మిమ్మలిని సభాపతిగా ఎన్నుకునే సందర్భంలో పత్రికలలో వార్త చూశాము. సభాపతిగా గౌరవ సభ్యులు రామచంద్రారెడ్డిగారు కానీ గౌరవ సభ్యులు ధర్మారావుగారు కానీ ఎన్నిక అవుతారని వచ్చింది. ఆ దృష్ట్యా సభాపతిగా మిమ్మలిని, ఉపసభాపతిగా ధర్మారావు గారిని ఎన్నుకోవడం చాలా సమంజసంగా ఉంది. మీరు న్యాయశాస్త్ర కోవిదులు. అదే రకంగా వారు కూడా. ఈ సభకు వారు డెప్యూటీ స్పీకర్‌గా నిర్వహించేటప్పుడు, మీవలెనే వారు కూడా క్రొత్తగా ఎన్నికయిన సభ్యులకు అవకాశం ఇస్తారని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఈ ఉపసభాపతి పదవికి నన్ను ఎంపిక చేసినందుకు సభాపతిగా మీకు, ముఖ్యమంత్రిగా డా. చెన్నారెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వారి ఎంపికను ఆమోదించి, బలపరచి, మద్దతు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ సభ్యులను అభినందిస్తున్నాను. వారు చేసిన ఎంపికను బలపరచి, ఈనాడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంలో తోడ్పడిన ప్రతిపక్ష సభ్యులకు, ప్రతిపక్ష నాయకులకు హృదయపూర్వకంగా ధన్య వాదములు తెలుపుతున్నాను. పెద్దలు డా. చెన్నారెడ్డి గారి నుంచి క్రొత్తగా ఎన్నికయిన సభ్యుల వరకూ, అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా నా గురించి చాలా మంచి మాటలు చెప్పారు. వారికి నా పట్ల గల అభిమానానికి సుహృద్భావానికి నిదర్శనంగా భావిస్తున్నాను. ఆ మాటలు అనిపించుకోవడానికి నాకు అర్హత ఉందో లేదో కానీ మొత్తం మీద వారు చేసిన సూచనల మేరకు వ్యవహరించడానికి, వారి నమ్మకాన్ని నిలబెట్టడానికి నేను శక్తివంచన లేకుండా తప్పకుండా ప్రయత్నిస్తానని మనవి చేస్తున్నాను. గత 5 సంవత్సరాల శాసన సభా కాలంలో ఏమయినా మా బాధ్యతను మేము నిర్వహించగలిగామంటే, అనుభవం పొందగలిగామంటే ఆ ఘనత అప్పటి ప్రతి పక్షనాయకులు బాగారెడ్డిగారికే దక్కుతుంది. చాలా అపారమైన అనుభవం, మంచి పరిజ్ఞానం కలిగిన వారి 'ఏబుల్ గైడెన్స్'లో ఎంతో నేర్చుకున్నాము.

ఇందుకు నేను సంతోషిస్తున్నాను. నావైపు నుంచి నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి ప్రయత్నిస్తాను. అన్ని పార్టీల వారు సహకరించి, ఈ సభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడడంలో తోడ్పడతారని ఆశిస్తున్నాను. స్పీకరు గారికి నా శాయశక్తులా సహకారాన్ని అందించడానికి తోడ్పడతానని, పరస్పరం ఒకరికొకరు సహకరించుకుంటూ, ఈ సభా కార్యక్రమాన్ని హుందాగా, రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేట్లు కొనసాగించడంలో విజయం సాధించగలమని ఆశిస్తూ, కృతజ్ఞతలతో సెలవు తీసుకుంటున్నాను.

11.20 ఉ. Mr. Speaker:- I associate myself with what the Hon'ble Members have expressed. I congratulate Sri Aalapati Dharma Rao. I hope every co-operation will be extended to him.

## రూలింగ్

## శాసనసభా కార్యదర్శిగా శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి నియామకం గురించి.

That on 14-3-90, the moment the present session of the Assembly commenced, some of the Hon'ble Members specially the floor leaders of some of the opposition parties raised the issue of termination of service of Sri C. Venkatesan and appointment of Sri A.V.G. Krishnamurthy, Secretary in his place and contended that this appointment is not done as per the provisions of Article 187 of the Constitution of India. Although it was not in any form of motion and not as per the rules and procedure of the House but but seeing the situation, their expression of views was allowed for sometime without going to regular agenda. The Contention of such of those members who raised this issue was that the proper procedure is not followed in appointing the Secretary.

That under Article 187 of the Constitution, there shall be a separate Secretariat staff for each Legislature and the Legislature of the State may by law regulate the recruitment and conditions of services of persons appointed to the Secretarial staff of the House. Until such law is made by the Legislature of the State, the Governor may after consultation with the Speaker of the Legislative Assembly make rules regulating the recruitment and the conditions of service of persons appointed to

the Secretarial staff of the Assembly and any such rule so made shall have effect subject to the provisions of any law made under the said clause.

Admittedly, this Legislature did not pass any law to regulate the recruitment and conditions of service under Clause 2 of Article 187. But Adhoc rules are framed from time to time and finally on 19.10.1983 through G.O.Ms.No. 66 under the title of Andhra Pradesh Legislature Service Adhoc Rules are framed under Clause 3 of Article 187 of Constitution of India. As per these Adhoc Rules, the posts of Secretary, Deputy Secretary and Assistant Secretary of State Legislature shall be appointed by the Governor in consultation with the Speaker of the Legislative Assembly.

The facts of the present case are that Sri A.V.G. Krishnamurhty, Joint Secretary of the Assembly given a representation to the Hon'ble Chief Minister on 28.12.1989 stating that he was not considered while selecting the post of Secretary inspite of his seniority, and subsequently extention was given to Sri C.Venkatesan for a period of 7 months. Therefore injustice was done to him and requested to appoint him as a Secretary.

The Hon'ble Chief Minister proposed for the termination of the service of Sri C. Venkatesan forthwith and to appoint Sri A.V.G. Krishnamurthy as Secretary of the Legislative Assembly. This proposal was sent to me on 5.2.1990 and I have signed this file agreeing the proposal of the Chief Minister on 6.2.1990 and returned back the file to the Government. His Excellency the Governor has signed this file accepting the proposal on 5.3.1990 agreeing to the proposal of the Chief Minister and agreed by me. Accordingly after approval of the Governor, the termination orders of Sri C. Venkatesan are issued through G.O.Ms.No. 940 dated 6.3.1990 and appointed Sri A.V.G. Krishnamurthy as Secretary through G.O.Ms.No. 941 dated 6.3.1990. As per the Government orders, Sri A.V.G. Krishnamurthy assumed charge on 6.3.1990 A.N. When the proposal of the Chief Minister is approved by me and the Governor, it is a valid order.

However, let us see the selection of Secretaries made earlier. When Sri Sadasiva Reddy retired on 31.10.1988 Sri Venkatesan one of the Joint Secretaries was promoted to the post of Secretary. The then Speaker considered the name of Sri Venkatesan and Sri A.V.G. Krishnamurthy for promotion and recommended the name of Sri Venkatesan for the post of Secretary. The said proposal was sent to Chief Ministe and the Chief Minister has approved the proposal. The approval of the Governor was not taken for the appointment of Secretary. Instead, a note was sent to General Administration Department to issue orders after approval of the Chief Minister. Accordingly, order was issued through G.O.Rt.No. 3650, General Administration (Special .B) Departament dated 31.10.1988. Sri Venkatesan had to retire on 31.8.1989 on superannuation. But on the recommendation of the then Speaker, the Government has re-employed him from 1.9.1989 to 31.3.1990 for a period of 7 months. This re-employment matter was not sent to the Governor for approval instead, it was sent to the General Administration Department to issue orders. Therefore, orders are issued through G.O.Rt.No. 2615, General Administration (Special. B) Department dated 11.7.1989 by re-appointing Sri Venkatesan from 1.9.1989 to 31.3.1990. On both the occasions, the approval of the Governor was not taken. The Government has promoted and appointed and re-employed at the instance of the then Speaker.

Earlier to Sri Venkatesan, Sri Sadasiva Reddy was the Secretary of the Legislative Assembly. Originally, the Departmental Promotion Committee preapred a panel of 2 persons for the promotion of Joint Secretaries. The first one is Sri Sadavisa Reddy and the second one is Sri Anguraj. As per the recommendation of the Departmental Promotion Committee they were made Joint Secretaries through G.O.Ms.No. 512, dated 16.8.1978. The then Secretary of the Legislature submitted the recommendations of the Departmental Promotion Committee for the posts of Joint Secretaries for the aproval of the Speaker and Acting Chairman of the Legislative Council and also requested them to select one of them as Secretary to the Legislative Council. The

then Speaker has approved the panel of D.P.C. for the post of joint Secretaries. The Speaker also endoresed to keep senior Joint Secretay under study to the Secretary to the Legislature so that he may take charge as Secretary when the tenure of the present incumbent expires, and Sri M. Anguraj, Joint Secretary No. 2 may be appointed as Secretary to the Legislative Counci. This endorsement is made on 28.7.1978. The Acting Chairman of the Council has signed this endorsement accepting it. Accordingly, Chief Secretary after discussing with the Chief Minister on 10.8.1978 passed orders accepting the recommendations of D.P.C. wherein they have recommended Sri Sadasiva Reddy as No. 1 and Sri Anguraj as No. 2 for the posts of Joint Secretaries. Their appointment as Joint Secretaries was approved by the Chief Minister as suggested by the Speaker and Acting Chariman. The approval of the Governor was taken on 12.8.1978. Accordingly, the orderes were issued appointing both of them as Joint Secretaries. Later, on 26.11.1978 the Speaker has proposed to promote Sri E. Sadasiva Reddy, Senior Joint Secrtary to appoint as Secretary to Legislature Departament to relieve Sri K. Sriramachary on 30.11.1978 and Sri M. Anguraj, Joint Secretary Legislature Department as Secretary to the Council to work under the overall control of the Secretary, Legislature. The Chief Minister has agreed to this proposal on 28.11.1978. Accordingly orders are issued appointing Sri Sadasiva Reddy as Secretary, Legislative Assembly through G.O.Ms.No. 698, dated 30.11.1978 with effect from 1.12.1978. The approval of the Governor is taken for the promotion of Sri Sadasiva Reddy as Secretary.

In view of the above referred previous cases, the file was initiated by the Speaker of the Assembly, and however at some stage or other file is circulated to Chief Minister present appointment, the Chief Minister entertained the application of Sri A.V.G. Krishnamurthy and sent the proposal to the Speaker and the Governor for aproval. The Speaker and Governor have approved the proposal. However, it is just and proper to regulate the law for recruitment and conditions of service persons appointed under clause 2 of Article 187 of the Constitution of India. It seems there is no uniform method of recruitment is various State Assemblies

and many of them have not passed any law in this regard. The rules made under clause 3 of Article 187 are not comprehensive. Therefore, it is just and proper either to pass the law in this regard or make comprehensive rules prescribing the procedure for appointment for the post of Assistant Secretary, Deputy Secretary, Joint Secrtary and Secretary. Any application of any officer shall be sent to Governor or Chief Minister through the Speaker. In this case, Sri A.V.G. Krishnamurthy given this aplication directly to the ChiefMinister on 28.12.1989. On 28.12.1989, there was no Speaker as by that time the post of Speaker was vacant. The Speaker is elected on 4.1.1990. In view of these facts, there is no merit in the contention of the Hon'ble Members who raised this issue on the floor of the House. However, to avoid the complications in future, the law will be made on the lines of Indian Parliament to regulate the recruitment and service conditions of the persons appointed for this Assembly also.

## ప్రకటన

### శాసనసభా భవనంలోనికి ప్రేక్షకుల ప్రవేశము గురించి.

Mr. Speaker:- I am to announce to the House that the presence of strangers in the precincts of the Assembly, launge, corridors, rooms of Ministers, Canteen etc., is causing great inconvinience to the Members. It is needless to say that we have to maintain calm and peaceful atmosphere specially when the House is in Session without any disturbance from outsiders.

Instances have come to my notice that some of the Members are bringing the visitors into the precincts of the Assembly without entry passes not giving heed to the request of the Secretary, Staff and the Security. The Security have been given strict instructions not to allow any persons, except Hon'ble Members and Officers of the Assembly, without valied passes while the Assembly is in Session.

Therefore, I request the Members not to entertain any visitor in the presmises of the Assembly while the Assembly is in Session. However, if the Members or the Ministers want to entertain any visitor or to receive any representation from the public, they can do so after the adjournment of the House.

In order to make sanctity of the premises of the Assembly, strict instructions are issued to the Security Staff not to allow any outsider into the premises.

In these circumstances, I appeal all the Members to co-operate with the Security in their sacred duty of maintaining calm atmosphere in the premises of the Assembly in the best interest of all.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఆఖరులో తమరు చెప్పిన విషయము గురించి అడిగిన తరువాత యిచ్చిన రూలింగు మీద క్లారిఫికేషన్సు అడుగుతాను·

Mr. Speaker:- I have shown the files to you. There should not be any discussion on this because it pertains to Legislative Assembly Staff service matter. It will be embarassing to me and to the Secretary. You can say anything except that. Do not raise it again.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఇప్పుడు మీరు, ప్రిసింక్ట్సులోకి ఎవరిని తీసుకురావద్దని అన్నారు· మాకు లెజిస్లేటివ్ రూమ్స్ యిచ్చారు· మా లెజిస్లేటివ్ రూమ్స్‌కు ఎవరినైనా·····

Mr. Speaker:- You wanted 16 passes and I issued 5 passes.

Sri K. Vidyadhara Rao:- Visitors come from the districts to see us. Please allow them to come upto the Party Room. We have already another gate. Let them be allowed upto Party Office.

Mr. Speaker:- The Security of the Members is the responsibility of the Speaker. If one Member is allowed, there are 294 Members, I have to allow all the Members to bring the visitors with them. I cannot accommodate all of them in the premises.

Please cooperate with me. There was a thorough discussion on this subject, in the B.A.C. If there is anything, you can have further discussion. The police is also in a revolting mood and complaining that we are not cooperating with them; some Members are bringing visitors without passes and they are expressing their resentment. Let us discuss about permanent passes for those working in your office and they will be issued passes.

I adjourn the House for Tea.

(The House then adjourned at 11.30 a.m.)

సభ తిరిగి ఉదయం 11·55 గంటలకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## సభా కార్యక్రమము

Mr. Deputy Speaker:- All the Calling Attention Motions as also motions under rule 304 are postponed to 23rd of March, 1990.

Let us proceed with budget discussion. Now Sri P. Venkat Rao will speak.

శ్రీ పి. వెంకట్రావు:- అధ్యక్షా,.....

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, జంటనగరాల డ్రింకింగు వాటర్ సమస్య చాలా ముఖ్యమైనది. ఈవేళ ఎజెండాలో ఉంది. అది మరల ఎప్పుడు తీసుకుంటారు?

Mr. Deputy Speaker:- We will consider that. It is postponed to 23rd instant.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఎ.పి. ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు ఫ్యాక్టరీ 5 మాసాలనుంచి లాకవుట్‌లో ఉంది. అక్కడ వెయ్యి మంది కార్మికులు పనిచేస్తున్నారు. దాని గురించి నేను నోటీసు ఇచ్చాను.

Mr. Deputy Speaker:- I told you, it will be considered.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నేను ప్రివిలేజ్ నోటీసు ఇచ్చాను. హౌసు జరుగుతూ ఉండగా ముఖ్యమంత్రిగారు బ్రైట్ పాలసీ స్టేట్‌మెంటు చేయకూడదు. కుతుబుల్లాపూర్‌లో ఒక మీటింగులో ముఖ్య మంత్రిగారు మాట్లాడుతూ జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిని పెడుతున్నాము, ఆల్‌రెడీ పెట్టామని చెప్పారు.

Mr. Deputy Speaker:- You ask about your privilege motion. It will be considered and you will be informed. It is not good to make a speech in the meantime.

Sri Ch. Vidyasagar Rao:- Sir, a week before I gave notice of privilege against the Finance Minister (Sri Rosaiah), when he gave explanation outside, on white paper and caste some aspersions on the Speaker. What happened to that.

Mr. Deputy Speaker:- It is under consideration of the Speaker. You will know about it shortly. 1-00 మ

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో వుంచిన పత్రములు

### ANNUAL REPORT OF A.P. SCOOTERS LIMITED FOR THE YEAR ENDED 31.3.1989.

Copy of the Annual Report of Andhra Pradesh Scooters Limited for the year ended 31.3.1989, together with the Audit Report and the Comments of the Comptroller and Auditor General of India, in compliance with section 619-A(3) of the Companies Act, 1956.

### NINTH REPORT AND ACCOUNTS OF A.P. FISHERIES CORPORATION LIMITED FOR THE PERIOD ENDED 30-6-1983.

Copy of the Ninth Annual Report and Accounts on the working of the Andhra Pradesh Fisheries Corporation Limited together with the Audit Report for the period ended 30-6-1983, as required under section 619-A of the Companies Act, 1956.

## COPIES OF NOTIFICATIONS DECLARING CUDDAPAH AND NANDYAL COOPERATIVE SUGARS LIMITED AS RELIEF UNDERTAKINGS

Copies of the Notifications issued in G.O.Ms. No. 508 and G.O.Ms.No. 509, Ind. & Com. Department dated 31-10-1989, declaring the Cuddapah Cooperative Sugars Limited, Cuddapah and Nandayal Cooperative Sugars Limited respectively as relief undertakings, under sections 3 and 5 of the Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Act, 1971.

## COPY OF NOTIFICATION DECLARING NAGARJUNA COOPERATIVE SUGARS LIMITED, GURAJALA AS RELIEF UNDERTAKING

Copy of the notification issued in G.O.Ms. No. 327, Ind. Com. dated 2-12-1989 declaring the Nagarjuna Cooperative Sugars Limited, Gurajala as a Relief Undertaking, under section 3 and 5 of the Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Act, 1971.

## సభా కార్యక్రమము

శ్రీ డి. చిన్నమల్లయ్య:- హుస్నాబాద్‌లో పోలీస్ స్టేషనులో లాకప్ డెత్ జరిగింది - దాని విషయంలో 304 ఇచ్చాను - రాకుండా పోయింది. ఆ 304 ఎప్పుడు వచ్చేటట్లు చేస్తారు? న్యాయం కలిగించండి.

Mr. Deputy Speaker:- They will also be considered and posted in due course. We have good number of days to meet, and there is opportunity in budget discussion also then you may raise these things.

Sri D.K. Samarasimha Reddy:- My appeal to Hon'ble Members is to allow to start budget discussion in right earnest. It is my appeal.

Mr. Deputy Speaker:- Now Mr. P. Venkat Rao will speak on budget.

Sri P. Venkat Rao:- Sir,.....

శ్రీ డి. చిన్నమల్లయ్య:- ఆ 304 ఎప్పుడు వేస్తారు?

Mr. Deputy Speaker:- I have already told that 304 and calling attention motions are postponed to 23rd.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- నిన్న కేంద్ర ప్రభుత్వం బడ్జెటు ప్రవేశ పెట్టింది. మేము చాలా నోటీసులు ఇచ్చాము. మా నోటీసులు ఇంకా ఎందుకు ఎలా వేయలేదని అడుగుతున్నాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెటులో...

Sri Ch. Vidyasagar Rao:- Does the Minister for Legislature Affairs want this?

Sri D.K. Samarasimha Reddy:- Now, no. We do not want this.

Mr. Deputy Speaker:- This is not the occasion to raise this issue and speak.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- రూపాయి ఇరవై పైసలు పెట్రోలు ధర పెరిగింది...

(ఇంటరప్షన్సు)

Mr. Deputy Speaker:- Let us proceed with budget discussion.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- మా నియోజకవర్గంలో ఒక ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషను పాడైపోయి, పంటలు నాశనమైపోతున్నామని మంత్రికి చెపితే ఏమీ చర్యతీసుకోలేదు.

Mr. Deputy Speaker:- Let the scheduled business go on.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- మా ఫీలింగ్స్ మంత్రికి తెలియజేయండి - ఇది రైతుల సమస్య, 40వేల ఎకరాలు పంట ఎండిపోతున్నది నల్లగొండ జిల్లాలో.

Sri D.K. Samarasimha Reddy:- We assure that the concern of the Hon'ble Members has been conveyed.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- నాలుగు రోజుల నుంచి నీరు లేక పంటలు ఎండిపోయాయి, మంత్రి ఏ చర్యతీసుకున్నారో చెప్పాలి.

Mr. Deputy Speaker:- The subject has already been discussed. This is not the time to raise this again.

శ్రీ కె. రోశయ్య:- యాదగిరిరెడ్డిగారు విజ్ఞాపనపత్రం ఇచ్చారు- అప్పటికప్పుడే ఎండార్సుచేసి చైర్మన్‌కు పంపించి వెంటనే చర్యతీసుకోమన్నాను. వారు చెప్పిన విషయాలు పరిశీలన చేయించి వెంటనే ఎటెండ్ కమ్మని చెపుతాను

1990-91 సంవత్సర బడ్జెటుపై సాధారణ చర్చ.

12.10 మ. శ్రీ పి. వెంకట్రావు:- అధ్యక్షా, యీ రోజు కేంద్ర బడ్జెటు వచ్చిన పరిస్థితులలో మన బడ్జెటును 16వ తేదీన ప్రజంటు చేయడంవల్ల యీ రెండింటిని పరిశీలించుకునే అవకాశం మనకు వచ్చింది. ముఖ్యంగా యే బడ్జెటు అయినా కూడా మొత్తం భారతదేశంలో ఉండే ఆర్థిక పరిస్థితులు యిమిడి ఉన్న పరిస్థితుల దృష్ట్యా మన ఆర్థిక పరిస్థితులు అంచనా వేసుకో వలసిన అవసరం ఉంది. కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో కాని, భారతదేశంలోకాని రైతులకు మేలు చేస్తామని రాజకీయ పక్షాలు చెప్పడం జరిగింది. ఇక్కడ ఉండే కాంగ్రెసు పార్టీ చెప్పడం జరిగింది. ఢిల్లీలో మిత్రపక్షాలు చెప్పడం జరిగింది. ఈ బడ్జెటులో యీ రైతాంగానికి న్యాయం చేసినారా అనేది పరిశీలించాలి. యెవరయినా యీ రైతాంగానికి న్యాయంచేసినారా అన్నది ఆలోచించాలి. ఎవరూ యీ మాట నిలబెట్టుకోలేదు. ఈ విధంగా భారతదేశ ప్రజలకు సరియైన ఎక్కౌంటు బుల్‌గా ఆర్థిక పరిస్థితులు ఆలోచిస్తున్నారా? అనేది మనము యీ రెండు బడ్జెట్లు ఆలోచిస్తే అర్థం అవుతుంది. ముఖ్యంగా గత 7 సంవత్సరములలో జరిగిన అన్యాయాన్ని పునఃపరిశీలన చేసుకుని రైతాంగానికి సంబంధించిన యిరిగేషన్ అండ్ పవర్ సెక్టార్‌కు తిరిగి 55.2 పర్సంటు యీ రాష్ట్రంలో యివ్వడం జరిగింది. అంటే బడ్జెటు రూ. 1445 కోట్లు యేదైతే ఉందో దీనిలో యిరిగేషన్ అండ్ పవర్‌కు 55.12 పర్సంటు మనము యివ్వడం జరిగింది. అంటే మనము యీ రాష్ట్ర బడ్జెటులో రైతాంగానికి సంబంధించి యిరిగేషన్ ప్రాజక్టులకుకాని, హైడల్ ప్రాజక్టులకుకాని, థర్మల్ స్టేషన్‌కు కాని మనము న్యాయం చేసినామా అనేది చెప్పాలి. ఈ దేశంలో రైతాంగం యెవరయితే అప్పులలో మునిగిపోయి ఉన్నారో వారికి మారుటోరియం ప్రకటిస్తామని చెప్పి యీ సంవత్సరం ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. రూ. 1000 కోట్లు యీ సంవత్సరం ప్రకటించడం జరిగింది.

Sri M. Raghuma Reddy:- Sir, I am on a point of order. Are we discussing on the State budget or on the Central budget?

Sri P. Venkat Rao:- Sir, comparison and problems that have effected the people are got to be discussed here. They can be raised here.

Sri M. Raghuma Reddy:- Sir, can he do here?

Mr. Deputy Speaker:- Yes.

Sri P. Venkat Rao:- I am entitled to speak about financial conditions of the Country as well as the State. It is not the direct discussion about the Central Budget but its effects over the people. I am comparing them.

Mr. Deputy Speaker:- He can talk.

Sri M. Raghuma Reddy:- Sir, then it is left to the discretion of the Chair. You can allow.

శ్రీ పి. వెంకట్రావు:- అధ్యక్షా, కేంద్ర బడ్జెటు కేంద్రానిది కాదు. రాష్ట్ర బడ్జెటు ఒక అసెంబ్లీది కాదు. కేంద్ర బడ్జెటు వచ్చి యిప్పటికి యింకా 24 గంటలు కూడా కాలేదు. దీనిని గురించి డిస్కస్ చేయకుండా ఉంటే పంచాయతీలలోలాగ మాట్లాడుకునే పరిస్థితి వస్తుంది. రఘుమా రెడ్డిగారికి మనవిచేసేది యేమిటంటే we must have the guts to discuss both the perspective and other facts of the budgets here. ఆ గట్స్ లేకపోతే మనము యేమీ చేయలేము.

Sri M. Raghuma Reddy:- I am putting a pertinent question. It is upto the Chair to give his ruling. I am not asking a direct question to Mr. P. Venkat Rao.

Mr. Deputy Speaker:- It is not directly discussing about the Central Budget. He is comparing its effects. Anyhow, I am leaving it to your discretion.

శ్రీ పి. వెంకట్రావు:- కేంద్రంలో ఒక వ్యక్తిని గురించి మాట్లాడడం కాదు. దేశం మొత్తంలో ఉన్న ఆర్థిక పరిస్థితులు గురించి చర్చ జరగాలి. రైతులకు సంబంధించిన బడ్జెటును పెద్దలు రోశయ్యగారు యీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రవేశపెట్టినందుకు మనము వారిని అభినందించవలసి ఉంది. ముఖ్యంగా నాన్ కంట్రవర్షియల్ బడ్జెటును యీ సంవత్సరం ప్రజెంట్ చేయడం జరిగింది. ఇంతకు ముందు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఫాల్స్ ప్రామిసెస్ చేయకుండా తెల్లవారేటప్పటికి మొత్తం బంగారం

చేస్తామని చెప్పకుండా యింతకు ముందు ఉన్న చెడును సరిచేసుకుని ఒక రియలిస్టిక్ బడ్జెటును ప్రవేశపెట్టినారు. ముఖ్యంగా యింతకు ముందు 1982లో యీ కాంగ్రెసు పార్టీ తరఫున యిక్కడ ఉన్నటువంటి ప్రభుత్వం ప్రజలందరికీ కావలసిన కరెంటు, యివ్వడం విషయంలో జనరేషను బాగా ఉన్నా సరఫరా విషయం బాగా లేదని యిదే అసెంబ్లీలో విమర్శ జరిగిన పరిస్థితులు ఉన్నాయి. తిరిగి యీ రోజున 10 గంటలు, 12 గంటలు కరెంటు యివ్వలేని పరిస్థితి వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని యీ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 161 కోట్లు ఒక పవర్ సెక్టార్‌లోనే పెంచడం జరిగింది. ఇంతకు ముందు యిరిగేషన్ అండ్ పవర్‌కు అనేక సంవత్సరాలుగా ఫస్ట్ ప్రియారిటీ యిస్తున్నటువంటి యీ రాష్ట్రంలో దీనిని తీసుకునిపోయి థర్డ్ ప్రియారిటీలో పెట్టి మొత్తం రాష్ట్రాన్ని నాశనం చేసినారు. గత 7 సంవత్సరములలో పవర్ సెక్టార్‌కు రూ. 161 కోట్లు, యిరగేషన్‌కు రూ. 65 కోట్లు యీ సంవత్సరం మరల యిచ్చి నాగార్జునసాగర్ కాల్వలకు మిగిలిపోయిన ప్రాజక్టులు పూర్తిచేసుకోవడానికి అవకాశం కల్పించి, రూ. 60 కోట్లు యీ సంవత్సరం మరల యిచ్చి నాగార్జునసాగర్ కాల్వలకు మిగిలిపోయిన ప్రాజక్టులు పూర్తిచేసుకోవడానికి అవకాశం కల్పించి, రూ. 60 కోట్లు ఎక్కువ యిచ్చి యీ మొత్తం సరిపోవకపోవచ్చును కాని యింతకు ముందు ఉన్న పరిస్థితి డిటిరియేట్ కాకుండా పరిస్థితిని చక్క దిద్దుకోవడానికి ప్రయత్నం జరిగింది.

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

1989లో రూ. 1250 కోట్లు ప్లాన్ ఔట్‌లే ఉంటే యీ సంవత్సరం ప్లాన్ ఔట్‌లే రూ. 1445 కోట్లకు పెంచుకోవడం జరిగింది. ఈ వచ్చిన 3,4 నెలల కాలంలోనే ఆర్థిక పరిస్థితులు మూలంగా కేంద్ర ప్లానింగ్ కమీషన్ ఒప్పుకున్నది. ఈ విధంగా యింక్రీజ్‌చేస్తూ, కేంద్రం అవలంభించిన ఆర్థిక విధానం, వారు ప్రవేశపెట్టిన బడ్జెటు గురించి నేను కూడా ఒక మాట చెప్పవలసి ఉంది. రైతు ఉద్యమానికి నాయకత్వం వహించినటువంటి శ్రీ శరత్ జోషీగారే యీ బడ్జెటు వచ్చిన కొద్ది రోజులలోనే చెప్పినారు. నేషనల్ ఫ్రంట్ యీ దేశానికి చెప్పింది కూడా రైతాంగానికి చేస్తామని వాగ్దానాలు చేసింది ఫాల్స్ వాగ్దానాలు చేసినట్లు రుజువు అయిందని, అక్కడ నేషనల్ ఫ్రంట్ గవర్నమెంటు మాట నిలుపుకోలేకపోయిందని టి.వి.లో శరత్ జోషీగారు మాట్లాడినప్పుడు చేసిన కామెంటు యిది. రైతాంగానికి రూ. 1000 కోట్లు యిస్తామని చెప్పినారు. రైతులకు రూ. 10,000 లోన్‌లో ఫలాన స్లాబ్ అనేది

లేదు· ఏ రైతు అయినా తీసుకోవచ్చును· కోఆపరేటివ్ లోన్స్ విషయం అందరికీ తెలుసు· అనేక రాష్ట్రాలలో, అనేక జిల్లాలలో, కోఆపరేటివ్ సొసైటీస్ యేవైతే ఉన్నాయో ఆ సొసైటీస్ నుంచి రూ· 6000లు కాని రూ·7,000లు కాని రూ·10,000లు కాని లోన్స్ ఒకయింటిలోనే 10 మంది లోన్స్ తీసుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయి·

Sri M. Raghuma Reddy:- Sir, we can sustain the State Budget and we can discuss about the Central Budget.

Chairman:- You have to honour him. It is his right. It is upto him if he looses time.

Sri P. Venkatrao:- I am not confining to the State Budget alone. The State Budget is not independent by itself. The State Budget is circumscribed by the Central Budget. దీని ప్రభావము స్టేట్ ఆర్థిక పరిస్థితుల 12·
మీద ఉంటుందని, అట్లాగు కాదని చెప్పడానికి వీలుండదని నేను మనవి మ·
చేస్తున్నాను· రైల్వే చార్జీలు పెంచారు· డీసెలు పెంచారు· పెట్రోలు ధర పెంచారు· వీటన్నింటి ప్రభావం స్టేట్ బడ్జెట్ మీద పడదా అని అడుగుతున్నాను· టెలిఫోన్సు విషయంలో ట్రంకుకాల్స్ రేట్సు పెంచారు· కమ్యూనికేషన్సుమీద దాడిజరిగింది· 30 లక్షల టన్నుల రైస్ ఆల్విన్ నిసాన్ వేన్‌మీద రాష్ట్రములో ఎక్కడకైనా ఫెయిర్‌ప్రయిస్ షాప్స్‌కు పంపాలంటే రవాణా ఛార్జీలు పెరగవా అని ఆర్థికమంత్రి శ్రీ రోశయ్యగారిని అడుగుతున్నాను· కేంద్రంవేసే పన్నులమీద,పెంచేరేట్లమీద దానికి అనుగుణంగా స్టేటుమీద మంచి గాని,చెడుగాని ఉంటుందని మీకు మనవిచేస్తున్నాను· 1000 కోట్లరూపాయల నుంచి 10,000 కోట్ల రూపాయలు వరకు పన్నులు పెంచినా స్టేటు మీద కూడా దీని ప్రభావం ఉంటుందా లేదా అనే విషయం ప్రజా ప్రతినిధులు ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను· యింతవరకు వెల్ఫేర్ స్కీమ్సు గురించి ఖర్చుపెట్టిన విషయంలో అటు ప్రభుత్వములో ఉన్నవారు కానీ, అటు ప్రతిపక్షానికి చెందిన వారు కానీ, ప్రతిపక్షంలో ఉండి తరువాత అధికారంలోనికి వచ్చిన వారి కాని భారతదేశంలో ఎవరూ కాని కాదు అనే వారు ఉండరు· ఆ పేద ప్రజానీకం గురించి ఈ భవనంలో కూర్చుని మనం ఆలోచించవలసిన బాధ్యత ఉంది· 1983 సంవత్సరములో 66 లక్షల రూపాయలు అప్పటి ఆర్థిక పరిస్థితిని బట్టి పబ్లిసిటీ మీద ఖర్చు పెట్టడం జరిగింది· 1989-90 సం·రములో 167 లక్షల 84 వేల రూపాయలు ఖర్చు

పెట్టడం జరిగింది. 167 లక్షల 84 వేల రూపాయలు చాలలేదు. తెలుగు సమాచారం పబ్లిసిటీ కోసము వీరుచేసిన ఘనమైన పనులు గురించి, ప్రతి రోజూ పేపర్సులో నిలువెత్తు ఫొటోలు ఎడ్వర్‌టైజ్‌మెంటు యివ్వడం, ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి మొదలైన పేపర్సులో పేజీకి పేజీ ఎడ్వర్ టైజుమెంటు యిస్తే ఎంత ఖర్చు అయినదో బహిరంగంగా చెప్పమనండి. మూడు కోట్ల రూపాయలు దాకా ఖర్చు పెట్టడం జరిగింది. 1990 సంవత్స రమువరకు నాలుగున్నర, అయిదు కోట్లవరకు ఖర్చు పెడితే రాష్ట్రప్రజలకు రాష్ట్రములో లెక్క చెప్పవలసిన అవసరం ఉందా లేదా? మనం పరిపాలన నడుపుతున్నామా లేదా? అని ఆలోచించవలసిన అవసరం ఉంది. యింతవరకు దీనిమీద ఎంత ఖర్చు పెట్టాము అనే విషయం చెప్పాలి. ఆ వారసత్వాన్ని సరిదిద్దాలి. గత ప్రభుత్వము ఎంత వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండెచరు చేసింది? ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంటు వయస్సు 58 సంవత్సరముల నుంచి 55 సంవత్సరములకు తగ్గించినందువలన వారిని యిండ్ల దగ్గర కూర్చోబెట్టి వారికి పే చేయడం వలన టాక్సు కట్టే ప్రజలకు చెప్పవలసిన జవాబుదారీ ఉందా లేదా? ఎన్ని కోట్ల రూపాయలు వారిగురించి ఖర్చు పెట్టినారు అనే విషయం రేపు ప్రొద్దున ఈ సభలో ఆర్థికమంత్రి రోశయ్యగారు తెలియ చేయాలని కోరుతున్నాను. యింటి దగ్గర యన్.జి.ఓ.లను కూర్చోబెట్టి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారికి డబ్బు పే చేయడం జరిగింది. గ్రామాధికార్ల వ్యవస్థను రద్దు చేసినప్పుడు వారు సుప్రీంకోర్టుకు పోతే వారికి డబ్బు యివ్వాలని సుప్రీంకోర్టు డైరెక్షను ప్రకారం వారికి ఎంత డబ్బు కట్టారో చెప్పాలి. యిది అంతా ఎవరి డబ్బు? ప్రజలు కట్టిన డబ్బు కాదా అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వాలు, భారతదేశం ప్రభుత్వం ఏదో ఉద్ధరిస్తారు అంటే ఎవరూ నమ్మరు? ఒకసారి క్రిందికి పోవచ్చు. ఒకసారి పైకి పోవచ్చు. ఆర్థిక పరిస్థితుల విషయంలో ఎవరు నమ్మేవారు లేరని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి కాగానే అనేక సభలలో చెప్పారు. మమ్మల్ని తిడుతూ ఉంటే మాకు అర్థము కాలేదు. వెనుక సోషలిస్టులు, బ్రహ్మాండమైన ఆర్థికవేత్తలు, నిపుణులు ఎవరో ఉన్నారనుకున్నాము. కార్పొరేషన్లు రద్దు చేయడం, కౌన్సిలు రద్దు చేయడం — రద్దుల వలన ఏదైనా ఎఫిషియన్సీ పెరుగుతుందేమో అని అనుకున్నాము. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ తగ్గి రాష్ట్రానికి నిలువ డబ్బు వస్తుందని అనుకున్నాము. చివరకు రూపాయి కూడా మిగిలిన పాపాన పోలేదు. బిల్డింగులు, ఫర్నిచర్సు, ఉద్యోగులు అట్లాగే ఉన్నారు. క్రొత్తగా బర్డెన్ తెచ్చిపెట్టారు. 303 సమితులు ఉంటే, వాటికి సరియైన బిల్డింగులు లేక, 'కావలసినటు వంటి స్టాఫ్ లేని సమయంలో దానికి యింకా నిస్సహాయంగా చేయకుండా,

దానిని మోడరన్ వ్యవస్థగా తీర్చిదిద్దకుండా, గత ప్రభుత్వము 1200 మండలాలు అని ఏర్పాటుచేసి, హెడ్‌క్వార్టర్సులో సరియైన బిల్డింగులు లేక, డాక్టర్సు లేకపోయినా, హాస్పిటల్స్ లేకపోయినా, పోలీసు స్టేషన్సు లేకపోయినా, వాటి పేరు చెప్పి.......

శ్రీ యం. రఘుమారెడ్డి:- 1200 మండలాలు కాదు, 1104 మండలాలు.

Sri P. Venkata Rao:- Mr. Raghumareddy, I am not inviting any running commentary from you. While you are allowed you can speak. మండలాలకు పెట్టిన ఖర్చు ఎంత? సమితులకు పెట్టిన ఖర్చు ఎంత అనే విషయాలు పెద్దలు రోశయ్యగారు రేపు చెప్పే సమాధానంలో చెప్పాలి. రాష్ట్ర బడ్జెట్ 1445 కోట్ల రూపాయలు అని అంటే కాదు. యింతకు ముందు జరిగిన దాంట్లో ప్రజలకు వెళ్ళవలసిన. ఎంత దుర్మార్గముగా ఖర్చు పెట్టారు? గత సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టారు; యింకా ఎంత డబ్బు కావలసి ఉంది. కర్షక పరిషత్తును తీసుకుని వచ్చారు. కర్షక పరిషత్తుకు ఎంత ఖర్చు పెట్టారు? యింకా ముందున్నటువంటి మార్కెటింగు కమిటీస్ ఎడ్మినిస్ట్రేషను పరిస్థితి ఏమిటి. క్రొత్తగా వారు చేసినటువంటి ఆలోచన మూలముగా రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఎక్స్‌పెండెచరు పెరిగిందో తమరు తెలియచేయవలసిన అవసరం ఉంది రాజకీయంగా ముఖ్యమంత్రి పదవికి, మంత్రుల పదవులకు రావడం మంచిదే. కాని ప్రజలనుంచి వచ్చే సవాళ్ళను స్వీకరించి వాటికి జవాబు చెప్పే దమ్ము ఉంటే రావడం మంచిది కాని లేకపోతే రావడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. యిట్లాంటి పరిస్థితులలో యింతవరకు జరిగిన సోషల్ వెల్ఫేర్ ఏక్టివిటీస్ గురించి - వాటిని ఫుల్‌ఫిల్ చేయకుండా ఉండాలనికాని, రెండు రూపాయల కిలో పథకాన్ని గురించిగాని ఎవరు వ్యతిరేకి కారు. అది జరిగేది కాదు. కాంగ్రెసు పార్టీ, శాసనసభ్యులు రాష్ట్రప్రజల తరఫున ఈ పథకాలన్నీ కొనసాగిస్తారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం వలన వెనుకకు పోయే పరిస్థితులు లేవని రెచ్చగొట్టి, ట్విస్ట్‌చేస్తే ప్రజలువినే పరిస్థితుల్లో లేరని మనవి చేస్తున్నాను. వాళ్ళతో వాళ్ళతో గూడుపుఠాణీ చేసే విధానమేమీ కాదు. 30 లక్షల టన్నులు యఫ్.సి.ఐ. ద్వారా ప్రొక్యూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నది. అంతకు ముందెప్పుడయినా కేంద్ర ప్రభుత్వానికి ఇన్ని లక్షల టన్నులు మేము ఇక్కడ మరల ప్రొక్యూర్ చేయగలిగామని చెప్పినటువంటి ఒకమాటయినా వుందాయని అడుగుతున్నాను. వట్టి కథకాదు నేను చెప్పేది. ఈవాళ లక్షల టన్నులకు పర్మిషన్ ఇచ్చి ప్రొక్యూర్ చేయమంటే - ఆవిధంగా చేసేటటువంటి

స్కీము ఏదయితే వుందో దాన్ని ఇంకా ఈ రాష్ట్ర ప్రభుత్వము ఎఫెక్టివ్‌గా అమలు జరుపుతుందని చెప్పేటటువంటి దమ్ము ఈ ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను. ఇది వట్టిమాట కాదు. ఇటువంటి మాట ఎప్పుడయినా గత ప్రభుత్వము చెప్పిందా? ఎక్కడయినా బియ్యం లేకపోతే, కేంద్రము మీద దాడిచేసిన పరిస్థితి తప్ప. ఇక్కడ ఎఫిసియెన్సీని పెంచుకొని, ప్రొడక్షన్ పెంచుకొని, ఇక్కడ డిస్ట్రిబ్యూషన్ సిస్టాన్ని మెరుగు చేసుకోవాలనే పరిస్థితిని గురించి ఒకరోజు అయినా ఆలోచించారా? ఎంత దారుణమైన పరిస్థితిలో అడ్మినిస్ట్రేషన్‌ని నడిపించారో మిత్రపక్షాల వారిని ఆలోచించుకోమని కోరుతున్నాను. మనకున్నది నాచురల్ సర్‌ప్లస్ కాదు. మనము రెండు రూపాయలకు కే.జి. బియ్యమును ఇవ్వాలని కోరినప్పుడు, అక్కడ అవతల ప్రొడక్షన్‌ను పెంచుకోవలసిన అవసరముంది. గత ప్రభుత్వము ప్రొడక్షన్ పెంచుకోడానికి ఏదయినా ఒక కార్యక్రమాన్ని తీసుకొన్నారాయని అడుగుతున్నాను? ఇర్రిగేషన్ ప్రాజెక్టులని ఎన్ని పూర్తిచేశారో చెప్పమనండి. అదేవిధంగా ఎన్ని పవర్ ప్రాజెక్టులని పూర్తిచేశారో చెప్పమనండి? ఏమీ చేయకపోగా, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద 3-4 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకుంటే అటు ఖమ్మం జిల్లా, ఇటు కృష్ణా జిల్లాలలో వున్న మెట్ట ప్రాంతాలన్నింటికి నీరు రావడానికి సిద్ధంగా వుంటే, 1982లో 70-80 అడుగుల డీప్‌కట్ త్రవ్వి, లక్షల ఎకరాలు సాగుకు సిద్ధంగా వుంటే, అక్కడున్న సిబ్బందిని తీసుకొనిపోయి, తెలుగు గంగకు పెట్టి, డబ్బును మొత్తం డైవర్ట్‌చేసి, 8 సంవత్సరాల పంట కాలాన్ని వృధా చేసిన ప్రభుత్వాన్ని పీనలైజ్ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అంతకు ముందు ఖర్చు పెట్టినటువంటి, సుమారు 18-20 కోట్ల రూపాయలను గంగలో కలిపారని మనవి చేస్తున్నాను. ఈ రోజు పెద్దలు రోశయ్యగారికి మనవి చేసేది ఏమిటంటే, అంతకు ముందు ఖర్చు చేసిన డబ్బుకు ప్రతిఫలాన్ని మీరు తీయగలరా? అంతకు ముందు ఖర్చుపెట్టిన నీరు వెళ్ళని దానికి కాదు నేను అడిగేది. లెఫ్ట్ కెనాల్ మీద ఖర్చుపెట్టిన దాన్ని గురించి అడుగుతున్నాను. కొత్తగా నీరు పెట్టాలని ఖర్చుపెట్టిన దానిమీద 8 సంవత్సరాల కాలము లేట్ చేసినందువల్ల రాష్ట్రములో ఎవరు నష్టపోయారు? ప్రొడక్షన్ రావడానికి మీకు ఎక్కడ అవకాశముందో దానికి ప్రయత్నం చేయాలి. ఖమ్మం జిల్లా నుండి రావలసిన నీరు, మరల ఇది రాజకీయ ఎత్తుగడ. ఆ డీప్‌కట్ మొత్తం పడిపోతే, అక్కడ మరల పునాది రాయి కాదు వేసేది, అక్కడొక స్థూపమును కట్టి, శాశ్వతంగా స్థూపాలు నిలిచిపోవాలనే కోరికతో మరల ఒక స్థూపాన్ని కట్టారు. కాని దాన్ని ఓపెన్ చేయలేదు. ఆ స్థూపము మీద పేర్లు వ్రాయలేదు. స్థూపాల సోకున్న

కోరిక, పనుల మీద లేకుండా పోయింది. చండ్రా రాజేశ్వరరావు గారు కష్టపడి సాధించిన 2 వేల ఎకరాల భూమిని పంచడానికి సమయం వస్తే, స్తూపం కట్టించడంలో వున్నటువంటి విలువ, పోరాడి సంపాదించిన భూమిపైన విలువ లేకుండా పోయింది. అనేక భూక్రాంతి ఉద్యమాల తరఫున కొన్ని వేల ఎకరాల భూమిని పంచడానికి సిద్ధపడితే అక్కడి పేద ప్రజలకు మట్టి కొట్టడానికి తయారయ్యారు తప్ప. – అక్కడ లక్ష రూపాయలు పెట్టి స్తూపాన్ని కట్టించుకొన్నారుతప్ప, 1800 ఎకరాల భూమిని ఒకేరోజున పంచు తున్నామని చెబితే, 200 ఎకరాల భూమిని కూడా వారి చేతికి అప్పగించలేము. స్తూపాలను ఎందుకొరకు కట్టారు? ఎవరికోసము కట్టారు? లక్షల రూపాయలు – 5-6 వేలుకాదు. వెళ్లి చూడండి మీకు ఎప్పుడయినా అవకాశమొస్తే నేను తీసుకొని వెళ్తాను. ఆ స్తూపాలను చూపెట్టవా... రండి. ఒకసారి చరిత్రను ఆలోచన చేసుకోండి. ఆంధ్రుల చరిత్ర ఆలోచన చేస్తే స్తూపాలలో లేదు. పెద్ద పెద్ద విగ్రహాలలో లేదు రఘుమారెడ్డిగారూ కాకతీయులు గతించిపోయారు. నైజాం గతించి పోయారు. ఇంకా చా... మంది గతించి పోయారు. ఈ చరిత్రలో వారిని గురించి తలచుకొనే వా... లేరు. చెప్పుకొనేవారు లేరు. ఒక మంచి పని గురించి, ఆ చరిత్ర గురించి గుణపాఠం నేర్చుకోవలసివుంది. మనము ఇంత గొప్పగా బొమ్మల... పెట్టుకుంటూవుంటే, అసలు ఏ బొమ్మలను లేకుండా, రాళ్ల ప్రక్క... బొమ్మలను మొక్కుతున్నారు. వరంగల్ జిల్లాలో సమ్మక్క – సారక్క జాతరకు 12-20 లక్షల మంది వచ్చి వారిని దర్శించి పోతూవుంటారు. అంతమంది ఎందుకు అక్కడకు వస్తారు? కాకతీయులు వారిని చంపి, అక్కడ స్తూపాన్ని కట్టారా? లేదే. 10 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కాకతీయులు అక్కడ ఏవయినా చేయడం జరిగిందా? లేదు. ఇద్దరు ట్రయిబల్స్ వారికి ఎదురు తిరిగినందువల్ల ఆ ఇద్దరు ఆడపిల్లలను అక్కడ ముక్కలు ముక్కలుగా నరికారు. ఎన్నో సంవత్సరాలు గడిచినా కూడా ఈరోజు వరకు కూడా 20 లక్షల మంది పేదవారు పోగవుతూవున్నారు. ఎక్కడుంది మీ చరిత్ర? 7 సంవత్సరాల పరిపాలన చేసిన తరువాత చూస్తే, స్తూపాలు మాత్రమే మిగులుతున్నాయి. ఈవాళ రోశయ్యగారి నెత్తిమీద, పడింది ఏమిటంటే, అప్పులు, సప్పులు తీర్చవలసిన పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్ర ప్రజలు ఎకౌంటబుల్‌గావుండాలని అనుకొన్నప్పుడు, మనము ఖచ్చితంగా పరిస్థితులను, ఆర్థిక అంచనాలను వేయవలసిన అవసరముంది. ఈ రోజున పెరిగిన ఆయిల్సు, కిరోసిన్ పెరగదని అన్నారు. ఖచ్చితంగా కిరోసిన్ మీద పెంచే అవకాశముంది. పెరిగి తీరుతుంది. దీన్ని ఎవరూ ఆపలేరు. ఈనాడు విశాఖపట్టణము నుండి విజయవాడకు లేదా హైదరాబాదుకు కిరోసిన్ వస్తే

దీనిమీద ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్ ఎవరు భరించాలని అడుగుతున్నాను? సెంటర్ దీనిమీద ఎక్కడా ఒకమాట చెప్పలేదు. ఇది తిరిగి సామాన్యుడి దగ్గరకు కిరోసిన్ వెళ్లితే, స్టేట్ గవర్నమెంటు అయినాకూడా కిరోసిన్‌కు తప్పకుండా పెంచి తీరుతుందని మనవి చేస్తున్నాను. అంటే, ఈ నాలుగింటికి మాత్రమే పెంచాము. కిరోసిన్‌కు పెంచలేదని ఒక పెద్ద ఐటంగా, చెప్పినంత మాత్రము చేత, కిరోసిన్‌కు పెంచకుండా వుండడం ఎట్లా సాధ్యమవుతుందని అడుగుతున్నాను? యింకో పెద్దాయన చెప్పారు. వెయ్యి కోట్లు ఇస్తే, ఫేజుడు మ్యానర్‌గా – దండావతే గార్లు పెద్దలు చెప్పినట్లుగా, దాన్ని మనము ఒప్పుకుంటే, ఈ లోను వెయివింగ్, వెయ్యి కోట్లు ఏ ఫేజుడు మ్యానర్‌లో మీరు ఎట్లా ఇస్తారు? మరల వచ్చే సంవత్సరంలో కూడా మీరు అప్పులు అట్లాగే తీసుకొని అప్పులు కట్టవద్దని అంటే మనం, ఈ దేశంలో ఎంకరేజ్ చేస్తున్నట్లేనని ఒక ఆర్థిక శాస్త్రవేత్త, 'దీపక్ నాయక్' గారు చెప్పడం జరిగింది. మొత్తంమీద ఇది పోటీ పరిస్థితి కాకపోయినా, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి మనం అంచనా వేసుకొన్నప్పుడు, పెద్దలు రోశయ్య గారికి మనవి చేసేది ఏమిటంటే, ఏ బడ్జెటు అయినా, ఎవరు ప్రెజెంట్ చేసినా, అసలు బడ్జెటు ఈ రు. 1445 కోట్లేనా ఈ రాష్ట్ర ప్రజలు క్రియేట్ చేసేది? ఈ రాష్ట్ర ప్రజల యొక్క సంపద ఏదయితే వుందో, ఎవరి దగ్గర నుండి ఉత్పత్తి జరుగుతున్నదో, ఆ ఉత్పత్తి తిరిగి ప్రజలకు వెళ్లే పరిస్థితులు ఎట్లా వున్నాయనేది మనం అంచనా వేసుకోవలసి వుంది. కాని నాకు అర్థం అయినంతవరకు, ఆలోచించుకుంటే, ఎన్ని బడ్జెట్లు మనం ప్రెజెంటు చేసినా, ఇవన్నీ కూడా పైపైన మనం చేసిన ఆర్థిక పరిస్థితులను సరిపుచ్చుకోవడంతప్ప, నిజంగా ఈ దేశంలో ఎవరయితే ఈ సంపదకు కారణం అవుతున్నారో, ఆ మనిషికి ఆ సంపద దక్కడం కోసం మనము బడ్జెటును తీవ్రమైన ధోరణిలో అవలంభించడం లేదు. పేదవారికి ఎవరయితే డెవలెప్పింగ్ కంట్రీస్‌లో పేదవారికి అందేదాని కోసం–మనము బడ్జెటులో కొన్ని వర్గాలను చేంజ్ చేసుకొంటూ ముందుకు వెళ్లడం కోసం రాష్ట్ర ప్రభుత్వము గాని, కేంద్ర ప్రభుత్వముగాని, తయారు కావడం లేదు. ఈవాళ మనం పన్నులు వేయడానికి బడ్జెటు వేస్తూ వుంటే, ఏ వర్గం ఏమి అనుకొంటున్నదనేది ఆలోచన చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. అసలు పన్నులు లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడం సాధ్యమవుతుందా? పేద ప్రజలకు న్యాయం చేయడానికి సాధ్యమవుతుందా ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను. గతములో 1955–62కి ముందు మనం ఆలోచిస్తే ప్రతి [illegible]మంత్రిగారు పన్నులు వేసిన రోజులు ఉన్నాయి. కాని ఇప్పుడు మనం పన్నులు వేయడానికి భయపడుతున్నాము. ఈ బడుగువర్గాల మీద డైరెక్టు

టాక్సేస్ లేకుండా వారికి ఇబ్బంది లేకుండా వారి జీవిత విధానం మీద ఇబ్బంది లేకుండా మనం వేరే మార్గాలలో పన్నులు తీసుకువచ్చి ఆ పెద్ద వర్గాలను కంట్రోలు కనుక పెట్టకపోతే పేద ప్రజలకు న్యాయం చేసే పద్ధతి లేదు అని మనవి చేస్తున్నాను. రెండవది, ఇది ఇక్కడ రిలవెంటు కాదు గాని పూర్వం ఎప్పుడో స్వతంత్రం రాకముందు బడ్జెట్ ఎట్లా పెట్టారో ఈ రోజు కూడ బడ్జెట్ ప్రెజంటేషను అట్లాగే ఉండాలని కాని జి.ఓ.లో గాని కాన్‌స్టిట్యూషనులోగాని ఎక్కడైనా వ్రాశారేమో నాకు తెలియదు. మొన్న జరిగిన సంఘటనలను బట్టి నేను మనవి చేస్తున్నాను. దీనిని ఆలోచించమని కోరుతున్నాను. బడ్జెట్ ఎక్కడిది అయితే అక్కడ ముఖ్యమంత్రిగారు, ఫైనాన్సు మినిష్టరు, సెక్రటరీ కూడి క్యాబినెట్‌లో ఎప్పుడైతే నిర్ణయాలు తీసుకుంటారో అదే రోజున మనకు ఆ పుస్తకాలు ఇవ్వవలసిన అవసరం లేదు అని అనుకుంటున్నాను. ఆ రోజునే ఆ క్షణమే 10 నిమిషాలలోనో, 5 నిమిషాలలోనో మన చేతిలో పుస్తకాలు ఉండే అవసరం ఎందుకు ఏర్పడుతుందో నాకు తెలియదు. తరువాత రోజు కావాలి అంటే తిరిగి కాపీలు ఇవ్వడానికి మనకు అవకాశం ఉంది. వారు చదివినప్పుడు ముందు మనం వినవచ్చు. ~ నోటు చేసుకోవచ్చు. ఈవేళ టాక్సేషన్ లేదు కాబట్టి సరిపోయింది. అసలు బడ్జెట్ అనేది ముఖ్యమంత్రిగారికి, ఫైనాన్సు మినిష్టరుకి, ఫైనాన్సు సెక్రటరీకి తప్ప మరొక నర మానవుడికి అవసరం లేదు. మూడు కాపీలు రిటెన్‌వి అయినా సరే, టైపు చేసినవి అయినా సరే ఉంటే చాలు. కాబట్టి ప్రతి బడ్జెట్ అట్లాగే ఉండాలని ఎక్కడా వ్రాసిలేదు. ఉండి తీరాలని ఏమీ లేదు. ఇది మొట్టమొదటిసారిగా ప్రయోగం చేయాలి. నేను రోశయ్యగారికి మనవి చేస్తున్నాను. వచ్చేసారి అయినా ఈ ముగ్గురు మధ్య వచ్చే సలహాలు అన్నీ కూడబలుక్కుని ఇట్లా ఉంటే బాగుంటుంది అని అనుకుని దానిని మీరు, సెక్రటరీగారు కూర్చుని వ్రాసుకుని ముఖ్యమంత్రిగారికి చూపించి ఇక్కడ ప్రెజెంటుచేసి తరువాత కాపీలు అందజేస్తే పరవాలేదు అని మనవి చేస్తున్నాను. దీనిని ఎక్స్‌పరిమెంటల్‌గా బిగిన్ చేయాలి. ఎక్కడో ఒక చోట మనం ప్రారంభం చేయకపోతే పెద్ద పెద్ద వర్గాలు బాగుపడే దానికి ఇప్పుడు అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఇందాక ఎవరో మాట్లాడుతూ పెట్రోలు బంకుల విషయం మాట్లాడారు. గత రెండు రోజుల నుంచి ఈ హైదరాబాదు నగరములో చూస్తున్నాను. కావాలని డిలే చేయడం సిగరెట్లు, స్టోరు చేయడం జరుగుతూ ఉంటుంది. అసలు బడ్జెట్ ఎట్లా ఉంటుందో రెండు నెలల క్రితమే అందరికి అర్థమవుతుంది. ఖచ్చితముగా లగ్జరియస్ గూడ్సుమీద టాక్సు పడుతుంది. రైతుల బడ్జెట్ అంటూనే ప్రతి వస్తువుమీద పడుతూనే ఉంటుంది. సీక్రెట్‌గా బడ్జెట్ మీద ఉండాలి అని తెలుసుకున్నప్పుడ

ఈ ముగ్గురి మధ్య తప్ప మరొకరికి తెలియవల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఇది పోలసీకి సంబంధించిన విషయం కాబట్టి ఇక్కడితో వదిలివేస్తాను. అన్నిటికంటే మించి ఇప్పుడు బడ్జెట్ రు. 1440 కోట్లు అంటే అది చాల మీగర్ ఎమౌంటు. దీని వల్ల మొత్తం రాష్ట్రంలో ఉండే ఆరు కోట్ల మంది ఆర్థిక విధానం మీద వారి ఆర్థిక సమస్యలు పరిష్కారం కావాలి అంటే నేను చెప్పలేను గాని మనం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది అధ్యక్షా. అన్‌ఎంప్లాయిమెంటు విషయం మనం మాట్లాడుకుందాము నాకు అర్థము కానిది ఏమిటంటే అన్‌ఎంప్లాయిమెంటు అనేది డెవలప్‌డు కంట్రీలలో ఎప్పుడైనా బాగా ఉన్న దేశంలో సంపద బాగా పెరిగిన దేశంలో సోమరిపోతు తనం వచ్చి అక్కడ ఏదైనా అన్‌ఎంప్లాయిమెంటు ఉండే దానికి అవకాశం ఉన్నది. ఇండస్ట్రియలైజు అయి ప్రతి మనిషి శ్రద్ధగా కూర్చుని పనిచేసే అవసరం లేదు కాబట్టి కూర్చునే పరిస్థితి ఎక్కువ ఏర్పడుతుంది కాబట్టి అక్కడ ఏదైనా అన్‌ఎంప్లాయిమెంటు ఉండే దానికి అవకాశం ఉంటుంది. లేదా ఆఫ్రికన్ కంట్రీస్‌లాగ కడుపేదరికంతో ఏ ఇతోపియాలాగానో అసలు సంపద ఏ రకముగాను అభివృద్ధి చేయలేనటువంటి పరిస్థితిలో ఉన్న దేశంలో అన్‌ఎంప్లాయిమెంటు ఉండేదానికి అవకాశం ఉంటుంది. అసలు మన దేశంలో అన్–ఎంప్లాయిమెంటు ఏమిటో అసలు నాకు బుర్రకి ఎక్కడంలేదు. చదువుకున్నవారు లక్షలాది మంది టెక్నికల్ గ్రాడ్యుయేట్సు కాకుండా పోస్టు గ్రాడ్యుయేట్సు దగ్గర నుంచి మనకు ఉన్నారు. అట్లాగే మనకు కావలసినటువంటి రా మెటీరియల్ ఉంది. కావలసినటువంటి టెక్నికల్–నో–హౌ ఉంది. మనకు సంపద ఉంది. మనకు కావలసిన లాండు ఉంది. మనకు కావలసిన వాటరు ఉంది. కాని ఈ రోజున ఇంకా అన్–ఎంప్లాయిమెంటు అనే దాని మీద మనం మాట్లాడుతున్నాము అంటే ఎక్కడో ప్రణాళికా విధానంలో అయినా తప్పు ఉండాలి లేకపోతే మన ప్రజలలో అయినా తప్పు ఉండాలి. మనం అంతరాత్మ పరిశీలన కనుక చేసుకోలేకపోతే కొద్ది రోజుల తరువాత ఇది మహమ్మారిలాగ మారి ఈ రాష్ట్రంలో 28 లక్షలు అన్–ఎంప్లాయిడు ఉండడం కాదు మొత్తం భారత దేశంలో 10 కోట్ల మిలియన్లు వారు 9.3 కోట్ల మిలియనులు అంటే 9 కోట్ల 30 లక్షల మంది మొత్తం నిరుద్యోగులు ఈ దేశం మొత్తం మీద ఉంటే అది మహమ్మారి. మొత్తం ఈ దేశంలో ఉన్న ఈ రాజకీయ వ్యవస్థని, ఆర్థిక వ్యవస్థని, మొత్తం సాంఘిక వ్యవస్థని మ్రింగేదే తప్ప ఎవరిని కూడ క్షమించేది కాదు అని మనవి చేస్తున్నాను. దీనిమీద తీవ్రమైన ఆలోచన జరిగితీరాలి. ఇది కూడ నా ఒక్కడి వల్ల అయ్యేది కాదు. లేకపోతే మరొకడివల్ల అయ్యేది కాదు.

అండర్ డెవలప్‌డు కంట్రీలో అన్-ఎంప్లాయిమెంటుకి మీనింగు ఉంది డెవలపుడు కంట్రీలో అన్-ఎంప్లాయిమెంటుకి మీనింగు ఉంది డెవలపింగు కంట్రీలో అన్-ఎంప్లాయిమెంటు ఉండడానికి వీలులేదు ఈ పరిస్థితిని చక్కదిద్దే దాని కోసం ఈ రాష్ట్రంలో మనం ప్రయత్నం చేయాలి. మిగతా రాష్ట్రాలలో ఎట్లా ఉన్నదో మనకు తెలియదు గాని ముఖ్యంగా ఈ అన్-ఎంప్లాయిమెంటు పరిష్కారం చేయడంలో అగ్రికల్చరల్ లేబరుకి ప్రయారిటీ కనుక ఇవ్వకపోతే మళ్లీ డిఫరెన్సు పెంచిన వాళ్లము అవుతాము మనిషికి ఉండేటటువంటి పర్ డే ఇన్ కం ఏదైతే ఉందో అర్బనులోను ఇటు రూరల్ లోను కూడ మనం పెంచినవారము అవుతాము కాబట్టి ఫస్టు ప్రయారిటీ మనం రూరల్ సెక్టారుకి ఇవ్వవలసినటువంటి అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అగ్రికల్చరల్ లేబరుకి మనం ఎక్కువ ప్రయారిటీ ఇచ్చి అక్కడ అన్-ఎంప్లాయిమెంటుని మనం సాల్వుచేయవలసిన అవసరం ఉంది కనుక అక్కడ వర్కు ఎక్కువ చూపించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. రైటు టు వర్కు. ఈ రైటు టు వర్కు ఏమిటో నాకు బోధపడడంలేదు. ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము అంటున్నారు. ఇది నాకు అంతకన్న అర్థము కావడంలేదు. బాగారెడ్డిగారు, నేను మహారాష్ట్ర వెళ్లాము. అక్కడ ఏదో మినిమమ్ ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము అంటే దానిని స్టడీ చేయడానికి వెళ్లాము. ఫుడ్ ఫర్ వర్కు క్రింద ఏదైతే కేంద్రం గోధుమలు ఇస్తున్నారో దానినే వాళ్లు మినిమమ్ గ్యారంటీ స్కీము ఫుడ్‌ఫర్ వర్కు క్రింద ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీమువారు చేశారు. ఆ సెక్రటరీతో మాట్లాడితే తేలింది ఏమిటంటే అక్కడ ఎవరికైతే గ్రామాలలో పనిలేదో వారికి పని చూపించలేకపోతే రోజుకి రూపాయి, రెండు రూపాయలు ఫ్రీగా ఇచ్చేయడం. ఈ రాష్ట్రములో ఎంతమంది పేద ప్రజలకు డబ్బు ఇచ్చారు అని మేము అడిగాము ఒక్కరూపాయి కూడ ఇవ్వలేదు అని చెప్పారు. రెండు సంవత్సరాలు తరువాత వారికి స్కీము అయిపోయిన తరువాత కూడ లేదు. అంటే ఆ అవసరం ఆ రూపాయి, రెండు రూపాయలు అవసరం ఆ ప్రజలకు కలగలేదు. కలిగే దానికి అవకాశం లేదు. అంటే అవి అన్ని పేపర్లమీద మనం వ్రాసుకుని మన ప్లానింగు కమిషన్‌ని మనం మోసము చేసుకోడానికి పనికి వస్తుందే తప్ప. ఈ వేళ అర్థముకాని లెక్కలు అన్నీ చూపించి పెద్దపెద్ద ఎక్స్‌పర్టుల డయగ్రములువేసి మనలను మనం మోసం చేసుకోవడం. అందుకనే నేను మనవిచేస్తున్నాను అందుచేతనే మనం బడ్జెట్ దృష్టిలో పెట్టుకుని మినిమమ్ ఎంప్లాయిమెంటు ప్రోగ్రాముని జాగ్రత్తగా అగ్రికల్చరల్ లేబరుకి సంబంధించి వర్కు ఓరియంటెడ్‌గా ఈ రోజ్‌గార్ కలిపి

మనం ఏదైనా ముందుకి వెళ్ళేటట్లు చేసుకునే దానికి అవకాశం ఉందని
మనవిచేస్తున్నాను. దీనికి ముఖ్యమంత్రిగారు రాగానే 25 కోట్ల రూపాయలు
ఎంప్లాయిమెంటు స్కీము క్రింద వారు ప్రకటించడం జరిగింది. సెట్విన్‌కి
ఇవ్వడం బాగానే ఉంది. కాని దానికి ఎక్కవుంటబిలిటీ ఉండాలి. సెట్విన్‌కి
ఇచ్చాము. మనం ఎంప్లాయిస్ గ్యారంటీ తీసుకుని మళ్ళీ ఈ 25 కోట్ల
రూపాయలను జనరేట్ చేసుకోగలుగుతామా, లేక నెత్తిన పడకుండా చూసుకో
వలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయం మీకు మనవి
చేస్తున్నాను అసలు మనం పన్నులు వేయలేము. బడ్జెట్‌లో, పెద్దలు
రోశయ్యగారు ఆలోచించమని నేను కోరేది ఏమిటంటే గత 40 సంవత్సరాల
నుంచి మనం పబ్లిక్ సెక్టారు మీద అసలు ఖర్చుపెట్టింది ఎంతో మాకు
ఒకసారి చెప్పండి, డెయిరీ డెవలప్‌మెంటు మీదగాని, ఆర్.టి సి. మీద గాని
లేకపోతే ఎన్నో బిల్డింగులు కడుతుంది అని ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కార్పొరేషను
లేకపోతే ఇంకా ఏవో ఉన్నాయి, ఎన్ని వేల కోట్ల రూపాయలు రాష్ట్రంలో
మనం ఖర్చుపెట్టాము. ఈ రాష్ట్రములో వాటి మీద మనకు రిటర్న్ ఏమీ
లేదు. వాళ్ళని గురించి తల్చుకుంటూ ఉంటే గుండెలు రగులుతాయి. ఈ
రోజున ఆర్.టి.సి.ని మీరు తీసుకోండి. ఆర్.టి.సి.లో ఎందుకు నష్టము
వస్తున్నది? ఎడ్మినిస్ట్రేటివ్ ఇన్ ఎఫిషియన్సీవల్ల వస్తోందా? లేకపోతే
బ్రహ్మాండమైనటువంటి ఎ.సి కండిషన్‌వేసి ప్యాసెంజర్సుని బ్రహ్మాండంగా
సదుపాయంగా చూస్తున్నందుకు వర్కర్సు అందరికి పెడుతుంటే వారికి
నష్టమువస్తున్నదా? రోశయ్యగారికి మనవిచేస్తున్నాను. ఈ మొత్తంయొక్క
రాష్ట్రాన్ని ఈ ఆర్ టి.సి. వారు మూడవవంతు భరించవచ్చు. ఈవేళ ఇదే
ఆర్ టి.సి ని మొత్తం ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చినట్లయితే ఎన్నో వందల
కోట్ల రూపాయలు మనకు ఆదాయం వస్తుంది. అంతమాత్రంచేత డి నేషన
ల్జైజు చేసుకుంటూ జాతీయ విదానానికి వ్యతిరేకంగా వెళ్ళడానికిగాని దానిని
ఎన్‌కరేజ్‌వేసే దానికి గాని ఎవరూ సిద్ధముగాలేము. కాని 40 సంవత్సరాల
12.40 మ. తరువాత కూడ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్, ఐ.పి ఎస్. ఆఫీసర్స్ ఎందరో వీటిల్లో
పనిచేసి, వాటియొక్క ఎఫిషియన్సీని పెంచి మా రాష్ట్రానికి మేము రూ 100
కోట్లు ఇచ్చాము, మీరు ప్రజలకు ఖర్చుపెట్టండనే మాట. అభివృద్ధి కార్య
క్రమాలకు ఖర్చుపెట్టుకోండి అని చెప్పే దానికి సత్తా ఎందుకు లేకుండా
పోయింది? అలాగే ఈ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గురించి మనవి
చేస్తున్నాను. 1972లో కృష్ణాజిల్లాలో ఉన్నటువంటి మిల్క్ ప్రొడక్షన్ ఎంత,
అలాగే 1990లో మిల్క్ ప్రొడక్షన్ ఎంత ఉందో లెక్కవేయండి వెనక్కి
పోతున్నామా, ముందుకిపోతున్నామా? రైతు మామూలుగా పాలుతీసుకువచ్చి

మీ దగ్గరి ఇస్తే నాలుగు రూపాయలు ఇవ్వడానికి కార్పొరేషన్‌కు క్విలేదా. బజారులో కన్‌స్యూమర్‌కి రూ. 5–50, రూ. 6–00 కాని దొరకడంలేదు అదే పాలు. మళ్ళీ మధ్యలో ఫ్యాట్ తీసుకుంటారు. తీసుకుని మొత్తం 100 శాతం ఓవర్‌హెడ్ ఛార్జెస్‌తోటి ఈరోజున ఈ కార్పొరేషన్ నడుస్తూవుంది. ఇది ఈ రాష్ట్రానికి ఒక అవమానకరమైన కార్పొరేషన్‌గా నడుస్తోందని మీకు మనవి చేస్తున్నాను. ఈ రోజున చెప్పడంకాదు, గత 12, 14 సంవత్సరా [illegible] అసెంబ్లీలోను, కౌన్సిల్‌లోను ఈ కార్పొరేషన్ మీద చర్చజరిగింది. [illegible] దీనిని చక్కదిద్దలేకపోతున్నారు? ఈ డెయిరీ డెవలప్‌మెంటు కార్[illegible] రైతాంగము నుంచి పాలను రూ. 5, రూ. 6 లకు కొంటే అనేక వేల మంది రైతులు గ్రామాలలో బాగుపడే దానికి అవకాశం ఉంది. వీరు చేసేటటువంటి దుర్మార్గపు పరిపాలన మూలంగా సంప[illegible] తరబడి నష్టాలతో నడ[illegible] ఉంది. మీకు చెపుతున్నాను. ఈ రాష్ట్ర[illegible] పాల [illegible] రాష్ట్రములో వ్యక్తి పాల కన్‌సమ్‌ప్షన్ ఎంత? ఇదే [illegible]లో 50 ఎమ్.ఎల్. అదే హర్యానాలో 450 ఎమ్.ఎల్. [illegible] మరి మన ఆంధ్రదేశములో ఎంత? కనీసం 50 ఎమ్.ఎల్. కూడా లేదు. [illegible] ప్రజలకు మనం లెక్కవేసి చూసుకుంటే ఎంత మంది [illegible] పాలు [illegible]తున్నారు అంటే 50 ఎమ్.ఎల్. కూడా లేదు. దీనికి కారణం ఏమిటి? పా[illegible] ఉత్పత్తిచేసే రైతాంగము లేకనా, లేక దీనిని పరిశ్రమగా రైతులు తీసు[illegible] నందువల్లనా? కాదు – ఈ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏదయితే ఉందో దానికి ప్రజలపట్ల ప్రేమ, అభిమానం లేనందువల్ల, అడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియన్సీ లేనందువల్ల రైతాంగము సర్వనాశనం అయిపోతోంది, ఈ రాష్ట్రం సర్వనాశనం అయిపోతోంది, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు నాశనమయిపోతున్నాయని మనవి చేస్తున్నాను. ఇది ఒక్కటే కాదు. మీరు [illegible] కార్పొరేషన్‌ను అయినా తీసుకోండి. 'లిడ్‌కేప్' తీసుకోండి, లేక [illegible] కార్పొరేషన్ తీసుకోండి. ఏదైనా బడుగు వర్గాలకు న్యాయం చేసే కార్పొరేషన్ ఒక్కటయినా చూపండి. మనము కార్పొరేషన్ చేసి పెట్టుకొని బ్రహ్మాండముగా ఒక గది కట్టుకోవడం, రూ. 10 కోట్లు ఇస్తే అందులో రూ. 2 కోట్లు అడ్మినిస్ట్రేషన్‌కి ఖర్చు పెట్టుకోవడం తప్ప మనము రూ. 10 కోట్లు ఖర్చు పెడితే తిరిగి వచ్చే సంవత్సరం రూ. 2 కోట్లు ఆదాయం తెచ్చే కార్పొరేషన్ పేరుకి ఒక్కటయినా ఈ ప్రభుత్వం చెప్పగలదా అని నేను చెపుతున్నాను. ఈ ప్రభుత్వానికి సంబంధించిన విషయం కాదు ఇది. ఈ ప్రభుత్వాన్ని నేను అనడం కాదు. అసలు మనం మన యంత్రాంగము ఎట్లా నడుస్తోంది? మనము ఈ యంత్రాంగాన్ని సరిచేసుకోవాలా లేక దీనిని ఇట్లాగే కొనసాగిస్తే ఈ రాష్ట్రానికి ఎంతసేపూ మనము రూ. 1420 కోట్ల బడ్జెట్‌నే పెట్టుకోవాలి.

ఇదే మహారాష్ట్రలో రూ. 2800 కోట్లు లేక రూ. 3000 కోట్లు అన్నది నాకు తెలియడు కాని షుమారుగా దగ్గర దగ్గరగా అక్కడ డబల్ ఉంది. ఈ పరిస్థితులు దేనికి వస్తున్నాయి? మనము ప్రజల నుంచి పన్నులు వసూలు చేసుకొచ్చి ఈ కార్పొరేషన్స్‌లో పెడుతూ ఉంటే వేటి నుంచి డైరక్ట్‌గానూ మేలు లేదు, ఇన్‌డైరక్ట్‌గానూ మేలు లేదు. ఇది ఎందుకని మనవి చేస్తున్నాను? ఈ గవర్నమెంట్‌లో పెద్దలు రోశయ్యగారు - మీరు ఏదో సబ్-కమిటీ వేసుకొని తీవ్రమైన ధోరణిలో ఈ కార్పొరేషన్స్‌ను ఒక సరయినటు వంటి మార్గంలో పెట్టుకోకపోతే ఎవరిని వేటికోసం పెట్టారో వారు సక్రమమైనటువంటి పద్ధతిలో లేరని చెప్పి మీరు నిక్కచ్చిగా అర్థం చేసుకోవాలి. దీనికి ఆర్.టి.సి. ఎగ్జాంపుల్ అని నేను మనవి చేస్తున్నాను. ఒక్క బస్సు ఉంటే బెజవాడలో అతను లక్షాధికారి క్రింద లెక్క. ఒక్క హైదరాబాదు.- కాకినాడ మధ్య బస్సు నడిపిన రోజున ఆ సామాన్యుడు కోటీశ్వరుడయ్యాడు. రెండు బస్సులు - సూపర్‌డీలక్స్ బస్సులు హైదరాబాదు - కాకినాడ మధ్య పేరలల్‌గా నడిపి రోజుకు రెండు వేల రూపాయల ఆదాయం సంపాయించాడు. కానీ, ఈ రోజున ఇన్ని వేల బస్సులు మనకి ఉంటే, వేటిని సరిగా నడిపి కనీసం వాటి మీద వచ్చే ఆదాయాన్ని మీ ప్రజలకు ఖర్చు పెట్టుకోండి, రాష్ట్రానికి జమకడతాము ఈ రూ. 50 కోట్లు తీసుకోండని చెప్పే దానికే లేదు. ఎప్పుడు చూపెట్టినా రూ. 50 కోట్లు, రూ. 100 కోట్లు నష్టం తప్ప మరో పరిస్థితి లేదు. మొట్టమొదట వందల కోట్ల రూపాయలు ఈ కార్పొరేషన్స్‌లో ఇన్‌వెస్ట్ చేశాము. వాటిదగ్గర నుంచి రిటరన్స్ రాకపోతే, ఇండస్ట్రీస్ మీద రాకపోతే ఈ రాష్ట్రములోని పేదవారికి మీరు న్యాయం చేసే దానికి అవకాశం లేదు. ఈ ఇంబాలెన్సెస్ తగ్గేదానికి అవకాశం లేదు. మీరు అనెంప్లాయ్‌మెంట్‌ని తగ్గించే దానికి అవకాశం లేదు. ఎంతసేపు రైతు దగ్గర నుంచి వచ్చే ఉత్పత్తుల సంపద మీదనే ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని బాగుచేస్తారని నేను అడుగుతున్నాను. ఎ.పి.ఐ.డి.సి. ఉంది - దీనికి మనము ఎంత ఇచ్చాము? ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ దగ్గర నుంచి వారు ఎంత తీసుకున్నారు? మనము పవర్ ఇస్తున్నాము కాని రైతులకు, రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటి? వారు చెప్పే పరిస్థితి లేదు. ఏదో నాలుగు పుస్తకాలు అచ్చువేసి మనకు అర్థంకాని భాషలో టేబుల్ మీద పెడితే అయ్యే టటువంటిది కాదు. ఏమి చేశారు, ఎన్ని మిల్స్ సిక్ అయ్యేవి అన్నది చెప్పాలి. జాయింట్ వెంచర్స్‌లో ఎన్ని మిల్స్ సిక్ అయ్యాయి అన్నది చెప్పాలి. అసలు జాయింట్ వెంచర్ ఫ్యాక్టరీలు ఎందుకు సిక్ అవుతున్నాయి? పెద్ద పెద్ద ఎక్స్‌పర్ట్స్ రిపోర్ట్సు, ప్రాజెక్టు రిపోర్ట్సు ఇస్తున్నారు. ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ ఆ రిపోర్ట్సు చూస్తున్నాయి. ఎక్స్‌పర్ట్సు, టెక్నికల్

ఎక్స్‌పర్ట్స్ చూస్తారు. కాని దరిమిలా మూడు సంవత్సరాలు అయిపోగానే – అది ఒక పెద్ద ఆర్ట్ ఆఫ్ మేకింగ్ మని. ఎంతసేపు కాగితములో ప్రాజెక్టు రిపోర్టు చూపిస్తాడు ఆయన. రూ. 10 లక్షలు చూపిస్తాడు. కాగితాలలో మాత్రం అంకెలు చూపిస్తాడు. మొత్తం ఒక కోటో, కోటి ఇరవై లక్షలో రూపాయలు బ్యాంకుల దగ్గర నుంచి పెట్టి కట్టేటప్పుడు మొత్తం సంతకం చూపిస్తాడు. కట్టిన తరువాత రెండు మూడు సంవత్సరాలలో మళ్ళా. రూ. 25 లక్షలు, రూ. 30 లక్షలు నెమ్మదిగా ఇంటి దగ్గర వేసుకుంటాడు, ఆ జాయింట్ వెంచర్‌ను తిరిగి మూసివేసే పరిస్థితి వస్తోంది. ఈ రాష్ట్రములో ఎన్ని ఫ్యాక్టరీలు – ఈ జాయింట్ వెంచర్‌లో ఎన్ని ఫ్యాక్టరీలు ఫెయిల్ అయ్యాయి అన్నది మనము ఎవరూ చెప్పవలసిన అవసరం లేదు. ఐ.డి.సి. ఉన్నటువంటి జాయింట్ వెంచర్స్ ఎందుకు ఫెయిల్ అవుతున్నాయి? ఈ జాయింట్ వెంచర్స్ ద్వారా కనీసం ఒక్క రూపాయి ఆదాయం వచ్చింది మీరు పేద ప్రజలకు ఖర్చు పెడుతుండని చెప్పే పరిస్థితి ఎందుకు లేకుండా పోయిందని అడుగుతున్నాను. మీకు కొల్లేరు పేపర్ మిల్సు ఒక ఎగ్జాంపుల్‌గా ఇస్తున్నాను. ఇది ఏలూరు ఇవతల హనుమాన్ జంక్షన్ దగ్గర ఉంది. ఈవేళ ఈ మిల్లు తెరవాలంటే కనీసం రూ. 4.50 కోట్లు ఉంటే తప్ప మేము తెరవలేము, పనులు చేపట్టలేమని అంటున్నారు. అంతకుముందు ఉన్నవాడు తినిపోయాడు. కొత్తగా వచ్చిన వారు తినిపోయారు. ఫ్యాక్టరీ మాత్రం మూతపడింది. దాని ప్రక్కనే ఉన్న డెల్టా పేపర్ మిల్లు పనిచేస్తూ ఉంటే జాయింట్ వెంచర్‌లో ఉన్నటువంటి కొల్లేరు పేపర్ మిల్లు ఎందుకు పనిచేయకుండా పోయింది? సుమారుగా 1200 మంది అనెంప్లాయిమెంటుకు గురికావలసిన పరిస్థితి వచ్చింది. అంటే ఎన్ని రకాలుగా తప్పు చేస్తున్నామో మీరు ఆలోచించండి. ఈ జాయింట్ వెంచర్స్‌లో ఇంటరెస్టు లేనందువల్ల, అడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియన్సీ లేనందువల్ల అక్కడ ఉన్నటువంటి ఆఫీషియల్స్‌కు ఇంటెగ్రిటీ, కేరెక్టర్ లేనందువల్ల అనెంప్లాయిమెంటుకు గురవుతున్నాము. ఈ రాష్ట్రములో ఆర్థిక పరిస్థితులు దివాళా తీస్తున్నాయి. ఎవరు కారణం దీనికి అనేది మనము అంచనా వేయాలి. వారందరిని టార్గెట్స్ లేకుండా ఒక రెండు మూడు సంవత్సరాలు ఉంచి మళ్ళీ అక్కడి నుంచి ఇంకొక దానికి మేనేజింగ్ డైరెక్టర్‌గా వెళ్ళు అంటే శుభ్రంగా దులుపుకొని ఆయన వెళ్ళిపోతున్నాడు. దీనికి బాధ్యులుగా ఉండడం లేదు. ఒక ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కానివ్వండి, ఇంకొక పబ్లిక్ సెక్టర్‌ది కానివ్వండి – వీటి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచవలసిన అవసరం ఉందని మీకు మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్ విషయం నేను వదలి వేస్తున్నాను. ముఖ్యంగా పవర్ సెక్టర్ విషయములో పులిచింతల విషయం మాట్లాడతాను. 500 మెగావాట్స్ హైడెల్ పవర్ వచ్చేటటువంటి పులిచింతలకు ఇంతకుముందు ఫౌండేషన్ వేశారని పేపర్లో చూశాను. అది ఎంతవరకు కరక్టో నాకు తెలియదు. ఇంతకుముందు ఒకటి రెండు కోట్ల రూపాయలు ఇచ్చారని కూడా పేపర్లో చదివాను. ఇప్పుడు దీనిలో ఏమీ లేదు. 500 మెగావాట్స్ పవర్ రావడానికి వీలు ఉన్నటువంటిది. బాలన్సింగ్ రిజర్వాయర్ పెట్టుకోవడానికి వీలు ఉన్నటువంటిది. దీని గురించి ఈ సభకు మనవి చేస్తున్నాను. బేలన్సింగ్ రిజర్వాయర్‌ను కట్టుకొనడానికి వీలున్నటువంటి పులిచింతల కట్టినందువల్ల ఎక్కడైతే కరువు ప్రాంతాలు వున్నాయో, ఆ ప్రాంతాలకు నీరు ఇవ్వడానికి అవకాశం వస్తుంది. ఈనాడు ప్రతి చుక్క నీటిని మనం ఆదా చేసుకోవాలి. నూనె కంటే నీరు విలువైనదనే భావంతో మనం పనిచేస్తే ఈ రాష్ట్రాన్ని బాగుచేసుకొనేందుకు వీలుంటుంది. ఈనాడు ఫ్లడ్ వచ్చినప్పుడల్లా నీరు పనికిరాదని అనుకోవడం, అట్లాగే కరువు వచ్చినప్పుడు నీరు కావాలని ఆశించడం – ఇది సక్రమమైన పద్ధతి కాదు. ఎక్సెస్‌గా నీరువచ్చినప్పుడు ఏమీ చేయాలంటే మామూలుగా వర్షపాతం వుండి రైతులకు అవసరమైన నీరేకాకుండా కనీసం 30 నుంచి 40 శాతంవరకు అదనపు నీటిననిలువచేసుకొనేందుకు రిజర్వాయర్లు నిర్మించాలి. లేకపోతే రైతాంగాన్నిబాగుచేసే అవకాశంలేదు కాబట్టి ఈ విషయాన్ని గురించి ఒక ఎక్స్‌పర్టు కమిటీ ఆలోచించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈనాడు కొల్లేరు విషయం తీసుకొంటే బాపిరాజుగారు ఎప్పుడూ మునిగిపోతుంటారు. పెద్దలు చెన్నారెడ్డిగారు అధికారంలో లేకపోయినా ఆ ప్రాంతాలలో ఫ్లడ్ వుండగా చూశారు. నేను ఒక్క విషయం మనవి చేయదలచుకొన్నాను. సర్ ఆర్థర్ కాటన్‌గారువుండగా కృష్ణాబ్యారేజ్ దగ్గరనుంచి మూడు కాలువలు త్రవ్వారు. ఏలూరు, బందరు, రెబేస్ కాలువను త్రవ్వారు. అక్కడి బుడమేరు హావాక్ క్రియేట్ చేస్తుంది. వెస్టుగోదావరి, కృష్ణా జిల్లాలలో 2, 3 లక్షల ఎకరాలలో భీభత్సం తెచ్చే పరిస్థితి. దానికి రామిలేరు తమ్మిలేరు మొదలైనవి అక్కడ ముంచే పరిస్థితి ఉంది. రెండు నెలలపాటు సముద్రంలో నీరు కలువకుండా బేక్ వాటర్స్ వుండే పరిస్థితి. అందువల్ల ఫ్లడ్ వాటర్‌ను సరాసరి సముద్రంలో కలపడానికి ఎక్కడినుంచి ఈ మూడు కెనాల్స్ వెడుతున్నాయో అక్కడనుంచి, థర్మల్ స్టేషన్‌నుంచి, తిరిగి తమ్మిలేరు, రామిలేరును కలుపుకొని కొల్లేరు మీదుగా నేరుగా సముద్రంలో కలిపేందుకు 50, 60 కిలోమీటర్ల పొడవుగల కెనాల్‌ను త్రవ్వితే తప్ప రెండు లక్షల

ఎకరాలలో పంటను కాపాడే పరిస్థితి లేదు. దీనిగురించి ఆలోచించకుండా ఎప్పటికప్పుడు వరదలు వచ్చినప్పుడు 5 కోట్లు, 10 కోట్లు ఖర్చుపెట్టడం జరుగుతోంది. అలాకాకుండా ఫ్లడ్ కంట్రోల్‌కు న్యూ కెనాల్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

ఇక ల్యాండ్ రిఫామ్స్‌గురించి ఒక్క విషయం చెప్పదలచుకొన్నాను. ఇది ఒక పెద్ద-ఫార్స్‌గా తయారైంది. ఈ విషయంలో ఒక్క ఉదాహరణమాత్రం చెపుతాను. డాక్టర్ కోదండ రామయ్య చాలా పెద్ద డాక్టర్ ఈ రాష్ట్రంలో. ఒక భూమి విషయంలో ఆ భూమి తనది అని అతను సుప్రీం కోర్టుదాకా పోయారు, ఆ భూమిని సరెండర్ చేయనన్నారు. ఆయన ట్రిబ్యునల్‌లో ఓడి పోయారు. సుప్రీంకోర్టులో ఓడిపోయారు. 70 ఎకరాల మామిడితోట ఈనాడు బేనామీదారుల చేతులలో వుంది. సంవత్సరానికి సుమారు 4 లక్షల రూపాయల ఆదాయం వస్తోంది. అలాంటి భూమిని స్వాధీనం చేసుకొమ్మని ఆ పెద్ద మనిషి చెప్పినా ఈరోజుకూ ప్రభుత్వాధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకోవడంలేదంటే అసలు యంత్రాంగానికి ల్యాండ్ రిఫామ్స్ మీద నమ్మకం ఉందా లేదా? సుప్రీం కోర్టు కొట్టివేసిన కేసులో ట్రిబ్యునల్‌వారు స్టే ఇచ్చి మళ్లీ వారిని ఎంకరేజ్ చేస్తోంటే అసలు చట్టం ఏమిటి? సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత ట్రిబ్యునల్ స్టే ఇవ్వడం ఏమిటి? ఇక్కడ అధ్యక్షులవారు చెప్పిన తరువాత మాట్లాడడానికి మెంబర్‌కు అధికారం లేనట్టే సుప్రీం కోర్టు ఒక మాట చెప్పిన తరువాత క్రింది కోర్టులకు అధికారం లేదు. సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చాక దానిని కాదని అక్కడి రెవిన్యూ అధికారులగాని, ల్యాండ్ ట్రిబ్యునల్‌గాని, మరొకరుగాని వారికి వున్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని పిచ్చి అడ్డంకులు క్రియేట్ చేస్తే ఈ రాష్ట్రంలో ల్యాండ్ రిఫామ్స్ అమలు చేయడానికి అవకాశం వుందా? అందువల్ల దీనిని సీరియస్‌గా తీసుకొని రాష్ట్రంలో ల్యాండ్ రిఫామ్స్ క్రింద రాష్ట్రంలో పంచిపెట్టడానికి 5 లక్షల ఎకరాల భూమి రెడీగా ఉంది కాబట్టి ఆ భూమిని పంచినట్లయితే మనకు ఎంతో ప్రతిష్ఠ రావడానికి అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. అట్లాగే రాష్ట్రంలో చెట్టుపట్టాలు ఇప్పించినట్లయితే చెట్లు పెంచి ఎకలజికల్ బేలన్స్ తేవడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఫారెస్టు డిపార్టుమెంటువారు చెట్లు పెంచి ఈ రాష్ట్రాన్ని బాగుచేస్తారనే ఆస్కారం లేదు. మనమే కొంత ఇనిషియేటివ్ తీసుకోవాలి. ప్రజలలో శ్రద్ధ కలిగించాలి. అందుకు ఈ చెట్టుపట్టాల కార్యక్రమాన్ని పెద్ద ఉద్యమంగా మనం నిర్వహించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

చివరిగా అన్నింటికన్నా ముఖ్యంగా ఒక విషయం మనవిచేయదలచు కొన్నాను. అందుకు ఎవరు వేరుగా అనుకోవద్దు అని మనవిచేస్తున్నాను. కావాలంటే మీకు పేపర్‌కూడా ఇస్తాను. ప్రతివారికీ గౌరవం ఉంటుంది. ఇంకోసారి ఈ విషయం గురించి మాట్లాడే అవకాశం లేదు కాబట్టి ఇప్పుడే మనవిచేస్తున్నాను. అందకు ఎవరూ హర్టు కానవసరంలేదు. వారు మారితే మంచిది. మేము పందులమో, చీమలమో-అది అయిపోయింది. నేను ఇక్కడ వట్టిగా మాట్లాడడం కాదు. నేను చెప్పే ప్రతిమాటకూ కట్టుబడి ఉంటాను. మొన్న నర్సారావుపేట దగ్గర ఆత్మకూరు అనే చోట చందాలు అడిగితే జనం చందాలు ఇస్తున్నారు. ఒక కుర్రవాడు వచ్చి బోఫర్స్ గాంధీ పేరుతో అర్థ రూపాయి అంటే పెద్దలు రామారావుగారు నిల్చుని బోఫోర్స్ గాంధీ రూపాయి అని చదివారు. అట్లాగే ఇంకో పేరుతో రూపాయి అని చదివారు. పేపర్లో వచ్చింది, పేపర్ నా దగ్గర ఉంది.

(శ్రీ కె. విద్యాధరరావు తదితర తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులనుంచి తీవ్ర అంతరాయము)

ఇంకోసారి చెప్పే అవకాశంలేదు కాబట్టి ఇప్పుడే మనవిచేస్తున్నాను. వారి లీడర్‌పట్ల వారికి ఎంత గౌరవం ఉందో మా లీడర్‌పట్ల మాకూ అంతే గౌరవం ఉంది. If these things happen further, politically nobody can be silent. ఈ రకంగా పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ఎంకరేజ్ చేయకుండా ఎవరి స్థానంలో వారి ఉండడం గౌరవమని హెచ్చ రిస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- మేము పిచ్చి మాటలు మాట్లాడడంలేదు. వారు ఏమి చదివారో మాకు వినపడలేదు. చెపితే సంతోషిస్తాము.

చైర్మన్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- అధ్యక్షా, మొన్న యుద్ధవిగ్రహం గురించి ఇక్కడ ఒక స్టేట్‌మెంట్ చదివాను. దాని కాపీలను ఇక్కడ అందజేస్తానని గౌరవ సభ్యులకు హామీ ఇచ్చాను. తమరు అనుమతిస్తే వాటిని అందజేస్తాను.

Chairman:- Copies will be circulated.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఏడేళ్ల విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మొదటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారు ఎకానమీని రివ్యూ చేయడానికి మోర్ జుడిషియస్‌గా ఉండడానికి దీర్ఘకాలిక రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తాము ప్రయారిటీస్‌ను వర్కవుట్ చేశామని అన్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ డి. చినమల్లయ్య:- ఆర్థిక శాఖామంత్రిగారు లేరు.... 1.10 మ.

ఛైర్మన్:- మీకు ఎందుకండి?... వారు నోట్ చేసుకుంటున్నారు.... మీరు దయచేసి కూర్చోండి....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్రణాళికా బడ్జెట్ క్రింద రూ. 1445 కోట్లు ఖర్చు అని చెప్పారు. జనవరిలో జరిగినటువంటి సమావేశాలలో వైట్‌పేపరు ఒకటి పబ్లిష్‌చేశారు. ఈ రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి మీద జనరల్ సర్వే చేస్తూ పొందుపరచిన కొన్ని అంకెలకు, బడ్జెట్‌లో పొందుపరచిన అంకెలకు కొద్దిగ తేడాలు ఉన్నాయి. వైట్‌పేపర్‌లోని అంకెలు వాస్తవమా? లేక బడ్జెట్‌లో చెప్పింది - బడ్జెట్ ఎట్ గ్లాన్సు - బడ్జెట్ ప్రసంగంలోని అంకెలు వాస్తవమా? దయచేసి మాకు వివరణ ఇవ్వవలసివుంటుంది. 1989-90 సంవత్సరానికి వైట్‌పేపర్‌లో రూ. 71.7 కోట్లు లోటు ఉంటుందని చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో రూ. 33 కోట్లు మిగులు తేల్చి తెలియపరిచారు. ఇది కరెక్టా? అది కరెక్టా? దయచేసి, మీ ద్వారా తెలుసుకోవాలనుకుంటున్నాను. వారు పబ్లిక్ డెట్ కూడా వైట్‌పేపర్‌లో రూ. 5222.6 కోట్లు 1989-90లో ఉన్నట్లు తెలియచేశారు. ఇప్పుడు, బడ్జెట్ వచ్చేసరికి - నెల 15 రోజులలోనే రూ. 5357.3 కోట్లు అని తెలియచేశారు. ఏది వాస్తవము? మమ్మల్ని వైట్‌పేపర్‌మీద ఆధారపడమంటారా? లేకపోతే బడ్జెట్ మీద ఆధారపడమంటారా? బడ్జెట్‌మీద ఆధారపడితే అవి తప్పుడు లెక్కలా? వివరణ కావాలి? ఇకపోతే, రూ. 196 కోట్లు లోటు బడ్జెట్ ప్రవేశపెట్టారు. కొత్త పన్నులు వేయలేదు చాలా సంతోషం. అంతమాత్రం చేత పన్నులకు వ్యతిరేకమని చెప్పడం లేదు. ఇందాక వెంకటరావుగారు చెప్పుతున్నారు - కలవారి మీద పన్ను వేయడానికి మేము అనుకూలం అని. ఈ రాష్ట్రం యొక్క వనరులను పెంపు చేసుకోవడానికి టాక్సు వేయక తప్పదు. పన్నువేయకుండా ఏ స్టేటు గవర్నమెంటు, ఏ పార్టీ నడుపలేదు. కాని, మామూలు ప్రజలమీద పన్నులు భారంపడకూడదు.

ఇప్పటికే భారంమోస్తున్నారు. గతంలో చెప్పాము, ఇప్పుడూ చెప్పుతున్నాము. టాక్సు ఫ్రీ బడ్జెట్ అని చాలా గొప్పగా చెప్పడం జరిగింది. కాని యీ లోటును పూడ్చడానికి బకాయిలు వసూలు చేస్తామని రోశయ్యగారు తమ ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఎంత బకాయి వసూలుచేసినా మనకు ఉన్నది సేల్స్‌టాక్సు, ఎక్సైజు మాత్రమే, వారు చేతనైనంతమేరకు వసూలు చేస్తారని అనుకున్నా, దాని ద్వారా యీ బడ్జెట్ లోటును పూరిస్తారనే గ్యారంటీలేదు. గతంలో మనకు అనేక అనుభవాలు ఉన్నాయి. బడ్జెట్‌లో పొందుపరచకుండా ఆర్డినెన్సుల ద్వారా పన్నులు వేయడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వారు వేరు అనే సమస్యకాదు. అందుకని భవిష్యత్తులో ఆర్డినెన్సుల ద్వారా యీ పన్నులు పెంచమని గ్యారంటీ ఇస్తున్నారా? ఒకవేళ ఆర్డినెన్సుల ద్వారా మీరు ఏమైనా బడ్జెట్‌లో పెట్టకుండా పన్నులు వేస్తే లేనివారి మీద వేయవద్దని ఇప్పుడే విజ్ఞప్తిచేస్తున్నాను. ఇక, యీ బడ్జెట్ లీకేజీకి సంబంధించి కూడా ఒక విషయం మనవిచేస్తున్నాను. ప్రివిలెజ్ క్రింద రాదని చెప్పారు – సరే, ఛైరను ఒబే చేస్తున్నాము మా అనుభవంచూసి ఉంటారా? అందులో ఉన్నటువంటి విషయాలు ముందు బయటికి ఎట్లా వచ్చాయి? అఫిషియల్ సీక్రెట్ అని భయంకరమైన పరిస్థితి వచ్చిందని, కేసులు పెడతామని చెప్పుతున్నారు. బడ్జెట్ – అందులో టాక్సులేదని నిజంగా టాక్సు లేకపోయినా, మాకు లేని హక్కు పేపరులో ఎలా వచ్చింది, మేము చూడాలి కదా? మాకు కూడా ముందు రోజే ఇస్తే చదువుకొని వస్తాము కదా? వారు, వెంకటరావుగారు అన్నారు: తరువాతి రోజు ఇస్తే మంచిదని. ఇటువంటి పరిస్థితి తీసుకువస్తే మాకు ముందురోజు ఇవ్వవచ్చు కదా? యు ఆర్ గోయింగ్‌టు పబ్లిష్ ఇన్‌ది పేపర్. విత్ అవుట్ నాలెడ్జ్ ఆఫ్ ది ఛైర్, దట్ ఈజ్‌ది ప్రాపర్టీ ఆఫ్ ది హౌసు. అటువంటి పరిస్థితి వచ్చిన తరువాత మాకు కూడా ముందే ఇస్తే తప్పు ఏమిటండీ? అందుకని, సభ్యులకు కలుగనటువంటి హక్కును యీ బడ్జెట్ రహస్యాలు బయటికి పొక్కడం ద్వారా నైతిక బాధ్యత వహించాలి. అట్లాగే, నాన్ ప్లాను ఎక్స్‌పెండిచరును కట్‌చేయాలి. రెవిన్యూ లోటును తగ్గించాలి. రెవిన్యూ లోటు కూడా కొనసాగితే మరింత లోటు పెరగడానికి వారు ప్రయత్నం చేస్తున్నారనే విషయం మనకు అర్థమవుతుంది. ఏడేళ్ల తరువాత అధికారంలోకి వచ్చారు కదా, ఒకేసారి అధికారాన్ని అనుభవిస్తామనే ఆలోచనతో 17 మంది కలెక్టర్లను ఒకేసారి ట్రాన్స్‌ఫర్ చేశారు. 11 మంది ఎస్.పి.లన్నూ, 50–60 మంది డి.ఎస్.పి.లను మీ చేతిలో అధికారం వచ్చిన తరువాత ట్రాన్స్‌ఫర్‌చేశారు. అధికారాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని ప్రజలు మీకు అప్పచెప్పారు. గత ప్రభుత్వం మీద వ్యతిరేకత రావడంవల్ల అప్పచెప్పారు. మాకు అధికారం ఉంది, మా ఇష్టం అని

ఆలోచనతో అధికార దుర్వినియోగానికి పాలుపడడం రాష్ట్రంలో మంచిది కాదు. మంచి వాతావరణంఏర్పడాలి. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారుల మధ్య వ్యవహారలు చూస్తుంటే మనకు తెలుస్తుంది. యీ బడ్జెట్‌లో జరిగి నటువంటి లీకేజిలో చూస్తుంటే మనకు అర్థమయ్యే విషయం ఏమిటంటే, మీరు కూడా గత ప్రభుత్వంయొక్క అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఇతర అధికారులను మీకు ఇష్టం లేనివారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇందులో 6,7 నెలలపాటు ఉన్నవారిని కూడా - కలక్టర్లను కూడా ట్రాన్స్‌ఫర్ చేశారు. 7 ఏళ్ళ తరువాత అధికారం వచ్చింది ఈ దాహం ఉందే దానికొరకు క్రింది జిల్లాలలో, మండలాలలో అప్పుడే పెద్ద ఎత్తున లంచగొండితనం కొనసాగుతుందని నేను చెప్పుతున్నాను. ఏడు ఏళ్ళ తరువాత అధికారం బదలాయింపు జరిగిన తరువాత ఒకేసారి సంపాదించు కోవాలనే ఆలోచన మీ క్రింది స్థాయిలో బయలుదేరింది. పైవరకు ఇది ఏద్పైనా ఉందో తెలియదు. ఈ అవినీతి ఆశ్రిత పక్షపాతం వైపు ప్రయాణించ కుండా పరిపాలన కొనసాగించాలని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. బడ్జెట్ విషయానికి వచ్చినప్పుడే పవర్‌కు గత ప్రభుత్వం కేటాయించిన దాని కన్నా మీరు ఎక్కువ కేటాయించారు అందుకు అభినందిస్తున్నాను. అందరు కూడా హర్షించాలి. రాష్ట్రంలో రైతులు, ఇతర ఇండస్ట్రీస్‌వారు విద్యుచ్ఛక్తి కొరతను ఎదుర్కొంటున్నారు. మామూలు పద్ధతిలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. అదే సందర్భంలో బడ్జెట్ ప్రసంగంలో పొందు పరచిన విషయాలపై కొన్ని డౌట్స్ ఉన్నాయి. విల్‌ఫరేజ్‌ను అరికట్టడానికి మీరు ఏమిచేస్తున్నారు. ట్రాన్స్‌మిషన్ లైన్సు వేయడానికి మీరు ఎంత బాధ్యత తీసుకుంటున్నారు. గత అనుభవంచూస్తే - మా జిల్లాలో, పోయిన సంవత్సరం 2900 కి.మీ. కండక్టరు ఇవ్వడానికి శాంక్షన్ ఉంది. కాని 1250 కి.మీ. వైర్ కండక్టరు మాత్రమే ఇచ్చారు. అంటే మీరు బడ్జెట్‌లో పొందుపరచినట్లుగా ఇవ్వడంలేదు. డైవర్షన్ చేస్తున్నారా? లేని బడ్జెట్‌ను మాకు చూపుతున్నారా? ప్లాను ఎలొకేషన్, ప్లానులో ఖర్చుచేయడానికి ప్రయత్నంచేయాలి. మీ ప్రభుత్వ హయాంలో కూడా ఇటువంటిది జరుగకుండా ఉండాలనే అభిప్రాయంతో చెప్పుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎగ్రికల్చర్ పంపుసెట్స్‌కు కనెక్షన్స్ ఇచ్చారు. మరింత మంది రైతులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇచ్చే ఆలోచన ఉందా? అటువంటిది ఏమీ బడ్జెట్‌లో పొందుపరచలేదు. అట్లాగే, మణుగూరు సూపర్‌పవర్ థర్మల్ స్టేషన్ దగ్గరచూస్తే పిట్స్ దగ్గరే కట్టడానికి అవకాశం ఉంది. ఓపెన్ కాస్టు మైన్స్ కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకువచ్చి ఎక్కడ

అయితే కోల్ ఉత్పత్తి అవుతుందో అక్కడే సూపర్ థర్మల్ స్టేషన్‌ను శంకు
స్థాపన చేయడానికి 8వ ప్రణాళికలో చేర్చడానికి ప్రయత్నంచేయాలి. ఇన్‌ఫ్రా
1.20 స్ట్రక్చర్‌కొరకు డబ్బు కేటాయిస్తామని చెప్పి బడ్జెట్‌లో ఒక రూపాయి కూడా
మ. పొందుపరచలేదు. నా కానిస్టుట్యుయెన్సీకి సంబంధించి ఖమ్మంజిల్లాలో సబ్
స్టేషన్స్ చాలా తక్కువగావున్నాయి. నాగులంచ సబ్‌స్టేషన్ కావాలని
అడిగాము. శాంక్షన్ చేసినటువంటి పల్లెగూడెం సబ్‌స్టేషన్ గూడా యింకా
పెట్టడానికి పూనుకోలేదు. దాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను.

ఇరిగేషన్ విషయంలో, గత ప్రభుత్వం కేటాయించిన దానికంటే 60 కోట్ల రూపాయలు ఎక్కువ కేటాయించామని, గత ప్రభుత్వం కేటాయించని అనేక ప్రాజెక్టులకు యిచ్చామని చెప్పారు. ఆర్థికమంత్రిగారి గంటన్నర ఉపన్యాసంలో, టన్నులకొద్దీ పుస్తకాల్లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సెకండ్ స్టేజ్‌గురించి ఒక్కరూపాయి మెన్షన్ చేయలేదు. కేటాయించలేదు. కారణం ఏమిటి? కావాలనే కేటాయించలేదా? అదేవిధంగా శ్రీశైలం లెఫ్టు బ్యాంక్ కెనాల్ ద్వారా నల్గొండ జిల్లాకు వాటర్ యిచ్చేందుకు, సొరంగం ద్వారానా, లేదా లెఫ్టు యిరిగేషన్ ద్వారా యివ్వాలా అనే విషయంలో గొడవలువున్నాయి. దానికి కూడా ఒక్కరూపాయి కేటాయించక పోవడానికి కారణం ఏమిటి? ఏమి చేయాలనుకుంటున్నారు? అక్కడి ప్రజలు దుర్భిక్షానికి గురి అవుతున్నారు. గతంలో మీరు ప్రతిపక్షంలో వున్నప్పుడు కూడా అందరం అడిగాము. అల్లరి చేశాము. ఈనాడు శ్రీశైలం లెఫ్టు బ్యాంక్ కెనాల్‌కు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికిగాను కేటాయించలేదు. ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ప్రశ్నించవలసిన అవసరం ఏర్పడుతోంది. వంశధార స్టేజ్ – 2 వల్ల కేవలం 164 ఎకరాల భూమి మాత్రమే ముంపుకు గురిఅవుతుంది. ఒరిస్సా ప్రభుత్వంలో ఈ విషయంలో మాట్లాడి, పరిష్కారం చేయవచ్చు కదా. తెలుగుగంగ విషయంలో కర్నాటక మంత్రిగారితో మాట్లాడమని, పర్మిషన్ వస్తుందని, పరిష్కారం అవుతుందనీ అన్నారు. సర్‌ప్లస్ వాటర్ విషయంలో మాట్లాడుతున్నామని అన్నారు. మాతో ఏమీ చెప్పలేదు. ఏకపక్షంగా మాట్లాడుతున్నారు. వంశధార స్టేజ్ – 2 విషయంలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అందువల్ల బ్యాక్‌వార్డ్ రీజియన్స్ ఎడల ఈ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం ఏర్పడుతోంది.

అదే విధంగా డ్రెయినేజ్ రిపెయిర్స్ విషయం తీసుకుందాము. గత సంవత్సరం వచ్చిన తుఫానులమూలంగా . డ్రెయినేజ్ సిస్టం దెబ్బతిన్న విషయం మనందరికి తెలుసు. మీకూ అనుభవాలువున్నాయి. కృష్ణా డెల్టా, వెస్టరన్ డెల్టా, పెన్నా డెల్టాలు దెబ్బతిన్నాయి. వీటన్నింటి రిపెయిర్స్ కొరకు

అదనంగా ఎంత ఖర్చుపెట్టబోతున్నారు? వర్షాలు, సైక్లోన్స్ వస్తాయంటే చాలు, డెల్టా ఏరియాస్‌లోని ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వుండవలసి వస్తోంది. మురుగు బయటకు పోవడానికి వీలువుండడం లేదు. మీ ప్రభుత్వం అదనంగా ఏదో చేస్తామని అంటున్నారు. ఏవైపు నుండి ప్రయత్నం చేస్తున్నారు? ఏమి కేటాయింపులు బడ్జెటులో చేశారో, చూపించండి.

టెయిల్‌యెండ్ భూముల సమస్యకూడ దీర్ఘకాలంగావుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టుల క్రింద కూడా ఈ సమస్యవుంది. టెయిల్‌యెండ్ భూములకు నీరునుసరఫరా చేయడానికిగాను ప్రత్యేక పథకం కోసం రూ. 29 కోట్లు కేటాయించినట్లుగా పేర్కొన్నారు. నాకు తెలిసినంత మేరకు చాలా విస్తారమైన ప్రాంతాలలోని భూములకు నీరు అందడం లేదు. ఇది దీర్ఘకాలిక సమస్య. చాలా సందర్భాలలో చర్చిస్తూ వస్తున్నాము. పరిష్కారం మాత్రం జరగడం లేదు. ఈ సమస్య పరిష్కారం కొరకుకూడా చర్యలు తీసుకోవలసిన అవసరంవున్నది. మా వైపునుండి ప్రపోజల్‌ను గత ప్రభుత్వంలోను పెట్టాము. యిప్పుడూ పెడుతున్నాము. లెఫ్ట్ కెనాల్‌మీద లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్‌ను అడిగాము. మరలా అడగవలసిన అవసరం లేదు. గతంలో, తెలంగాణా ప్రాంతంలో, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాలు అదనంగా పారవలసిన దానికి రీఅలైన్‌మెంటు తీసుకొని, ఎత్తు మీద నుండి కాకుండా, కాలువ క్రింద నుండి తీసుకొని నష్టాలు, కష్టాలు పెట్టారు. ఆనాడే చర్చ వచ్చింది. ఇది ప్రత్యేక ఉద్యమంగా మారవలసిన అవసరం లేదని, బాధ్యత గలవారం కనుక పరిష్కారమార్గం కొరకు అడిగాము. అడిగినప్పుడు వారు చెప్పారు. లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా పరిష్కార మార్గం చేపడతామని వారు చెప్పడం జరిగింది. ఈనాడు 5 - 6 లిఫ్ట్ యిరిగేషన్ పథకాలు ప్రపోజల్స్‌లోవుంటే, అందులో మూడు శాంక్షన్ అయినట్లుగా మంత్రిగారు చెప్పగా విన్నాము. గోదావరినది 200 కిలోమీటర్లు ఖమ్మం జిల్లాలో ప్రయాణం చేస్తోంది. చాలా విస్తారమైన ప్రాంతంలోని ప్రజలు గోదావరి వరదలు వచ్చినప్పుడు చాలా నష్టపడడం, చాలా డేమేజెస్ జరగడం జరుగుతోంది. గోదావరి నది మా జిల్లానుండి పోతోంది కనుక ప్రతి 15 కిలోమీటర్లకు ఒక లిఫ్ట్ యిరిగేషన్ స్కీము కావాలని మేము అడిగాము. గోదావరి నది మా జిల్లాలో రెండువందల కిలోమీటర్లు, ఏటూరు నాగారం నుండి పాపికొండల దాకా, ఈస్ట్ మరియు వెస్ట్ గోదావరి బోర్డర్స్‌కు పోతూ వుంది. దయచేసి ఈ విషయంలో ఆలోచిస్తారా? 2000 సంవత్సరం నాటికి రీఅలకేషన్ ఆఫ్ వాటర్స్ చేయడం జరుగుతుందని బచావత్ ట్రిబ్యునల్ తీర్పు

యిచ్చింది. మీరు పోలవరం ప్రాజెక్టు సంగతి ఏమి చేస్తున్నారు? ఒక్క రూపాయి అయినా కేటాయించడానికి ప్రయత్నం చేశారా? అంజయ్యగారు, రామారావుగారు, యింకా ఎందరు పునాది రాళ్లు వేశారో, మీరుకూడా వేశారేమో తెలీదు కాని, పునాది రాళ్ల దగ్గరే ఆగిపోవడం తప్ప రీఅలకేషన్ జరిగేది లేదా? మాకు అన్యాయం జరుగుతోంది. గోదావరి సర్‌ప్లస్ వాటర్స్‌ను కృష్ణా డెల్టాలోకి డైవర్ట్‌చేసి కృష్ణకువున్న ప్రెజర్‌ను తట్టుకోవడానికి రాయలసీమకు వాటర్ సరఫరా చేయాలనేది ఒకటివుంది. ఇంకా ఎన్నో విస్తారమైన కరువు ప్రాంతాలువున్నాయి. గోదావరి నదిమీద పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒక్కమాట చెప్పడంగాని, ఒక్కరూపాయి కేటాయించడం గాని మీవైపు నుండి జరుగలేదు. ఇంకా పది సంవత్సరాల కాలమే మిగిలి వుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవిస్తున్నారు. వీటన్నింటిని మీ ప్రభుత్వం గమనంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

వెల్‌ఫేర్ స్కీమ్సు గురించి యిప్పుడే వెంకట్రావు గారు చెప్పారు. కిలో బియ్యం రెండురూపాయల పథకం కోసం కేటాయించిన రూ. 338 కోట్లు అట్లాగే వుంచామని చెప్పారు. పేరుకుమాత్రమే వుంచారు. చాలా పథకాలు బడ్జెటులోవున్నాయి. కానీ క్రింద మీరు ఏమి చెప్పారు? 30 శాతం గోధుమలు యిస్తామని అన్నారు. గోధుమలు తీసుకుంటే తప్ప బియ్యం యివ్వము అంటే లాభం ఏమిటి? సర్వే చేస్తామని చెబుతున్నారు. ఈస్టు గోదావరి జిల్లాకు వెళ్లివచ్చి కుటుంబంలో భార్యా భర్తలు కూలి చేస్తూవుంటే నెలకు రూ. 1200 దాకా సంపాదిస్తున్నారు. ఇంకా గ్రీన్ కార్డు ఎందుకు అని అంటున్నారు. కూలివానికి కూడా గ్రీన్ కార్డు అవసరం లేదు. దీన్ని బట్టి మీ ఫిలాసఫీ అర్థం అవుతోంది. చప్రాసీకి కూడా అవసరం లేదు. మేము గ్రీన్ కార్డులు యింకా కావాలనీ, పిల్లలు పుట్టడం, కుటుంబాలు వేరు కావడం వల్ల అదనంగా గ్రీన్ కార్డులు కావాలనీ అన్నప్పుడు, ఆ కార్డ్సు వున్నవే తీసివేసే ఆలోచన మీరు చేస్తున్నారు. సరే చేయండి. ఒక్క ఈస్టు గోదావరి జిల్లాలోని 87 శాతం కార్డులు, మొత్తంమీద 50 శాతం కార్డులు తీసివేస్తారు అనుకుంటాము.

ఛైర్మన్:- మనీ క్రైటీరియా తీసుకున్నాము కదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అవసరమైతే క్రైటీరియాను పెంచాలి. రూపాయి విలువ పలచబడిపోతోంది. ఇన్‌కంటాక్స్ పరిమితి రూ. 18 వేల నుండి రూ. 22 వేలకు పెంచడం జరిగింది. నెలకు రూ. 500 అంటే అందరూ సంపాదిస్తున్నారు. లేకపోతే ఈ దేశంలో ఎవరూ బ్రతకలేరు. ఒక్క

గ్రీనుకార్డు కూడావుండదు. ఈ పేరుతో అన్ని జిల్లాలలో కార్డులను వెనక్కి తీసుకుంటారు. డెల్టా ఏరియాలో ఒక్కరికి కూడా కోర్డు అవసరం వుండదు. కూలివానికి కూడా తప్పకుండా రోజుకు రూ.20 నుండి రూ.25 దాకా వస్తుంది. ప్రెజర్ కూడావుంది. కిలోబియ్యం రు. 2 పథకానికి రు. 338 1·30
కోట్లు అని బడ్జెటులో పెట్టి, ఆచరణలో కార్డులు వెనక్కి తీసుకోవడం మ
ద్వారా ఈ పథకానికి నీరు కార్చుతున్నారనిపిస్తున్నది.

ఛైర్మన్:- మినిస్టర్స్‌లో ఎవరైనా నోట్స్ తీసుకుంటున్నారా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఆర్థిక మంత్రిగారు నోట్ చేసుకోవాలి.

ఛైర్మన్:- ఎవరో ఒకరు నోట్స్ తీసుకుంటారు. ఎప్పుడూ ఆ మంత్రి గారే ఉండే వీలులేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నోగా, స్లైలెంట్ కిల్లింగ్ అంటారు. 'తడి గుడ్డతో గొంతు కోయడం' లాగా ఈ పథకాన్ని చేయదలచుకున్నారు అనేది బడ్జెట్ ప్రసంగంలో రు. 338 కోట్లు కేటాయించినట్లు, పది సెంటెన్స్‌లు వ్రాసిన దానిద్వారా నాకు అర్థం అయింది. కాకపోతే సరిచేసుకుంటాను? క్షమాపణకూడా చెప్పడానికి వెనక్కిపోను. కాని ' ఐ యాం ష్యూర్' మీరు పెట్టిన రీజనింగ్‌ద్వారా, లాజిక్‌ద్వారా, కార్డ్స్ వెనక్కి తీసుకునే పద్ధతిద్వారా తెలుస్తోంది. ఈరకంగా 'సేవ్' చేసిన డబ్బు ఏం చేయదలచుకున్నారు? ఇది 'ఐ వాష్' తప్ప వాస్తవంగా లేదు.

హౌసింగు స్కీము:- మాసివ్ హౌసింగ్ స్కీం టేకప్ చేస్తామన్నారు. గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. చాలా పెద్దఎత్తున చేస్తామన్నారు. ఆనాడే అనుమానం వ్యక్తం చేశాము. ఈనాడు ఇందులో ఏం చెప్పారు? గత ప్రభుత్వం మాదిరిగానే మేము కూడా కేటాయింపులు చేస్తామని అన్నారు. దానికోసమా వారు అధికారంలోకి వచ్చింది? కట్టిన ఇళ్ళమీద రికవరీ చేస్తే ఈ స్కీమును కొనసాగించడం దీర్ఘకాలికంగా సాధ్యం కాదన్నారు. 1990-91 సంవత్సరానికి ఇళ్ళు ఏమయినా ఇస్తారా? ఇందులో మనందరికీ బాధ్యత ఉంది. ఎన్నివేల ఇళ్ళు ఇస్తున్నారు? 1990-91లో ఒక లక్ష ఇళ్ళు కట్ట బోతున్నాము, రామారావుగారిలాగా ఒకటిన్నర లక్షల ఇళ్ళు కట్టలేము అని చెప్పమనండి. తక్కువ కడతాము, లేదా ఎక్కువ కడతాము అని చెప్పమనండి. ఏదో ఒక ప్రపోజల్‌తో బయటకు రండి. మాసివ్ హౌసింగ్ స్కీము అంటే [illegible] వారినుండి తిరిగి రికవరీ వస్తుందని [illegible]వడం లేదు.

[illegible] రు. 2 వే[illegible] [illegible]

రామారావుగారు కట్టించిన రూ. 8 వేల ఇళ్ళు ఇక ఉన్నాయి. అవి 10, 15 సంవత్సరాలుండవచ్చు. చూద్దాం. వారి నుంచి వసూలు చేస్తే డబ్బు వస్తుంది. దాని ద్వారా ఇళ్ళు కడతామనే ప్రభుత్వ అభిప్రాయం ప్రజలందరికి తెలిస్తే కావలసిన అక్షింతలు వేస్తారు. ఆలోచించండి. 'తడిగుడ్డతో గొంతు కోయడం' లాగా ఈ హౌసింగ్ స్కీము నీరుకార్చే పద్ధతిగా కనిపిస్తున్నది. ఒకటిన్నర గంటల పాటు ఆర్థిక మంత్రిగారు ఉపన్యాసం ఇచ్చారు. మేము కూడా చాలా పేజీలు శ్రద్ధగా చదివాము.

లా అండ్ ఆర్డర్ గురించి ఏమీ చెప్పలేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయి? వాటిని కాపాడడానికి ఏం చేస్తున్నారు? బడ్జెటులో కేటాయింపులు చేశారా? 16 వేల కానిస్టేబుల్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేస్తే డబ్బు అవసరం రాదా? భర్తీ చేస్తున్నారా లేదా? దీనికి గాను రూ. 1 కూడా బడ్జెటులో కేటాయించారా? ఏం సిన్సియర్ అని అను కోవాలి? వారు అధికారంలోకి వచ్చాక కూడా హైవే రాబరీస్, బ్యాంకు దోపిడీలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్ స్టేషన్‌లో లాకప్ మరణాలు జరుగుతున్నాయి. ఇల్లెందులో జరిగింది మల్లయ్యగారు చెపు తున్నారు. లా అండ్ ఆర్డర్ డిటీరియరేట్ అయింది. పోనీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బాగా ఉందని చెప్పమనండి. ఏమీ బాగాలేదు. పేద ప్రజల మీద దాడులు జరుగుతున్నాయి. ఆత్మకూర్‌లో 60 ఇళ్ళు కాల్చారు. 'ఈజ్ దేర్ ఎనీ ప్రొవొకేషన్'? పులిచింతలలో 175 ఇళ్ళు తగలబెట్టారు. 'ఈజ్ దేర్ ఎనీ ప్రొవొకేషన్'? కారణమేమిటి? ఎన్నికల దాడులు ఇంకా ఎంత కాలం కొనసాగించాలి? మూడు నెలలు అయింది. ఇంకా ఆగవా? శాంతి భద్రతలు కాపాడటం మీకూ, మాకూ, ఈ రాష్ట్రానికి కూడా అవసరం. కొన్ని జిల్లాలలో ప్రభుత్వ పాలన లేదు. అందరికీ తెలిసినదే. ఉందంటే చెప్పమనండి. ఎవరి పాలన ఉందో తెలిసిందే. ఎవరిదో పాలన నడుస్తున్నది. ఏం చేస్తారు? లా అండ్ ఆర్డర్ ఎట్లా కంట్రోల్ చేస్తారు? నేనూ, చంద్రబాబునాయుడు, సి.పి.ఎం. లీడర్స్ మహబూబ్‌నగర్ వెళ్ళాము. కల్వకొల్లు గ్రామం కొల్లా పూర్ నియోజకవర్గంలో ఉంది. అక్కడికి వెళ్ళాము. వారికి కోపం ఉంది. దానిని తీర్చుకోడానికి చాలా మార్గాలున్నాయి. కానీ బాణామతి పేరుతో కమ్యూనిస్టు కార్యకర్తను చంపడం ఏమిటి? మాకు ఆ నమ్మకాలు లేవు. నన్ను చంపమనండి. చూద్దాము. చేతబడి అనే, బాణామతి అనే పేర్లతో ఎటాక్ చేయడం ఏమిటి? వారి క్రింద వారు ఈ పేర్లతో దాడులు చేస్తున్నారు. రాజకీయ స్వార్థంకోసం చేస్తున్నారు. వాటిని ప్రోత్సహిస్తున్నారా? సాక్షులు బయటకు వచ్చి, చెప్పడానికి ప్రయత్నిస్తే వారి ఇళ్ళు కాలబెడతామంటారు. కౌంటర్ కేసులు పెడతామంటారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, బయట ధర్మారావుగారికి అభినందనలు తెలుపుతుంటే ఒక్క నిముషం బయటకు వెళ్లాను. నాగేశ్వరరావుగారి ఉప న్యాసమే కాదు ప్రతిపక్ష నాయకులందరు చెప్పింది విని, వారి సూచనలు, సలహాలు మనసులో పెట్టుకుని, అవసరమైన మార్పులు చేసుకోవాలనే ఆతృతతో ఉన్నాను. బయటకు వెళ్లినందుకు క్షమించాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రోశయ్యగారికి థాంక్స్. తరవాతయినా గతంలో జరిగింది తెప్పించుకుని చూస్తే మంచిది. లేదా ఫరవాలేదు.

యూనివర్సిటీలలో కూడా లా అండ్ ఆర్డర్ లేని పరిస్థితి. వెంకటేశ్వరా, కృష్ణదేవరాయ, నాగార్జునా యూనివర్సిటీలలో దెబ్బలాటలు జరుగుతున్నాయి. ప్రభుత్వ పరంగా కావాలని ప్రోత్సహిస్తున్నారు. అధికారంలోకి వచ్చారు కనుక ప్రోత్సహిస్తారా? కంట్రోల్ చేయద్దా? బాధ్యత లేదా? ఈ రాష్ట్రం ఎటు పోవాలి? జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఉంది. ఈ రాష్ట్రంలో కులాల పేరుతో, ప్రాంతాల పేరుతో, మతాల పేరుతో విద్వేషాలు పెరుగుతున్నాయి. దీనికి దీర్ఘకాలంగా ప్రైస్ పే చేయాలి. ఎక్కడ జరిగినా సరే వాటిని ఆపడానికి ప్రయత్నాలు కొనసాగించాలి. ఒక్క విషయం. లా అండ్ ఆర్డర్ గురించి ఆర్థిక మంత్రిగారి గంటన్నర ఉపన్యాసంలో ఇంప్రూవ్ చెయ్యడానికి చర్యల గురించి కానీ రూ. 1 పెట్టుబడి పెట్టే అవసరం గురించి కానీ చెప్పలేదనేది అర్థమవుతోంది. బయట జరిగేవి జరుగుతాయి, లోపల జరిగేవి జరుగుతాయి అనే నిర్లిప్తత కనిపిస్తున్నది. కాంగ్రెస్ వారి మీద పెట్టిన కేసులు ఉపసంహ రించుకోవాలని గత ప్రభుత్వ హయాంలో వారు అడిగారు. మేము అన్యా యంగా పెట్టిన కేసులు తీసేయాలని అడిగాము. కాగ్నిజబుల్, డిస్ట్రిక్ట్ కోర్టులలో పెట్టిన కేసులు తీసివేయాలని రికమండేషన్ లెటర్స్ వస్తున్నాయి. నేను తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుకు వ్రాసిన లెటర్ ఉంది. కావాలంటే మీకు పంపుతాను. లాంగ్ లీవ్ తీసుకోమని సెషన్స్ జడ్జిగారికి వ్రాశారు. ప్రభుత్వం యొక్క ఇంటర్‌ఫియరెన్స్ ఎక్కడికి పోతున్నది? నష్టాలకె కాదా? దీనిని నేను రోశయ్యగారికి కూడా ఇస్తాను. చెన్నారెడ్డిగారు కూడా బస్ స్టాప్‌ల వద్ద ఆందోళన చేశారు. మేము కూడా చేశాము. బస్ రేట్స్ పెరుగుదల మీద చేశాము. ఇవి కాగ్నిజబుల్ కేసెస్ కావు కదా? న్యాయ సమ్మతమైనవి, యూత్ స్టూడెంట్స్ లేదా వేరేవారు పికెట్ చేసి ఆందోళన చేస్తే, కేసులు తీసివేయడానికి ఇప్పుడయినా ప్రయత్నం చేస్తారా? వెంకట్రావుగారు ఇందాక లేవనెత్తారు ట్రీ పట్టాస్ విషయం. ప్రధానిగా రాజీవ్‌గాంధీగారు ఉన్నప్పుడు చెట్టు పట్టాల స్కీం, పేద ప్రజలకు కొంత భూమి ఇచ్చి చెట్లు పెంచడానికి, ఉపాధి కల్పనకు ఇంటర్ కల్టివేషన్ చేసుకోవడానికి ఒక స్కీమ్

పెట్టారు. ఏదో వస్తుందని మాలాంటి వాళ్లం ఆశపడ్డాము. కొంత మందికి కొన్నిచోట్ల ఆశపెట్టుకొన్నారు, ఏదో సంపాదించుకోవచ్చని, ట్రీ పట్టాస్ కోసం కొంత ఆక్రమణ జరిగింది. పట్టాలు ఇవ్వలేదు. కోర్టులు చుట్టూ తిప్పుతున్నారు. మంత్రి ముద్రగడ పద్మనాభంగారు కూడా మాతో వచ్చి యాజిటేషన్సులో పాల్గొన్నారు. మరి వారి మీద కేసు ఉన్నదో, లేదో నాకు తెలియదు. మీరు ఎన్నో కేసులు తీసివేసారు. న్యాయమైనవి తీయలేదు. కనుక వాటిని తీసివేయండి. మీరు పట్టాలు ఇవ్వండి. ఇవ్వాళ 5 లక్షల ఎకరాల ఫారెస్టు బంజరుపంచే దానికి అవకాశం ఉంది. 'విత్ వన్ స్ట్రోక్ ఆఫ్ పెన్' మీరు పంచిపెట్టారో లేదో 'ఐ హావ్ గాట్ మై ఓన్ డౌట్'. రాజీవ్ గాంధీగారు చెప్పారన్న ఆశతో పేద ప్రజలు ఎంతో ఆశతోవెళ్లారు. శ్రీకాకుళం, వెస్టు గోదావరి, కృష్ణా జిల్లాల్లో 'ఇన్ వేరియస్ అదర్ డిస్ట్రిక్ట్సతో' ట్రీ పట్టాస్ కోసం వెళ్లారు. వారిని సాటిస్ఫై చేయండి. లేక పోతే కేసులైనా ఎత్తివేయండి. కాగ్నిజబుల్ కనెస్ ఎత్తివేసుకున్న పరిస్థితి. పేదవాడు ఆశపడి వెళ్లిన పరిస్థితితో కోర్టులచుట్టూ తిప్పే పరిస్థితి ఉంది. అది మీకు మంచిది కాదు. అలా చేస్తే మీకు న్యాయం జరగదు. రేపు పేద ప్రజలు మీ మీద వేరేరకంగా అభిప్రాయపడడానికి అవకాశం ఉంది.

జైల్ కండిషన్స్. వాటిని ఇంప్రూవ్ చేయడానికి మీరు ఒక్కమాట చెప్పారా? లక్షల మంది జైళ్లలో ఉన్నారు. వారికి ఒక్కరూపాయి అవసరమని చెప్పారా? దయచేసి ఒక్కసారి ఆలోచించండి. మన హౌస్‌లోనే ఎం.ఎల్.ఏ.లకు సేఫ్టీలేదు. ఇక్కడకానీ, బయటకానీ లేదు. ఇప్పుడయితే ఇద్దరు ఎం.ఎల్.ఏ.లను ఇంద్రారెడ్డిగారిని, శివప్రసాదరావుగారిని ఎటాక్ చేసారని విన్నాము. రేపు ఇదే పరిస్థితి ఎవరికయినా రావచ్చు? మీరు ఏమి గ్యారంటీ తీసుకొంటున్నారని నేను అడుగుతున్నాను. బయట గ్యారంటీలేదు, చూస్తూనే ఉన్నాము. కనీసం సభలోనయినా రక్షణ కల్పించే గ్యారంటీ లేనప్పుడు, శాంతిభద్రతలు ఎలా కాపాడుతారు?

సెట్విన్ పథకం ఉంది. గతంలో ఎన్నో అనుభవాలున్నాయి. డబ్బు పెట్టారు. 'ఇటీజ్ నోట్ ఏ సక్సెస్‌ఫుల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్'. ఎంప్లాయ్ మెంటు జనరేషన్‌కోసం రూ. 25 కోట్లు కేటాయిస్తున్నారు. మంచిదే, కానీ గతంలో దుర్వినియోగం అయింది. శాస్త్రీయ పద్ధతులలో ఉపయోగించుకోవ డానికి ప్రయత్నం చేయాలి. 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. లక్ష మందికి ఉద్యోగ అవకాశం కల్పించినా రూ. 5 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ ఖర్చు లకు తీసివేయండి. మిగతా రూ. 20 కోట్లు డివైడ్‌చేసినా ఒక్కొక్కరికి

రూ.2 వేలు వస్తాయి. దానికి ఏదో చెబుతారు – మ్యాచింగ్ గ్రాంట్స్ అనీ, గవర్నమెంటు ఇస్తుందనీ చెబుతారు. దారిద్ర్యరేఖ కంటే పైకి తీసుకురావాలి అనుకొన్నప్పుడు మీ హయాములో ఎంత మంది పైకి వచ్చారు? పైకి పోవడం 'ఓన్లీ ఐ వాష్'.

అలాగే స్టైఫండ్స్ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు పెంచాము అన్నారు. మీ బడ్జెటులో అదనపు కేటాయింపులు ఎంత? రూపాయి విలువ తగ్గింది. రోశయ్యగారూ, నేను కూడా కౌన్సిల్లో ఉన్నప్పుడు చెప్పాము. బడ్జెటు ఇన్ఫేషన్ జరుగుతోంది అన్నాము. రూపాయి విలువ 10 పైసలకు తగ్గుతోందని చెప్పినవారమే. దానికి అనుగుణంగా స్టైఫండ్ పెంచుతారా?

గిరిజన కార్పొరేషన్ ద్వారా జరిగేటటువంటి మైనర్ ప్రొడ్యూస్ ఉంది. మీరు వ్యాపారం చేయడం లేదా? తునికాకు అంటారు. నోరులేని కోయవాళ్ళ నుంచి తక్కువ ధరకు తీసుకొని వ్యాపారం చేయడం లేదా? ఇది అన్యాయం కాదా? చింతపండు, విప్పపువ్వు మొదలైనవి తక్కువ ధరకు తీసుకోవడం లేదా? మేము ఒక సలహా ఇస్తాము, పాటిస్తే పాటించండి లేకపోతే లేదు. 'బట్ వుయ్ ఆర్ టెల్లింగ్ ఫర్ నో మెనీ ఇయర్స్'. గిరిజనుల నుంచి లూటీ చేస్తున్న దానిని దృష్టిలో పెట్టుకోండి. ఆర్థికమంత్రిగారు గంటన్నర ఉపన్యాసంలో అనార్గనైజ్డ్ సెక్టార్స్ గురించి ఒక్కమాటా చెప్పలేదు. ప్రజలు చాలా మంది ఉన్నారు. పవర్ ఒక్కటే దృష్టిలో పెట్టుకొంటే సరిపోయిందా? ఆర్టిసాన్స్ ఉన్నారు. గీత పారిశ్రామికులున్నారు. షాప్ లేబర్స్, సినిమా వర్కర్స్, ఫిషర్మెన్ 40 లక్షల మంది ఉన్నారు. వారి వెల్ఫేర్కోసం ఏమి కేటాయిస్తున్నారు? మీ ప్రభుత్వంపరంగా ఏమి ప్రయత్నం చేస్తున్నారు. అంటే గత ప్రభుత్వాన్ని పొగడడం కాదు. అనార్గనైజ్డ్ సెక్టార్లో ఉన్న లక్షలాది మంది కార్మికవర్గం కనిపించలేదా? దయచేసి వారికి కేటాయించ డానికి ఇప్పటికయినా ప్రయత్నం చేస్తారా? అలాగే అగ్రికల్చర్ లేబర్ ఉన్నారు. కోటానుకోట్ల మంది సంవత్సరం అంతా పనిదొరకని వారున్నారు. మీరు కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడారు. ఆనాడు రోశయ్యగారు కూడా మాట్లాడారు, మినిమమ్ వేజెస్ గురించి. మినిమమ్ వేజెస్ ఇంప్లి మెంట్ చేస్తారా? అమలుచేయడానికి యంత్రాంగం కావాలి. లేబర్ కోర్టు లున్నాయి. దానికి డబ్బు అవసరం లేదా? వ్యవసాయ కూలీలకోసం సమగ్ర వేతన చట్టం తీసుకురావడం కోసం ఈ బడ్జెటులో కేటాయింపులు చేస్తారా, లేదా అన్నది ఆలోచించాలి. వెంకట్రావుగారు కోట్చేస్తూ ఒక మాట ఆయన అన్నారు. చాలా సంతోషం. ఎందుకంటే మా మాటలు కూడా ఆయన నోట వచ్చినందుకు సంతోషంగా ఉంది. "ఐయామ్ ఆల్సో ఫర్ ల్యాండ్ రిఫారమ్స్"

అన్నారు. మీరు అజెండా అన్నారు. ఈసారి అజెండాలో కూడా లేదు. మీ బడ్జెటు ప్రసంగంలో ఎక్కడయినా భూసంస్కరణల విషయం చెప్పారా? ఆ యంత్రాంగాన్ని అమలు చేయడానికి రూ. 5, 10 కోట్లు కేటాయించామని ఒక్క మాట చెప్పారా? వైట్ పేపర్ మీద వ్రాసిన బినామీ ట్రాన్స్‌ఫర్స్ ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. వారు ఇటు ప్రక్క ఉన్నప్పుడు గోల చేసారు మాతోబాటు. మీరు ఇవ్వాళ దానికి కమిట్ కారా? అందుకని ల్యాండ్ రీఫారమ్స్ ఇంప్లిమెంటు చేయడం కోసం ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? ఎంత అవసరం ఉంది అన్న విషయం మీ దృష్టిలో ఉన్నదా, లేదా అని కూడా పరిశీలన చేయమని అడుగుతున్నాను. రైతాంగం గురించి అందరమూ పోటీ పడుతున్నాము. వారు కూడా పోటీ పడుతున్నారు. కరెంటు సప్లయి చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నామని ఒక్క మాటయినా సరే చెప్పారా? రెమ్యూనరేటివ్ ప్రైసెస్ ఇవ్వడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు? చిల్లీస్ రూ. 700, 600లకు అమ్ముతున్నారు. ఏమి ఆలోచన చేస్తున్నారు. టొబాకో పరిస్థితి. ఇవ్వాల్టి పరిస్థితి భద్రాచలంలో చూసింది చెబుతున్నాను. రూ. 1400, 1500లకు కొంటున్నారు. లాస్ట్ టైం రూ. 2600లకు కొన్నారు. యావరేజ్ తీసుకొన్నా రూ.2100 ఇచ్చారు. ఇవ్వాళ రూ.1500లు రావడం లేదు. రైతులు దుస్థితిలో ఉన్నారు. చెరుకు 8.5 శాతం రికవరీ మీద రూ. 400కు పెంచండి. 'వుయ్ డిమాండ్ ఇట్'. ఆలోచన చేయమని మనవిచేస్తున్నాను. ప్యాడీప్రైస్ తగ్గిపోయింది. రేపు రెండవ పంట దాళవా వస్తే కొనే దిక్కు లేదు. ప్రభుత్వపరంగా 'ఇన్‌పుట్స్' ఏమి సప్లయి చేస్తారు? సబ్సిడీ రేట్లు కరెంటుకు అడుగుతున్నాము. మీరు ఇక్కడ ఉన్నప్పుడు, ప్రతి పక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వాటర్ సెస్ రేట్లు పెంచితే అందరమూ కలసి ఆందోళన చేసాము. 'యూ హావ్ గాన్ టు దట్ స్పైడ్'. మీ కమిట్‌మెంట్ ఏమిటి? ఆ ప్రభుత్వాన్ని విమర్శ చేసారు. రూ. 136 కోట్లు గోళ్లు ఊడగొట్టి వసూలు చేస్తున్నారు. మీరు గతంలో చెప్పిన దానికి ఆ ప్రామిస్‌కు కట్టుబడి ఉంటారా? లేక వారు పెంచిన నీటి తీరువాను వసూలు చేసుకుంటారా? అలా చేయడానికి వీలులేదు. డేట్ రిలీఫ్ కరెంటు స్లాబ్ రూ. 50లు అన్నారు. అపరాధపు పన్ను రూ. 1500లు అన్నారు. దొంగతనంగా కోటీశ్వరులు లక్షల యూనిట్లు కాల్చుకొంటున్నారు. దయచేసి ఆలోచన చేయండి.

---

1.50 ఎక్కడైనా పొరబాటున రైతువస్తే వార్నిచేయండి. నేను ఎంకరేజ్ మెం. చేయడంలేదు. రూ. 1500 వసూలు చేసేది, చేసేదే అంటున్నారు. శ్లాబ్

సిస్టంలో రెవిన్యూ కమిట్‌మెంట్ పోర్స్‌పవర్‌కు రూ. 50 వుంది. కొన్ని ప్రపోజల్స్‌తో ముందుకురండి.

రోడ్ల విషయం తీసుకుందాము. రోడ్లను అభివృద్ధిపరచడం కోసం, జిల్లా పరిషత్తుల నుండి 6,400 కిలోమీటర్ల రోడ్లు ట్రాన్స్‌ఫర్ అయి ఉంటే, రూ. 30 కోట్లు అదనంగా యిస్తారా? గతంలో 34 వేల కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. మీరు యిచ్చిన డబ్బు సరిపోతుందా? అప్పుడు మీరు,. మేము అందరము కలిసి మాట్లాడినాము ప్రకృతి వైపరీత్యాలవల్ల, తుఫానుల వల్ల రోడ్లన్నీ పాడయిపోయాయి. ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని అన్ని ప్రాంతాల రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగానే ఉంది. ఈ డబ్బు వాటి రిపెయిర్స్‌కు సరిపోతుందా? ఉన్నవారి మీద, సంపన్నుల మీద పన్నులు వేయండి. ఎవరికీ భయపడేదిలేదు. రికార్డులలోకి పోనీయండి కలవారి మీద పన్నులువేసి అయినాసరే లోటు బడ్జెటును పూరించండి.

విద్య విషయములో మీరు కేటాయించిన దానితో, ఒక్క క్రొత్త స్కూలు అయినా తేరువగలరా? ఒక్క కొత్త కాలేజ్ అయినా పెట్టగలరా? వైద్యానికి ఏమి కేటాయింపులు యిచ్చారు? ఇన్‌ఫ్లేషన్ డబుల్ డిజిట్‌లో పెరుగుతోంది. ప్రైస్ యిండెక్స్ పెరుగుతోందని మీరే చెబుతున్నారు. విద్య, వైద్యం విషయంలో కేటాయింపులు ఏమాత్రం సరిపోవడంలేదని చెబుతున్నాను. రోడ్ల విషయంలో కూడా కేటాయింపులు సరిపోవడం లేదని చెబుతున్నాను. నిన్న నాగావళి నదిమీద ఓల్డ్ బ్రిడ్జెస్ విషయంలో కూడా చెప్పడం జరిగింది. మంత్రిగారు చించినాడు విషయంలో ప్రకటనచేశారు. పాత బ్రిడ్జెస్ కొలాప్స్ అయ్యే దశలో, వాటి లైఫ్ అయిపోయిన తరువాత, ఏమి చేస్తారు? నాగావళి మీద అలాంటి బ్రిడ్జెస్ ఉన్న విషయం మీ దృష్టికి వచ్చిందా?

ఛైర్మన్:- గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాశాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఖమ్మం జిల్లాలో మునేరు బ్రిడ్జివుంది. ఇప్పటికే దాని లైఫ్ అయిపోయి పదేళ్లు అయింది. అది ఏ క్షణంలో అయినా కూలిపోవచ్చు. ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి, వైజాగ్ నుండి వచ్చే నాలుగు మండలాలు తప్ప మిగతా మండలాలు చాలావరకు ఖమ్మం జిల్లాకు అవతల ఉన్నాయి. మేము వయా కృష్ణా డిస్ట్రిక్ హైదరాబాదుకు రావలసివస్తోంది.

ఇతరత్రా దారిలేదు, దీని విషయంలో పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటి నుండి పునరాలోచనచేస్తే 5 ఏళ్లకాలం సుఖంగా జరుగుతే, అప్పటికన్నా పూర్తి అవుతుంది.

(బెల్)

అధ్యక్షా, యింకా కొన్ని పాయింట్స్ ఉన్నాయి. సభలో యింతవరకు తడమని అంశాలను చెబుతున్నాను. పాయింట్స్ బ్రీఫ్‌గా చెబుతాను.

హౌస్ సైట్స్ గురించి చెప్పారు. బ్యాన్ ఎత్తివేసినందుకు మా సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తంచేశాము. రూ. 20 కోట్లు బకాయిలు ఉన్నాయి. రూ. 11 కోట్లతో యిళ్ల స్థలాలకు పట్టాలు యిస్తారా? జిల్లాల వారీగా పంపకంచేస్తే జిల్లాకు రూ. 40 లక్షల చొప్పున వస్తుంది.. ఎన్ని ఎకరాలు యాక్వయిర్‌చేసి, ఎన్ని స్థలాలకు పట్టాలు యిస్తారు? ఇది వేళ్ల మీద లెక్కపెట్టి యిళ్ల స్థలాలను యిచ్చే ఆలోచన కాదా? గతంలో యింత కంటే ఎక్కువే కేటాయించారు. ఇదంతా యిళ్ల స్థలాల పరిష్కారం కోసం చేసిందేనా? కేవలం కంటి తుడుపుకోసం, మేము బ్యాన్ లిఫ్ట్‌చేశాము. కేటాయింపులు చేశామని గొప్పతనం చెప్పుకోవడానికి చేశారు. మాకేమీ అభ్యంతరం లేదు. కానీ రూ. 11 కోట్లు అనేది చాలా మీగర్ ఎమవుంటే, దయచేసి ఆలోచించండి.

అదే విధంగా స్లమ్ ఏరియాస్ డెవలప్‌మెంట్ విషయం తీసుకుందాం. గతంలో, మునిసిపాలిటీలకు రూ. 100 కోట్ల అప్పులు ఉన్నాయని మీరే చెప్పారు. ఇప్పుడు రూ. 2 కోట్లో, రూ. 3 కోట్లో ఉందని అంటున్నారు. అప్పుడు ఆ విధంగా, యిప్పుడు ఈ విధంగా ఎందుకు చెప్పారు? పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం గురించి కూడా ఆలోచించవలసి ఉంటుంది.

ఇండస్ట్రీస్ విషయంలో కొంత బ్రీఫ్‌గా మనవిచేస్తాను. కొన్ని సిక్ యిండస్ట్రీస్ ఉన్నాయి. రాయలసీమ పేపర్ మిల్స్ తెరవడం గురించి ఒక్క మాట చెప్పారా? వేలమంది కార్మికవర్గం బయటకు వెళ్లారు. వస్తులతో పడుకొని ఉంటున్నారు. లాకౌట్స్, క్లోజర్స్, సిక్‌మిల్స్, వీటివల్ల వేలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారు. కాగజ్‌నగర్‌లో సర్‌సిల్క్ ఫ్యాక్టరీ, విజయవాడలోని సిమెంట్ ఫ్యాక్టరీ, మొదలైనవి సిక్ యిండస్ట్రీస్ ఎన్నో

---

ఉన్నాయి. సంధూప్ మిల్స్, వెల్లిమర్ల కూడా సిక్ యిండస్ట్రీ. దాన్ని తెరచినట్లుగా చెబుతున్నారు. ఎ.పి. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ విషయంలో మీరు యిక్కడ ఉన్నప్పుడు మాతో కలసి అల్లరిచేశారు. రోశయ్యగారు, మేము కౌన్సిల్‌లో ఉన్నప్పుడు ఎ.పి. స్టీల్స్, పాల్వంచ, దాన్ని రక్షించాము. ఇప్పుడు రెడ్ సిగ్నల్ వస్తోంది. దయచేసి ఆలోచించండి. నిన్న ఛాంబర్స్‌లో స్పీకర్‌గారికి కూడా మనవిచేశాము 23 వేల మంది స్పెషల్ టీచర్స్ బాండెడ్ లేబర్‌గా ఉండి, రూ. 330కే పనిచేస్తున్నారు. మీరు ఈ సమస్యను టేకప్ చేయబోతున్నారా? ఇంకా ఎంత కాలం ఆ జీవోను ఉంచుతారు? మూడేళ్ళు అయినాసరే, ఉన్న ఖాళీలను భర్తీచేయరా? వారికి సీనియారిటీ కూడా కౌంట్ కాదు. పార్ట్‌టైమ్ లెక్చరర్స్ విషయం తీసుకుందాము. ఎం.ఎ. ఎం.కాం. ఎం.యస్.సి. చదివిన పోస్టు గ్రాడ్యుయేట్స్‌ను రోజు కూలి వాళ్ళలాగా గంటకు రూ. 20 యిచ్చి ఎపాయింట్ చేశారు. ఖాళీలు ఉన్నచోట రెగ్యులర్‌గా ఎపాయింట్ చేయరా? ఎపాయింట్‌మెంట్ పాలసీ ఒకటి ఉండాలి కదా. ఆంధ్ర యూనివర్సిటీలో మర్కెంటిల్లా విభాగంలో 2,000 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్స్ ఉన్నారు. వారిని రెగ్యులరైజ్ చేయలేరా? ప్రభుత్వం అంత పూర్‌గా ఉందా? అదేవిధంగా కోఆపరేటివ్ రంగంలో పెయిడ్ సెక్రటరీస్ ఉన్నారు. ఇప్పుడు ఆ పెయిడ్ అనే మాట తీసివేసి కోఆపరేటివ్ సెక్రటరీస్ అని అంటున్నారు. యన్.జి.వో.లు సమ్మె కాలానికి జీతం యివ్వవలసిందిగా ఆందోళన చేయడం జరిగింది. గత ప్రభుత్వం పోతూ ఒప్పుకొని పోయింది. మీరు పే చేస్తామని అన్నారు. కోఆపరేటివ్ సెక్టర్‌లో 118 రోజులు సమ్మె చేశారు. యన్.జి.వో.లకు చెల్లించే విధంగానే వీరికి కూడా సమ్మె కాలానికి జీతం చెల్లించే విషయంలో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ సెక్టర్‌ను కోఆపరేటివ్ సిసి బ్యాంక్ క్రింద ప్రత్యేకంగా ఉంచాలే తప్ప విడిగా ఉంచే ప్రస్తావన ఉండకూడదని మనవిచేస్తున్నాను. వర్క్స్ యిన్‌స్పెక్టర్స్ విషయం మనవిచేస్తాను. వీరు రెండు వేలమంది ఉన్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయండి. వారికి ఏజ్ బార్ కూడా అవుతోంది. గత ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారికి ఎంప్లాయిమెంటు కార్డుకూడా రాదు. ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి.

(బెల్)

మైనారిటీస్ విషయంలో కూడా మీరు ఏమి మెన్షన్ చేయలేదు. స్త్రీల, పిల్లల విషయంలో కూడా ప్రత్యేకంగా ప్రస్తావన ఏదీలేదు. కేంద్రం నుండి

రాష్ట్ర ప్రభుత్వాలకు రావలసిన 33 శాతం నిధులు తప్పకుండా రావాలి. మారిన ప్రభుత్వం, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 23 శాతం నిధులే యిస్తామని చెబుతోంది. ప్లానింగ్ కమీషన్ వైస్ ఛైర్మన్ రామకృష్ణ హెగ్డేగారు ఇదే విషయం చెప్పారు. సర్కారియా కమీషన్ రిపోర్టు ప్రకారమే స్టేట్ సెంట్రల్ రిలేషన్స్ ఉండాలంటే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిపుష్టం చేయడానికి మీరు కూడా ప్రయత్నం చేయాలి. ఫండ్స్ ఎక్కడ నుండి వస్తాయి? రిసోర్సెస్‌ను మొబిలైజ్‌చేసి అవసరమైతే బర్డెన్ ఫేస్‌చేసి, కలవారి మీద ట్యాక్స్‌లువేసి, నేను చెప్పినటువంటి అంశాలమీద కేంద్రీకరించి సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. నేచురల్ జస్టిస్ సోషల్ జస్టిస్ బడ్జెట్ వల్ల రావాలి. అలా చేస్తే మేమూ హర్షిస్తాము. లక్షల కొలది ప్రజలు అనెంప్లాయ్‌మెంట్‌తో, ఫ్రస్ట్రేషన్‌తో ఉన్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లాకౌట్స్‌లోనో, రెగ్యులరైజేషన్ లేకుండానో, యన్‌యంఆర్స్ గానో ఉన్న వారందరి సమస్యలను పరిష్కారం చేయడం కోసం బడ్జెటులో అదనపు కేటాయింపులు చేయవలసిందిగా కోరుతున్నాను. అవసరమైతే రివైజ్ చేసి అయినా సరే ఆర్థికమంత్రిగారు, నేను చేసిన సజెషన్స్‌ను దృష్టిలో ఉంచుకొని యిన్‌క్లూడ్‌చేసే ఆలోచన చేస్తారని మనవిచేస్తున్నాను. మీరు కేటాయించిన సమయం కంటే అదనంగా మరొక పది నిముషాల టైమ్ తీసుకున్నందుకు క్షమించవలసిందిగా కోరుతూ, శలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:-సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి బుధవారం, 21.3.1990 ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకుగాను, మధ్యాహ్నం 2.00 గంటలకు వాయిదాపడింది.)